సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 3 సెప్టెంబర్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 274
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, శ్రావణ మాసం బహుళ అమావాస్య ఉ.6.09, పుబ్బ రా.2.46, వర్జ్యం ఉ.9.16 నుంచి 11.01 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం సా.4.24 నుంచి 5.13 వరకు,

# సీఎం బాబు శభాష్





## బాధ్యతగల ముఖ్యమంత్రి బాబు అంటూ ప్రజల ప్రశంసల జల్లు

- పనిమంతుడికి పరదాలు, బారికేడ్లు అవసరం లేదు
- ప్రజలకు మంచి చేయాలనే మనస్సు ఉంటే చాలు
- విజయవాడ చేరుకున్న మంత్రులు
- ఒక్కో మంత్రికి ఒక్కో బాధ్యత
- ఐఏఎస్‌లకు ప్రత్యేక విధులు - ప్రజల నుంచి విరాళాలు
- స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలు
- 24 గంటలూ విధుల్లోనే ఉద్యోగులు, అధికారులు
- బుడమేరుతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

ప్రజలకు మంచి చేయాలనే మనస్సు ఉండేవారికి అడ్డంలులేవీ ఉండవు. పనిమంతుడికి పరదాలు, బారిగేట్లు అవసరం లేదు. వయస్సుతో అసలు సంబంధం లేనేలేదు. హుదూద్ తుపాను సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇరవై నాలుగు గంటలూ పని చేసి ఆ విపత్తు నుంచి ప్రజలను కాపాడారు. ఒకటి రెండు రోజుల్లోనే నీరు, విద్యుత్ సరఫరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాలను కొద్ది రోజుల్లో ప్రజలకు సమకూర్చారు. అదే రీతిలో విజయవాడ ప్రజలను కాపాడేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారు.



2లో

## చరిత్రలో కనీవినీ ఎరుగని వరద

- 11.5 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తినా కూడా చెక్కుచెదరని అమరావతి
- వైసీపీ నేతల మాటలు పట్టించుకోనవసరంలేదన్న నిమ్మల
- అమరావతిపై విషం చిమ్మడం వారికి మొదటి నుంచీ అలవాటే
- బ్యారేజి వద్దకు బోట్లు కొట్టుకురావడం వెనుక వైసీపీ కుట్ర ఉందని వ్యాఖ్యలు

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. సోమవారం కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాంత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 11,80,000 క్యూసెక్కుల వరదనీరు పొచ్చుకొచ్చిందన్నారు. 2009లో వచ్చిన వరద నీటికి మించి ఈసారి కృష్ణా పరివాహక ప్రాంతాల్లోకి వరద నీరు వచ్చి చేరిందన్నారు.



2లో

## కులగణనతో జనానికి మేలు

- ఎన్నికల కోసం దుర్వినియోగం కారాదు
- జాతీయ స్థాయి సమన్వయ సమావేశాలలో ఆర్ఎస్ఎస్
- సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత అన్ని పక్షాలది

దేశంలోని కులగణనకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతు తెలిపింది. అదే సమయంలో.. దీనిని ఎన్నికల అంశంగా వాడకూడదని హితవు పలికింది. ఆ సంస్థ మూడ్రోజులపాటు కేరళలోని పాలక్కడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సమన్వయ సమావేశాలు సోమవారం ముగిశాయి.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- సరికొత్త గరిష్ఠాల వద్ద ముగిసిన సూచీలు
- 82,560 పాయింట్ల వద్ద ముగిసిన సెన్సెక్స్
- లాభాల్లో ముగిసిన 1,684 షేర్లు
- బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాల దూకుడు

## అంతా ఇంతే!



వాళ్లంతా ఇంకా జగనే సీఎం అనుకుంటున్నారేమో సార్

## వరద సహాయక చర్యల్లో పాల్గొనండి
## పార్టీ శ్రేణులకు లోకేశ్ పిలుపు

- ప్రకాశం బ్యారేజ్ భద్రతపై ఎలాంటి ఆందోళన చెందొద్దు
- సమీప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలి వస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలు
- సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న మంత్రులు
- 5 టన్నుల కూరగాయలు పంపిన పిఠాపురం వర్మ
- విజయవాడ వచ్చేసిన కన్నయ్యనాయుడు
- ప్రకాశం బ్యారేజ్ గేట్ల అమరికపైన చర్చోపచర్చలు

వరద సహాయ చర్యల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని తమ పార్టీ శ్రేణులకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. దీంతో మంగళవారం ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలతో పాటు సమీప జిల్లాల నుంచి పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలను పార్టీ నేతలు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు, ప్రకాశం బ్యారేజీ భద్రతపై ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రజలకు లోకేశ్ విజ్ఞప్తి చేశారు.



2లో

## వరదకు ఎదురేగిన మంత్రి సవిత



2లో

- వరద ప్రాంతాల్లో మంత్రి సవితమ్మ పర్యటన
- బోటులో వెళ్లి బాధితులను ఒడ్డుకు చేర్చిన మంత్రి
- నడుం లోతు నీటిలో బాధితులకు పరామర్శ
- 'చంద్రబాబు స్ఫూర్తితో బాధితులకు అండగా ఉందామంటూ వైద్య సిబ్బందికి, అంగన్వాడీలకు మంత్రి సవిత సూచన

## నిందితుడైతే ఇంటిని కూల్చేస్తారా?

- బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

ఈ మధ్య నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఇళ్లపైకి బుల్డోజర్లను పంపిస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. అక్రమ కట్టడాల అభియోగాల కింద వాటిని అధికారులు కూల్చేస్తున్నారు. దీంతో ఈ అంశం వివాదాస్పదంగా మారుతోంది. ఇలాంటి బుల్డోజర్ న్యాయాన్ని అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.



6లో



## తగ్గిన మున్నేరు వరద.. ఐతవరం వద్ద వాహనాలకు అనుమతి

విజయవాడ: భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా నందిగామ మండలంలో మున్నేరు వరద తగ్గడంతో పోలీసులు ఐతవరం వద్ద వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు. ఐతవరంలో నిలిచిన వాహనాలను పోలీసులు దగ్గరుండి పంపిస్తున్నారు. విజయవాడ– హైదరాబాద్ హైవేపై వాహనాలను అనుమతిస్తున్నారు. వంతెన నిర్మాణంపై హైవే అథారిటీతో మాట్లాడతా..విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా ఐతవరం వద్ద వరద ప్రవహిస్తుండటంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పోలీసులు.. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన హైడ్రా వాహనంలో ఎక్కి వరదను దాటారు. గత మూడు రోజులుగా మైలవరం నియోజకవర్గంలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే.. తన స్వగ్రామం ఐతవరం గ్రామానికి వచ్చారు. మధ్యలో వరద ఉండటంతో హైడ్రా వాహనంలో ఎక్కి బయటికి వచ్చారు. ఐతవరం వద్ద జాతీయ రహదారిపై వరద ప్రవాహం ఉన్నచోట వంతెన నిర్మాణం గురించి హైవే అథారిటీతో జరిగే సమావేశంలో మాట్లాడతానన్నారు. విజయవాడలో నిన్న సింగ్‌నగర్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో అర్ధరాత్రి 74 ఏళ్ల వయసులోనూ సీఎం చంద్రబాబు పర్యటించారని.. ఆయన అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# బాధ్యత గల సీఎం బాబు

## పనిమంతుడికి పరదాలు, బారికేడ్లు అవసరం లేదు

● ప్రజలకు మంచి చేయాలనే మనస్సు ఉంటే చాలు ● విజయవాడ చేరుకున్న మంత్రులు ● ఒక్కో మంత్రికి ఒక్కో బాధ్యత ● ఐఏఎస్‌లకు ప్రత్యేక విధులు -ప్రజల నుంచి విరాళాలు ● స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలు ● 24 గంటలూ విధుల్లోనే ఉద్యోగులు, అధికారులు ● బుడమేరుతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై కొనసాగుతున్న మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలకు మంచి చేయాలనే మనస్సు ఉండేవారికి అడ్డంలులేవీ ఉండవు. పనిమంతుడికి పరదాలు, బారిగేట్లు అవసరం లేదు. వయస్సుతో అసలు సంబంధం లేనేలేదు. హుదూద్ తుపాను సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇరవై నాలుగు గంటలూ పని చేసి ఆ విపత్తు నుంచి ప్రజలను కాపాడారు. ఒకటి రెండు రోజుల్లోనే నీరు, విద్యత్ సరఫరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాలను కొద్ది రోజుల్లో ప్రజలకు సమకూర్చారు. అదే రీతిలో విజయవాడ ప్రజలను కాపాడేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకున్నారు. 74 ఏళ్ళ వయస్సులోనూ వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా వరధ ప్రాంతాల్లోని పరిస్థితులను పరిశీలిస్తున్నారు. సహాయ చర్యలు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఒకవైవున సహాయ చర్యలు చేపడుతూనే మరోవైవు కేంద్రంతో సంప్రదింపులు జరువుతున్నారు. అవసరమైన సహాయాన్నిపొందుతున్నారు. రోజు రోజుకీ పెరుగుతున్న వరద కారణంగా ప్రకాశం బ్యారేజి పరిస్థితి అందోళన కరంగా తయారౌతోంది. బ్యారేజి పటిష్టతకు భంగం కలగకుండా ఇరిగేషన్ అధికారులతో సంప్రదింవులు జరువుతున్నారు. 2009 అంతకు పూర్వం వరద వచ్చిన సమయంలో ప్రకాశం బ్యారేజి వద్ద వరదను నియంత్రించిన అధికారుల సూచనలు తీసుకుంటున్నారు. ఆ అధికారులను విజయవాడకు హుటుహుటిన రప్పిస్తున్నారు. ఇక ఈయన్ని ఎవరు ఏం అనలేరు..... తప్పు పట్టే వారు లేరు... కేవలం ఈయనను అనాలి అంటే వ్యక్తి పై ద్వేషం....సమాజం పట్ల బాధ్యత లేని వారు మాత్రమే ఈయన గురుంచి తప్పుగా మాట్లాడతారు.

***ఫలించిన బాబు ప్రయత్నాలు :*** వరద సహాయక చర్యలను ముమ్మరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం రెండుసార్లు ప్రధాని మోది, హోమ్ మంత్రి అమిత్ షాతోపాటు పలువురు అధికారులతో సంప్రదింవులు జరిపారు. ఆయన ప్రయత్నాలు ఫలించడంతో విజయవాడకు పవర్ బోట్స్ చేరుకున్నాయి. వాటి ద్వారానే సింగ్ నగర్ ముంవు ప్రాంతాల్లో ఆహారం పంపిణీ చేస్తున్నారు. పెద్ద ఎత్తున బోట్స్ రావడంతో ఇళ్లనుంచి బాధితులను బయటకు తెచ్చే పనులు వేగవంతం అయ్యాయి. వునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా పంపిణీ చేస్తున్నారు. పాల ప్యాకెట్లు, ఆహారం, నీళ్ళ బాటిల్స్ అందిస్తున్నారు. ప్రైవేటు హోటల్స్, దుర్గగుడి, అక్షయపాత్రల ద్వారా ఆహారాన్ని ప్రభుత్వం సమకూరుస్తుంది. అన్నక్యాంటీన్ల వద్దనే ఫుడ్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచుతోంది. కేంద్రం నుంచి ప్రత్యేకంగా 10 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వచ్చాయి. తమిళనాడు, పంజాబ్, ఒడిశా రాష్ట్రల నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వచ్చాయి. పవర్ బోట్లు, రెస్క్యూ పరికరాలతో ఈ బృందాలు ఉండటంతో ఎంతటి విపత్కర పరిస్థితినైనా నిముషాల్లోనే పరిష్కరిస్తున్నారు. వాయుమార్గం ద్వారా సహాయక చర్యలు అందించేందుకు విజయవాడకు 5 హెల్లీకాప్టర్లు పంవుతున్నామని కేంద్రం సమాచారం ఇచ్చింది.

***ఆందోళనకరంగా ప్రకాశం బ్యారేజి :*** ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రభుత్వం రెండవ ప్రమాద హెచ్చరిక ప్రకటించింది. బ్యారేజ్ వద్ద ప్రస్తుత ఇన్ ఫ్లో , ఔట్ ఫ్లో 11,39,351 క్యూసెక్కలు ఉంది. ఇది పెరిగితే బ్యారేజి పటిష్టతకు భంగం కలిగే ప్రమాధం ఉండటంతో సాగునీటి శాఖ నివుణుల పర్యవేక్షణలో వరద నియంత్రణ కొనసాగుతోంది.

***వైద్య సదుపాయాలు :*** వరద నీటి కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు 14 మెడిక్ల్ రిలీఫ్ క్యాంవులను ఏర్పాటు చేసింది. అత్యవ్సు మందుల కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. మెడిక్ల్ రిలీఫ్ క్యాంవుల్లో 24 గంట్లూ వైద్య సేవ్లందించేందుకు డాక్ట్రు, సిబ్బంది అందుబాటులో ఉంచారు. అన్ని రకాలుగా మందులను అందుబాటులో ఉంచింది. దివీస్ వంటి సంస్థలు మందులను ఉచితంగా అందిస్తున్నాయి.అత్యవ్సు మందుల కిట్‌లో ఆరు ర్కాల మందులతో పాటు ఎలా వాడాల్ను విర్వాల్తో క్రాల పంపిణీ చేస్తున్నారు.

***వ్యవసాయ, పశు, మత్స్యశాఖలు అప్రమత్తం :*** వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు అత్యవసర సమావేశాన్ని నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా 175 వెటర్నరీ అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకువచ్చారు. వరద ముంవు ప్రాంతాల్లో జంతు వైద్య శిబిరాల ద్వారా పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు. 163 బోట్లతో 187 మంది మత్స్యకారులను ముంవు ప్రాంతాల నుంచి కాపాడారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో రైతులను వ్యవసాయ శాఖ అప్రమత్తం చేసింది. కష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో పంట నష్టం అధికంగా ఉన్నట్లు ప్రాథమిక అంచనా చేశారు. రైతులను వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లకుండా అప్రమత్తం చేశారు.

***మంత్రులకు ప్రత్యేక విధులు :*** నియోకవర్గాల్లో ఉన్న మంత్రులను విజయవాడకు హుటూహుటిన రప్పించారు. ఒకో మంత్రికి ఒకో బాధ్యత అప్పగించారు. అదే విధంగా ఐఏఎస్ అధికారులకు విధులను కేటాయించారు. కొంత మంది ఐఏఎస్ లకు వారికి ఆసక్తి ఉన్న విభాగాలను అప్పిగించి ప్రజలకు మంచిగా, సకాలంలో సేవలు అందించే ప్రయత్నాలు చేస్తున్నారు.

బుడమేరుతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై ***కొనసాగుతున్న సీఎం చంద్రబాబు సమీక్ష :*** విధుల్లో ఉంటూ వరదల్లో చిక్కుపోయిన వారిని పరామర్శిస్తున్నారు ఏపీ సీఎం. హెలికాప్టర్ ద్వారా అందుతున్న సాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన హెలికాప్టర్లను కూడా వీలైనంత త్వరగా రప్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆహార పంపిణీ ఎంతమేరకు పంపిణీ చేశారో డివిజన్ల వారీగా అడుగుతున్నారు.

ఇతర జిల్లాల్లో తయారు చేసి తరలిస్తున్న ఆహారంపైనా ఆరా తీస్తున్నారు. వునరావాస కేంద్రాలకు వెళ్ళేవాళ్ళు దుస్తులతో సిద్ధంగా ఉండాలన్నారు. బాధితుల సెల్ ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యునికేషన్ లో అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు సీఎం. ఆహారంతో పాటు పండ్లు కూడా పంపిణీ చేయాలన్నారు. రానున్న రెండు రోజుల్లో బాధితులకు అందించేందుకు కూరగాయలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమస్యను రెండు, మూడు రోజుల పాటు ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారీ వర్షాలు, వరదల కారణంగా విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని.. ప్రభుత్వ అధికారుల సహాయంతో అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటికి వెళ్లవద్దని గవర్నర్ హెచ్చరించారు. ఈ మేర్కు ఆయ్న ఒక ప్ర్కు విడుద్ల చేశారు. ముంవు ప్రాంతాల్లో చిక్కుకున్న వారు ప్రభుత్వ అధికారులను సంప్రదించాలని కోరారు. రెడ్‌కర్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఇతర ఎన్‌జీవోలు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకోవాల్ని సూచించారు. బాధితులకు ఆహారం, మందులు, ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీలో రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్‌లలో చురుకుగా పాల్గొనాలని అధికారుల్ను, స్చ్ఛంద సేవ సంస్థ్లు ఆయ్న పిలువు ఇచ్చారు.. ఇక, విజయవాడతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో వర్షాల కారణంగా సంభవించిన ప్రాణనష్టంపై గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## రెండు రాష్ట్రాల సీఎం సహాయ నిధికి ముప్పవరపు వెంకయ్య నాయుడు వితరణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో వరద కష్టాలపై భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరవు వెంకయ్య నాయుడు విచారం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి ఐదు లక్షల చొప్పున సహాయం అందించారు. అలాగే తన కుమారుడు నిర్వహిస్తున్న ముప్పవరవు హర్షవర్ధన్ కి చెందిన ముప్పవరవు ఫౌండేషన్ తరవున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు. అలాగే తన కుమార్తె దీపా వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణ భారత్ ట్రస్ట్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు. కుండ పోత వర్షాలు, ఉధృతమైన వరదలతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వాటిల్లుతున్న నష్టం తీవ్రంగా కలచివేసిందన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడానని, అక్కడి ప్రభుత్వాల యంత్రాంగాలతో, కేంద్ర అధికారులు టచ్ లో ఉన్నారని ప్రధానమంత్రి చెప్పారు. రెండు రాష్ట్రాలకు తగిన సహాయ సహకారాలు అందజేస్తామని ప్రధానై కూడా హామీ ఇచ్చారన్నారు. ఈ కష్టకాలంలో ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.

## వరద సహాయక చర్యల్లో పాల్గొనండి పార్టీ శ్రేణులకు లోకేశ్ పిలుపు

● ప్రకాశం బ్యారేజీ భద్రతపై ఎలాంటి ఆందోళన చెందొద్దు ● సమీప జిల్లాల నుంచి పెద్దఎత్తున తరలి వస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలు సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న మంత్రులు ● 5 టన్నుల కూరగాయలు పంపిన పిఠాపురం వర్మ ● విజయవాడ వచ్చేసిన కన్నయ్యనాయుడు ● ప్రకాశం బ్యారేజీ గేట్ల అమరిక పైన చర్చోపర్చలు



విజయవాడ: వరద సహాయ చర్యల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని తమ పార్టీ శ్రేణులకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పిలువునిచ్చారు. దీంతో మంగళవారం ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలతో పాటు సమీప జిల్లాల నుంచి పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలను పార్టీ నేతలు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైవు, ప్రకాశం బ్యారేజీ భద్రతపై ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రజలకు లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా.. పిఠాపురం నియోజకవర్గం తెదేపా ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ వరద బాధితుల కోసం తన వంతు సహకారం అందించారు. విజయవాడ వరద బాధితుల కోసం దాదావు 5 టన్నుల కూరగాయాలను పంపించారు. ప్రాజెక్టు గేట్ల నివుణుడు కన్నయ్యానాయుడు విజయవాడకు వచ్చారు. ఈ యన ప్రకాశం బేరేజ్ గేట్లను పరిశీలించనున్నారు. మరోవైవు. కొటికలవూడిలో కృష్ణానది వరదలో చిక్కుకున్న 21మందిని హెలికాప్టర్ ద్వారా కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు.. వారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. విజయవాడ డివిజన్‌లో 42 వునరావాస కేంద్రాల్లో వరద బాధిత ప్రజలకు ఆశ్రయం కల్పించడంతో పాటు వారికి ఆహారం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా కృష్ణమ్మకు వరద ప్రవాహం క్రమంగా తగ్గుతూ వస్తోంది. ప్రకాశం బ్యారేజీ వద్ద మరో 8వేల క్యూసెక్కులు తగ్గి 11.25లక్షల క్యూసెక్కులకు వరద ప్రవాహం చేరుకుంది.

# చరిత్రలో కనీవినీ ఎరుగని వరద

● 11.5 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తినా కూడా చెక్కుచెదరని అమరావతి ● వైసీపీ నేతల మాటలు పట్టించుకోనవసరంలేదన్న నిమ్మల ● అమరావతిపై విషం చిమ్మడం వారికి మొదటి నుంచీ అలవాటే ● బ్యారేజి వద్దకు బోట్లు కొట్టుకురావడం వెనుక వైసీపీ కుట్ర ఉందని వ్యాఖ్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. సోమవారం కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాంత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 11,80,000 క్యూసెక్కుల వరదనీరు చొచ్చుకొచ్చిందన్నారు. 2009లో వచ్చిన వరద నీటికి మించి ఈసారి కృష్ణా పరివాహక ప్రాంతాల్లోకి వరద నీరు వచ్చి చేరిందన్నారు . హుద్ హుద్ తుఫాను సమయంలోను, తూర్పు గోదావరిలో తుఫాను సమయంలోను ఆయా కలెక్టరేట్లో పదేసి రోజులు మకాం వేసి బాధితులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించి సహాయ సహకారాలు అందించిన ఘనత సీఎం ది అన్నారు. ఇప్పుడు ఈ సంక్షోభ సమయంలోనూ విజయవాడలోని కలెక్టరేట్ లో మకాం వేసి నిద్రపోకుండా వునరావాస సహాయ కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, తప్పులు, పాపాలకు ఈరోజు మనం శిక్ష అనుభవించాల్సి వస్తోందన్నారు. బుడమేరుకు మూడు గండ్లు పడడం గత ప్రభుత్వ వైఫల్యమే. బుడమేరును పట్టించుకోకుండా వూడికలను తీయకుండా గాలికి వదిలేయడం వల్లే ఈరోజు ఈ దుస్థితి ఎదురైందన్నారు. గతంలో మా ప్రభుత్వ హయాంలో 35 వేల క్యూసెక్కుల నీరు సజావుగా ప్రవహించేలా టెండర్లు పిలిచి పనులు చేస్తే గత ప్రభుత్వం ఒక్క రూపాయి పని కూడా చేయకపోవడం వల్ల ఈరోజు 1500 క్యూసెక్కుల నీళ్లు కూడా వెళ్లే పరిస్థితి లేదన్నారు. శాంతినగర్ లో బుడమేరుకు గండిపడడం గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో చేసిన పాపం ఫలితమే అన్నారు. బుడమేరుకు పడిన గండ్లను వూడ్చేందుకు ప్రత్యేకంగా రోడ్డు వేసి రాత్రంబవళ్లు పనిచేస్తున్నామన్నారు. కరకట్ట మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం వద్ద సీపేజ్ ను ఇప్పటికే 75% అరికట్టగలిగామన్నారు. ఐదేళ్ల కాలంలో మరమ్మతుల మాట అటుంచి షట్టర్లకు చిన్న గ్రీజు కూడా పెట్టని ఫలితమే ఇలాంటి పరిస్థితులకు కారణమయ్యాయన్నారు. నాలుగు పడవల కారణంగా ప్రకాశం బ్యారేజీ 69వ గేట్ కు సంబంధించి కౌంటర్ వెయిట్ డ్యామేజ్ జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కన్నయ్య నాయుడు వంటి అనుభవజ్ఞుల సహాయంతో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెండు మూడు నెలల్లో కురవాల్సిన వర్షం 24 గంటల వ్యవధిలోనే కురిసినా క్రైసిస్ మేనేజ్మెంట్ లో మైక్రో లెవెల్ లో మంత్రులను, ఐఏఎస్ అధికారులను ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించి బాధితులకు సహాయ సహకారాలు అందించడం జరుగుతోందన్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి సైతం ఆహార ప్యాకెట్లను తీసుకొచ్చి ముంవు ప్రభావిత ప్రాంత ప్రజలకు అందించడం జరుగుతోందన్నారు. వరద బాధితులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపైనే మా ప్రభుత్వం దృష్టిసారిస్తోంది. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దన్నారు. ఫేక్ న్యూస్ లను, పేటీఎం న్యూస్ లను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రెండు మూడు రోజుల్లోనే ఇన్ఫ్లో తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. పిలిస్తే పలికే ముఖ్యమంత్రి మీకు దగ్గరగానే ఉన్నారన్నారు. హైదరాబాద్, చెన్నై వంటి నగరాలు చిన్న వర్షానికే ముంవుతో ఇబ్బందిపడుతున్నాయన్నారు. మనకు రాజధాని ప్రాంతం ముంవు లేని ప్రాంతంగా ఉందన్నారు. రాజధానిపై ఎలాంటి వదంతులు నమ్మవద్దు. కొందరికి అసత్యాలను ప్రచారం చేయడమే అలవాటన్నారు. అలాంటి మాటల్లో ఒక్క శాతం కూడా నిజం లేదన్నారు. ప్రకాశం బ్యారేజీ కి ఒక్క శాతం కూడా ఎలాంటి నష్టం లేదన్నారు.

# వరదకు ఎదురేగి ఎంతో మందిని రక్షించిన మంత్రి సవిత

● వరద ప్రాంతాల్లో మంత్రి సవితమ్మ పర్యటన ● బోటులో వెళ్లి బాధితులను ఒడ్డుకు చేర్చిన మంత్రి ● నడుం లోతు నీటిలో బాధితులకు పరామర్శ ● అన్ని విధాలా ఆదుకుంటామంటూ భరోసా ● 'చంద్రబాబు స్ఫూర్తితో బాధితులకు అండగా ఉందామంటూ వైద్య సిబ్బందికి, అంగన్వాడీలకు మంత్రి సవిత సూచన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృష్ణ వరదల పరిస్థితిని గమనించి బోటు మీద వెళ్లి వరదలో చిక్కుకున్న వారిని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళి శాఖామాత్యుల ఎస్.సవిత ఒడ్డుకు చేర్చారు. పామర్రు, పెనమలూరులో ఆమె పర్యటించారు. ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు రామలింగేశ్వర్ నగర్, తాడికొండలో మున్సిపాల్టీలో వడ్డేర కాలనీ, హెచ్పీ గ్యాస్ గోడౌన్ కాలనీ, మాదు తిరుపతిరావునగర్ తదితర ప్రాంతాల్లో నడుం లోతు నీటిలో పర్యటించారు. వరద బాధితులకు బిస్కట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరద ఉధృతి పెరిగే ప్రమాదముందని ఇళ్లు ఖాళీ చేయాలని కోరారు. ప్రభుత్వం వునరావాసా కేంద్రాలు ఏర్పాటు చేసిందని వివరించారు. భోజన, వసతి సౌకర్యాలు కల్పించిందని, వరదలు తగ్గే వరక అక్కడ ఉండాలని వరద బాధితులకు మంత్రి సవిత కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వరదలో చిక్కుకున్న బాధితులను రక్షించడానికి స్వయంగా బోటులో వెళ్లి ఒడ్డుకు చేర్చారు. తాడికొండలో పర్యటన అనంతరం అక్కడి నుంచి పెనమలూరులోని వరద ప్రాంతాల్లో మంత్రి సవిత పర్యటించారు. మంత్రిని చూసిన గణపతినగర్, శ్రీనగర్ కాలనీలోని ప్రజలు రక్షించాలంటూ కేకలు వేశారు. శ్రీనగర్ కాలనీలో కాలనీవాసులతో పాటు బాలింత, రెండు నెలల పసికందు కూడా వరద నీటిలో చిక్కుకున్నట్లు తెలుసుకున్న ఆమె ఎన్డిఆర్ ఎఫ్ సిబ్బందితో మాట్లాడి రక్షించారు. బోటులోనే ఇంటింటికీ వెళ్లి పాలు ప్యాకెట్లు అందజేశారు. చిన్నారులను, మహిళలను తాను ఎక్కిన బోటులోనే ఒడ్డుకు చేర్చారు. అక్కడి నుంచి గణపతి నగర్ లో పర్యటించారు. తిరుగు పయనంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ని కలిసి పెనమలూరులోని వరద ప్రాంతాల్లో భారీ పడవపై పర్యటించి, వరద బాధితులను పెద్ద సంఖ్యలో ఒడ్డుకు చేర్చారు. వరద బాధితులను ఆదుకోడానికి సీఎం కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. వల్లూరుపాలెం, తొట్లవల్లూరు జెడ్పీ హైస్కూళ్లో ఏర్పాటు చేసిన వునరా వాసా కేంద్రాలను ఎమ్మెల్యే వర్ల కుమార రాజాతో కలిసి సందర్శించారు. కన్నీటి పర్యాంతమైన బాధితులను మంత్రి ఓదార్చారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వునరావాసా కేంద్రాల్లో రెండజులు సేద తీరాలని, సొంత గ్రామాలకు తరలిస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కుమార రాజా మాట్లాడుతూ తాను 24 గంటలూ అందుబాటులో ఉంటానని, ఏ కష్టమొచ్చినా ఆదుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పామర్రులోని వల్లూరుపాలెం, తొట్లవల్లూరు జెడ్పీ హైస్కూళ్లో ఏర్పాటు చేసిన వునరావాసా కేంద్రాలను పరిశీలించిన మంత్రి సవిత అక్కడున్న వైద్య సిబ్బందితోనూ, అంగన్వాడీ కార్యకర్తలతోనూ మాట్లాడారు. బాధితులకు అండగా ఉండాల్సిన సమయం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు రెండు రోజుల నుంచి నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారన్నారు. వైద్య సిబ్బంది, అంగన్వాడీలు కూడా చంద్రబాబు బాటలో నడుస్తూ, వరద బాధితులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి కోరారు. మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ...బాధితుల్లో మనో ధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. వైద్య శిబిరాల్లో అందుబాటులో ఉంచిన మందులను పరిశీలించారు. తొట్లవల్లూరులో తనను కలిసిన విలేకరులతో మంత్రి సవితతో మాట్లాడారు. వరద బాధితుల కోసం రేయింబవళ్లు కృషి చేస్తున్నామన్నారు. వునరావాసా కేంద్రాలను ఏర్పాటు చేశామని, భోజనంతో పాటు వసతి సౌకర్యాలను ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేశామన్నారు. వునరావాసా కేంద్రాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు.

## ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు



ఏపీ బ్యూరో: పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు గ్రామంలో స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జన్మదిన కేకును కట్ చేసి అభినందనలు తెలువుకున్నారు. రమేష్ రాజు, రవి రాజు, వురుషోత్తం, జై రామ్ కృష్ణ , షేక్ బావాజీ, శ్రీకాంత్, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రమేష్ రాజు, రవి రాజులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయంగా చిరు ప్రాయం నుండి అన్నింటా ముందుండి సామాజిక స్పృహదాల విద్యార్థిగా ఎందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. సినీ రగంలో తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పరచుకొని సమాజానికి ఉపయోగపడే సినిమాల్లో నటిస్తూ సినీ రంగంలోనే తనకు ఓ ప్రత్యేకత సంతరించుకొని నిలబడిన నటుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఇటు సినిమాలో నటిస్తూనే రాజకీయంగా సమాజానికి సేవలు అదించాలన్న సదుద్దేశంతో జనసేన పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సొంత నిధులతో పార్టీని నడిపించి ప్రజా సేవలు చేసి ప్రజలకు చేరువై ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్ట మొదటిగా వుట్టినరోజు చేసుకుంటున్న అభినందనలు తెలిపారు.

## శ్రీశైలం ప్రాజెక్టు గేట్లలో సాంకేతిక సమస్య

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: శ్రీశైలం ప్రాజెక్టు గేట్లలో సాంకేతిక సమస్య ఎదురైంది. ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతుండడంతో నీటిని కిందికి వదిలేందుకు అధికారులు ప్రయత్నించారు. గేట్లు ఎత్తుతుండగా నీటి ఒత్తిడి కారణంగా 2, 3 నెంబర్ గేట్ల ప్యానెల్ లోని బ్రేక్ కాయిల్స్ కాలిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టారు. బ్రేక్ కాయిల్స్ మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎగువన జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు వరద భారీగా వచ్చి చేరుతోంది. ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 3.26 లక్షల క్యూసెక్కులుగా ఉందని అధికారులు చెప్పారు. దీంతో కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువన నాగార్జున సాగర్ కు నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు.

## వరద బాధితులను పరామర్శించిన కొలుసు పార్థ సారథి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి సోమవారం ఉదయం పర్యటించి వరద భాదితులను పరామర్శించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 55, 56 వార్డులలో పర్యటించి భాదితులకు ఆహారం, మంచినీరు మందులు సక్రమంగా అందేలా దగ్గర ఉండి పర్యవేక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహారంతో పాటు తన సొంత నిధులతో 3000 మందికి భోజన సదుపాయం కల్పించారు. నగరపాలక సంస్థ పరిధి లోని ఆర్.ఆర్.పేట వరద ప్రభావిత ప్రాంతంలో సుమారు 2 గంటల పాటు మంత్రి పర్యటించి భాదితులకు అందుతున్న సహాయాన్ని పరిశీలించారు. సకాలంలో ఆహారం, మంచి నీరు, మందులు అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు ఆహారం అందించటానికి బోట్లు కావాలని స్థానికులు కోరగా జిల్లా కలక్టర్‌తో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేయించారు. అనంతరం మైలవరం శాసన సభ్యులు కృష్ణ ప్రసాద్ కోరిక మేరకు ఇబ్రహీపట్నం వరద బాధితులకు ఆహారాన్ని పంపిణీ చేశారు.



### నూజివీడు ట్రిపుల్ ఐటిలో ఫుడ్ కాంట్రాక్టర్లపై

# క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధం

● నూజివీడు ట్రిపుల్ ఐటిలో ఫుడ్ కాంట్రాక్టర్ల తొలగింపునకు ప్రభుత్వ నిర్ణయం
● ఫుడ్ కోర్టు మూసేయండి, బయట ఆహారాన్ని అనుమతించవద్దు
● నూజివీడు ట్రిపుల్ ఐటి అధికారులకు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జివీడు ట్రివుల్ ఐటిలో కలుషితాహారం ఘటన పై నారా లోకేష్ సీరియస్ అయ్యారు. విచారణ అనంతరం ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కేటరింగ్ సేవలు అందిస్తున్న ఫైన్ క్యాటరింగ్ సర్వీసెస్, అనూష హాస్పటాలిటీ సేవలను రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారిపై క్రిమినల్ చర్యలకు విద్య, ఐటి శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా మరే ఇతర టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్ లిస్టు చేయాలని నిర్ణయించింది. కొత్త కాంట్రాక్టర్లను నియమించే వరకు విద్యార్థులందరికీ ఆహారాన్ని అందించడానికి తాత్కాలికంగా కేఎంకె క్యాటరింగ్ సేవలను ఉపయోగించుకోవాలని నూజివీడు ట్రివుల్ ఐటి అధికారులకు ప్రభుత్వం సూచించింది. క్యాటరింగ్ కోసం కొత్త టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం పేర్కొంది. కమిటీ సిఫారసు మేరకు నూజివీడు ట్రివుల్ ఐటిలోని ఫుడ్ కోర్టును తక్షణమే మూసేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పెండింగ్లో ఉన్నఫుడ్ కోర్టు అద్దెను రెండు వారాల్లోగా ఏజెన్సీ నుంచి వసూలు చేయాలని, చెల్లించకపోతే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బయటి ఆహారాన్ని క్యాంపస్లోకి అనుమతించవద్దని మంత్రి లోకేష్ ట్రివుల్ ఐటి అధికారులను ఆదేశించారు. ఫుడ్ కోర్టుకు సంబంధించిన కొత్త టెండర్ల ప్రక్రియను వారంరోజుల్లో ప్రారంభించాలని మంత్రి లోకేష్ ట్రివుల్ ఐటి అధికారులకు సూచించారు.

**విచారణ కమిటీ నివేదికలో కీలకాంశాలు...**

నూజివీడు ట్రివుల్ ఐటిలో కలుషితాహారం తిని పెద్దసంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ప్రభుత్వం నియమించిన విచారణ కమిటీ ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కమిటీ సభ్యులు మెస్, హాస్టల్ ప్రాంగణాలను తనిఖీలు చేశారు. ట్రివుల్ ఐటిలో క్యాటరింగ్ సేవలు నిర్వహిస్తున్న ఫైన్ కేటరింగ్ సర్వీసెస్, అనూష హాస్పటల్ సర్వీసెస్ సంస్థలు కళాశాలలో ఆరు డైనింగ్ హాళ్లలో ఆహారాన్ని అందిస్తున్నాయి. ఐతే వారిపై గతంలోనే పలు ఫిర్యాదులు అందాయన్న విషయం తెలుస్తోంది. అధికారుల విచారణలో 7 ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. నాలుగు డైనింగ్ హాళ్లకు ఒకే వంటగదిని వాడుతున్నారు. వంటశాలను సరిగా వినియోగించడం లేదు. వంటశాలను వంటతో పాటు వాషింగ్ కి కూడా వినియోగిస్తున్నారు. పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వంటగది ప్రాంతం బొద్దింకలతో నిండి ఉంది. ప్లేట్లు , పాత్రలను శుభ్రం చేయడానికి సరైన పద్ధతులు అనుసరించడం లేదు.. దీనివల్ల ఆహార భద్రతకు ప్రమాదం పొంచి ఉంది. వంటగది గోడలు, కిటికీలు గ్రీజు, ఫంగస్ తో అపరిశుభ్రంగా ఉన్నాయి. బియ్యం, వేరుశెనగ, మినపప్పు వంటి వంటసరుకులు పురుగు పట్టి ఉన్నాయి. వంటశాలలో కుళ్ళిన గుడ్లు ఉన్నాయి. ఇవన్నీ ఆహార నాణ్యత విషయంలో ఆందోళనకరమైన అంశాలుగా కమిటీ సభ్యులు గుర్తించారు. కమిటీ సభ్యులు క్యాంపస్ ఆసుపత్రిని, రికార్డులను పరిశీలించారు. అక్కడ ఔట్ పేషెంట్లు , అడ్మిట్ అయిన విద్యార్థులతో మాట్లాడారు.

**విద్యార్థుల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు...**

భోజనశాలల పరిశీలన అనంతరం కమిటీ సభ్యులు ఆడిటోరియంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల నుంచి పలు ఫిర్యాదులు అందాయి. నిర్ణీత సమయాల్లో మాత్రమే నీటి సదుపాయం అందుబాటులో ఉందని, వాష్రూమ్ల నిర్వహణ సరిగా లేదని విద్యార్థులు తెలిపారు. ఎగ్జామినేషన్ సెల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి మిస్టర్ జాన్పై పలు ఫిర్యాదులు అందాయి. విద్యార్థులకు అందించిన మాత్రలు నాసిరకమైనవని, క్యాంపస్ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని చెప్పారు.

**ఉన్నత విద్యశాఖ అధికారుల కమిటీ సిఫారసులు...**

విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని కమిటీ సభ్యులు తేల్చారు. కొత్త కేటరింగ్ టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు మెస్లో బియ్యం, కిరాణా వస్తువులు, ప్రాసెస్ చేసిన కూరగాయలతో నాసిరకం పదార్థాలు ఉన్నట్లు గుర్తించినందున వాటిని తొలగించి, కొత్త స్టాక్ తెప్పించాలన్నారు. ఆహార నాణ్యత పర్యవేక్షణకు స్టూడెంట్ మెస్ కమిటీని నియమించాలన్నారు. స్టాల్స్, భోజన ప్రాంతం, వంటగది ప్రాంతాలను విద్యార్థులతో కూడిన మెస్ కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. ఆహారం రోజువారీ తనిఖీ కోసం ఇద్దరు ఫ్యాకల్టీ సభ్యులను కూడా కేటాయించాలన్నారు. తక్షణమే అమలులోకి వచ్చేలా ప్రతి డైనింగ్ హాల్లో ఫిర్యాదు పెట్టెలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అనునిత్యం ఆహార తనిఖీల కోసం ఇద్దరు ఫుల్ టైమ్ ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లను నియమించాలన్నారు.

**ఆర్డీఓ అధికారి ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు...**

నూజివీడు ట్రివుల్ ఐటిలో పరిస్థితులు చక్కబడేవరకూ ఆర్డీఓ నిరంతరం పర్యవేక్షణ చెయ్యాలని, విద్యార్థులతో నిత్యం మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా విద్యార్థుల అస్వస్థత కు కారణమైన క్యాటరింగ్ సంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని లోకేష్ అధికారులకి ఆదేశాలు ఇచ్చారు..

### రహదారులు, భవనాల రక్షణపై

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి
● ఉన్నతస్థాయి సమీక్షలో అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, భవనాల సంరక్షణ విషయంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో వరద ప్రభావిత జిల్లాలు కృష్ణా, గుంటూరు, పల్నాడు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన ఆర్ అండ్ బి శాఖ ఎస్.ఈ, ఈఈ, ఇతర అధికారులతో మంత్రి జనార్ధన్ రెడ్డి ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు ఈ.ఎన్.సి, సీఈలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరదలు, రోడ్లు, భవనాల పరిస్థితులపై అధికారులను ఆరా తీశారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం 2,000 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరద ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. రహదారులు, భవనాలకు ఎటువంటి నష్టం వాటిల్లినా వాటిని వెంటనే ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయం, కంట్రోల్ రూమ్ కు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. బ్రిడ్జిలు దెబ్బతిన్న ప్రదేశాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు వెంటనే ఏర్పాటు చేయాలని, ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరదల పరిస్థితులు చక్కబడే వరకు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు సెలవులు రద్దు చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని ఆదేశించారు.

### మచిలీపట్నం నుండి విజయవాడకు

# 46 మర పడవలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ మచిలీపట్నం నుండి 46 మర పడవలను విజయవాడకు పంపించారు. ఆదివారం రాత్రి జిల్లా కలెక్టర్ మంగినపూడి సముద్ర తీరం వద్ద ఉన్న తాళ్లపాలెం గ్రామం వైఎస్ఆర్ కాలనీ చేరుకుని అక్కడి మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ వరద నీటితో జలమయమైనదని సీఎం ఆదేశాల మేరకు అక్కడికి వీలైనన్ని మర పడవలను పంపించి అక్కడి ప్రజలను ఆదుకోవలసి ఉందన్నారు. మత్స్యకారులందరూ సహకరించి మరపడవలు తీసుకుని విజయవాడకు వెళ్ళడానికి సహకరించాలని పడవల కోసం ప్రత్యేకంగా ట్రక్కులను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలలో మత్స్యకారులు భాగస్వాములై ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామ పెద్ద శ్రీధర్, పలువురు మత్యకారులు పడవలు ఏమైనా దెబ్బతింటే తమ జీవనాధారం కోల్పోతామని చెప్పడంతో వాటి స్థానంలో కొత్త పడవలు ఇప్పిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడంతో మత్యకారులందరూ తమ పడవలను విజయవాడ పంపేందుకు అంగీకరించారు. ఆ ప్రకారం ప్రస్తుతం వారి వద్ద ఉన్న 89 మర పడవలను అందించేందుకు మత్స్యకారులు ముందుకు వచ్చారు. ఆ మర పడవలను విజయవాడకు పంపేందుకు అవసరమైన ట్రక్కులను సమకూర్చాలని రవాణాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 13 ట్రక్కులు సిద్ధంగా ఉన్నాయని, మరో 21 ట్రక్కులు గుడివాడ నుంచి తెప్పిస్తామని ఎంవీఐ శ్రీనివాసరావు కలెక్టర్ కు వివరించారు. ట్రక్కులలోకి మర పడవలను ఎక్కించేందుకు క్రేన్లను కూడా వెంటనే తెప్పించాలని కలెక్టర్ ఎంవీఐని ఆదేశించగా ప్రస్తుతం 3 క్రేన్లు సిద్ధంగా ఉన్నాయని వాటిని తెప్పిస్తామని ఎం వి ఐ చెప్పారు. ఇంకా క్రేన్లను తెప్పించాలని కలెక్టర్ ఎంవిఐకి సూచించారు. ఆ ప్రకారం అందుబాటులో వున్న 3 క్రేన్లు తెప్పించి మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ వద్ద పాకల సముద్రతీరంలో ఆగి ఉన్న మరపడవలను జిల్లా కలెక్టర్ దగ్గరుండి క్రేన్లతో 12 మర పడవలను పైకి ఎత్తించి ట్రక్కులలో ఉంచే ఏర్పాటు చేశారు. తదనంతరం మరో 3 క్రేన్లు కూడా తెప్పించి అన్ని క్రేన్ల ద్వారా మరో 20 మర పడవలను కూడా పైకి ఎత్తించి ట్రక్కులలో ఉంచి విజయవాడకు పంపించే ఏర్పాటు చేశారు. అంతకుముందు క్యాంపు బెల్ పేట, గిలకలదిండి నుండి 14 మర పడవలను ట్రక్కులలోకి క్రేన్ ల ద్వారా ఎక్కించి విజయవాడకు పంపించే ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా జిల్లాలో ఉయ్యూరుకు 12, గన్నవరంకు 3, పెనమలూరుకు 2, తొట్లవల్లూరుకు 8 కలిపి మొత్తం 25 పడవలను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించి అక్కడ సహాయక చర్యలు, ముంపు ప్రాంత ప్రజలను తరలించేందుకు పంపించారు..ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, డి.ఎస్.పి సుభాని, ఎఫ్ డి ఓ ప్రతిభ, జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు నరసింహ, పోలీస్ సిబ్బంది, పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

### విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలకు

# జిల్లా తరపున ఆపన్న హస్తం

● పునరావాస సహాయ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు
● జిల్లా నుంచి 16 వాహనాలు ద్వారా నిత్యావసర వస్తువుల వితరణ ● కలెక్టర్ ప్రశాంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ, వివిధ అసోసియేషన్స్, స్వచ్ఛంధ సంస్థలు ద్వారా స్వచ్ఛందంగా సేకరించిన ఆహార పదార్ధాలు, వాటర్ బాటిల్స్, పాలు, బ్రెడ్, క్యాండెల్స్, అగ్గిపెట్టెలు తదితర నిత్యావసర వస్తువులను పంపుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో స్వచ్ఛంధ సంస్థలు, కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ఓదార్చే మాటలు కన్నా, ఆదుకునే చేతులు మిన్న అన్న చందాన విజయవాడ ప్రజలకి తమ వంతుగా సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వొచ్చిన ప్రతి ఒక్కరూ అభినందనీయులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుకు స్పందించి దాతృత్వంతో ముందుకు రావడం అభినందనీయం అన్నారు. అధికారులు, రైస్ మిల్లర్ల, ఐ ఎం ఎ అసోసియేషన్, వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జిల్లా తరవున వారి సహకారాన్ని కోరిన వెంటనే చేయడం గొప్ప విషయం అన్నారు. జిల్లా యంత్రాంగం , నగర పాలక సంస్థ, రెవెన్యు , పౌర సరఫరాల, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇతర శాఖలు ఆధ్వర్యంలో స్వచ్ఛంధ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, డాక్టర్లు సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. జిల్లా రెవిన్యూ, ఇతర శాఖలు ఆధ్వర్యంలో 26 వేల ఆహార పొట్లాలు, ఉన్న 20 వేల కొవ్వొత్తులు , 20 వేల అగ్గిపెట్టెలు, 50 వేల బ్రెడ్ ప్యాకెట్లు, 25 వేల బిస్కెట్ ప్యాకెట్ లు 2 లక్షల వాటర్ ప్యాకెట్లు, నగరపాలక సంస్థ ఆద్వర్యంలో 50 వేల బిస్కెట్ ప్యాకెట్లు, 20 వేల ఆహారవు పొట్లాలు, 20 ప్యాకెడ్ ఫుడ్, 20 వేల వాటర్ బాటిల్సు పంపడం జరిగిందన్నారు. తిరుమల విద్యా సంస్థలు తరవున 4 వేల ఫుడ్ ప్యాకెట్లు, 8 వేల వాటర్ బాటిల్స్ , మిల్లర్ల అసోసియేషన్ తరువున 5 వేల ఆహారాలు ప్యాకెట్లు, ఐఎంఎ ద్వారా 5 వేలు, హోటల్ అసోసియేషన్ తరవున 8 వేలు, ఇస్కాన్ ద్వారా 10 వేల , డీఆర్ డిఎ ద్వారా 8 వేలు, హర్లిక్స్ ఫ్యాక్టరీ ద్వారా 2500 ఆహార పొట్లాలనీ ప్రత్యేక వాహనాలు ద్వారా పంపామన్నారు.

వివిధ అసోసియేషన్స్ స్వచ్ఛంధ సంస్థలు, ముందుకు వొచ్చి సహాయ సహకారాలు అందజేసేందుకు అంగీకారం వ్యక్తం చేసినందున కలెక్టరు వారికి కృతజ్ఞతలు వ్యక్త పరిచారు. నగరపాలక సంస్థ, జిల్లా పౌర సరఫరాల సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వైద్య ఆరోగ్య, రెవెన్యూ ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇతర శాఖల అధికారుల సౌజన్యంతో వరద బాధితుల సహాయానికి సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద ల వాహనానికి , సాయి కృష్ణ థియేటర్ వద్ద ఫుడ్ ప్యాకెట్లు పంపే వాహనానికి కలెక్టర్, జెసిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ



సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ .చిన్నరాముడు, డిఆర్ఓ జి. నరసింహులు, జిల్లా అధికారులు, వివిధ అసోసియేషన్స్ కిమ్స్, ఆశ, క్రిడాయి, హోటల్ అసోసియేషన్, లాబొరేటరీస్, ఐఎంఎ, రోటరీ క్లబ్, న్యూరో సర్జన్, ప్రవేటు స్కూల్స్ తదితర అసోసియేషన్స్ ప్రతినిధులు బి. కిషోర్ కుమార్, టి.నాగరత్నం, ఎస్. మురళీధర్, సపాధార్ ఆలీ, డాక్టర్ అరుణ రామరాజు, డాక్టర్ వైయస్ గురు ప్రసాద్, బి.శ్రీనివాసులు, ఎస్. శ్రీనివాసు, జి .రాంబాబు , పీవీపీ సత్యనారాయణ, డి. భారతి , డి. మోహన్ పాల్గొన్నారు.

### బాపట్ల జిల్లా ముంపు గ్రామాల్లో

# మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటన



బాపట్ల: విద్యుత్ శాఖ మంత్రి గొటిపాటి రవి కుమార్ బాపట్ల జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. బొమ్మనవాని పాలెం, కొల్లూరు, పెద్ద లంక, అన్నవరవు లంక, ఈవురు లంకతో పాటు ఇతర ముంపు గ్రామాల్లో ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కృష్ణ నది నుంచి వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతుండడంతో బాపట్ల పరిధిలో ఉన్న మొత్తం 9 లంక గ్రామాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ముంపు గ్రామాల ప్రజలను వునరావాస కేంద్రాలకు తరలించేందుకు అందుబాటులో ఉన్న బోట్లను వినియోగించుకోవాలని కోరారు.

**40వేల మందికి ఆహారం రెడీ ...**

క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న మంత్రి గొట్టిపాటి సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఇప్పటి వరకు వరద బాధితులకు అందుతున్న సాయంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వునరావాస కేంద్రాల్లో ప్రజలు ఎవరూ కూడా ఆకలితో ఉండకూడదన్నారు. వారి కోసం ఆహార పొట్లాలను స్వయంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సిద్ధం చేయించారు. బాపట్ల, పొన్నూరు, రేపల్లే, విజయవాడలోని వివిధ వరద ప్రభావిత ప్రాంతాలకు ఆహార పొట్లాలను సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారు 40 వేల మందికి సరిపడా ఆహార పొట్టాలను సిద్ధం చేసినట్లు చెప్పారు.

**500 మందితో రంగానికి సిద్ధం...**



మరోవైవు విద్యుత్ శాఖ పై కూడా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వరుస సమీక్షలు చేపట్టారు. విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని మూడు డిస్కంల సీఎండీలకు నిరంతర పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న సీపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సమస్యలను చక్కదిద్దేందుకు ఈపీడీసీఎల్ నుంచి 300 మంది, ఎస్పీడీసీఎల్ 200 మంది పైగా టెక్నీషియన్లను రప్పించినట్లు మంత్రి తెలిపారు. వరద ప్రవాహం తగ్గిన వెంటనే సిబ్బందిని 200 టీములుగా రంగంలోకి దింపేలా ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయవచ్చని పేర్కొన్నారు.

### విజయవాడ వరద బాధిత కుటుంబాలకు

# 75,000 అత్యవసర మందుల కిట్లు

● ఒక్కో కిట్‌లో 6 రకాల మందులు ● మందులు వాడే విధానాన్ని వివరిస్తూ కరపత్రాలు
● వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తుపాను, భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపునకు గురైన విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో దాదావు 75,000 అత్యవసర మందుల కిట్ల పంపిణీకి వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లూ చేసిందని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుండి ఫుడ్ ప్యాకెట్లతో పాటు కొన్ని అత్యవసర మెడికల్ కిట్లను హెలీకాప్టర్ ద్వారా అధికారులు పంపించారన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన 14 మెడికల్ రిలీఫ్ క్యాంపులకు అత్యవసర మందుల కిట్లను అధికారులు చేరవేశారన్నారు. మరికొన్ని కిట్లను 10 మొబైల్ మెడికల్ వాహనాల (ఎంఎంయులు) ద్వారా చేరవేశారన్నారు. ఎపిఎంఎస్ ఐడిసి నుండి 50,000 కిట్లు, డ్రగ్ కంట్రోల్ విభాగం నుండి 25,000 కిట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మెడికల్ రిలీఫ్ క్యాంపుల్లో 24 గంటలూ వైద్య సేవలందించేందుకు డాక్టర్లు, సిబ్బందితో పాటు సరిపడా మందుల్ని అందుబాటులో ఉంచామన్నామన్నారు. అత్యవసర మందుల కిట్లో ఆరు రకాల మందులతో పాటు ఎలా వాడాలన్న వివరాలతో కరపత్రాల్ని కూడా ఉంచామన్నారు. పారిశుధ్యం, నీటి కాలుష్యం వల్ల సంభవించే జ్వరం, జలుబు, వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలకు ఏయే మందులు ఎలా వేసుకోవాలో కరపత్రాల్లో వివరించారన్నారు.

ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, వికలాంగుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. మొత్తం 75,000 అత్యవసర మందుల కిట్లను బాక్సుల్లో పెట్టి పంపిణీకి సిద్ధం చేశామన్నారు. 10 వేల అత్యవసర మెడికల్ కిట్లను హెలీకాప్టర్ ద్వారా బాధితులకు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మిగతా 65,000 కిట్లను ఎపిఎంఎస్ ఐడిసి, డ్రగ్ కంట్రోల్ విభాగం వాహనాల ద్వారా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

బోట్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లతో పాటు బాధితులకు అత్యవసర మందుల కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆరోగ్య సమస్యల విషయంలో బాధితులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, సలహాల్ని బాధితులు పాటించాలని కృష్ణబాబు కోరారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్, ఎపిఎంఎస్ ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ , డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.లక్ష్మీషా, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి అత్యవసర మందుల పంపిణీని పర్యవేక్షించారు.

## డ్రోన్ల ద్వారా ఫుడ్ బాస్కెట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడ వద్ద వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయ చర్యలు చేపడుతున్నారు. సీఎం చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తుండడంతో, అధికారులు, సిబ్బంది ఉరుకులు పరుగులు పెడుతున్నారు. కాగా, బుడమేరు ఉప్పొంగి సింగ్ నగర్, ఇతర ప్రాంతాలు వరదముంపుకు గురయ్యాయి. ఇప్పటికీ అక్కడ వరదనీరు నిలిచి ఉంది. సీఎం చంద్రబాబు ఇక్కడ బోటుపై తిరిగి బాధితులను పరామర్శించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో, వరద బాధితులకు ఆహారం సరఫరా చేయడం సవాలుగా మారింది. దాంతో డ్రోన్లను రంగంలోకి దించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ బాస్కెట్లు తీసుకెళ్లే విధానాన్ని ఆయన పరిశీలించారు. డ్రోన్ల సాయంతో ఆహార సరఫరా అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకున్న వారికి డ్రోన్ల ద్వారా ఆహారం అందించవచ్చని, ఒక డ్రోన్ సాయంతో 10 కిలోల వరకు ఆహారం, ఔషధాలు, తాగునీరు పంపవచ్చని అధికారులు తెలిపారు. వాహనాలు చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో సహాయ చర్యలు చేపట్టడం సులువు అని వారు పేర్కొన్నారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ వీలైనన్ని ఫుడ్ డెలివరీ డ్రోన్లు సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు.

### విజయవాడ చరిత్రలో

# కనీవిని ఎరుగని వరద



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వర్షాలు కురవడంతో సింగ్ నగర్ లో వరద ఉధృతి ఏర్పడిందన్నారు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్. 100, 200 ఏళ్ళ చరిత్ర చూసినా విజయవాడలో ఇంత వరద ప్రభావం లేదన్నారు. 2009 కంటే ఇప్పుడు భారీగా వర్షాలు కురిసాయన్నారు. తెలంగాణలో ఎగువన కురిసిన వర్షాలకు స్థానికంగా వర్షాలు తోడవడంతో ఈ పరిస్థితి ఎదురైందన్నారు . గత ప్రభుత్వం కాలువలు, డ్రైన్లను సరైన మరమ్మతులు చేయకుండా గాలికి వదిలేయడంతో వరద ప్రవాహం సరిగా లేకపోవడం వల్ల ఈ దుస్థితి ఎదురయిందన్నారు. ప్రస్తుతం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను, బోట్లను రంగంలోకి దిగేలా చేశారన్నారు. ముందుగా ప్రజలకు అత్యవసరమైన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి అహర్నిశలు కృషి చేస్తున్నాయన్నారు. స్థానికంగా ఆహార ప్యాకెట్లను సిద్ధం చేయడంతో పాటు పక్క జిల్లాలనుంచి కూడా ఆహారం సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సహాయక చర్యలు పూర్తిస్థాయిలో సజావుగా సాగేందుకు వీలుగా నిధులు కొరత అనే మాట లేకుండా ఏర్పాట్లు చేయమన్నారు. బాధితులకు సహాయ సహకారాలు అందించడంలో మీడియా కూడా భాగస్వామ్యం కావాలన్నారు.



ప్రభుత్వం దృష్టికి మీడియా తీసుకువచ్చే అంశాలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితులకు సహాయ సహకారాలు అందించడం, మనోధైర్యం కల్పించడం అనేది అందరి బాధ్యత అన్నారు.

కేంద్రంలో ఏ ప్రభుత్వమున్న ఏమున్నది గర్వకారణం, అటు యు. పి. ఏ సర్కారు అయితే నేమి ఇటు ఎన్. డి. ఏ సర్కారు అయితేనేమి దేశ వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించడంలో వారి విద్య అర్హతకు తగ్గట్టు ఉద్యోగం కల్పించడంలో మాత్రం మన దేశ పాలకులు ఘోర వైఫల్యం చెందుతూనే వున్నారు.కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి వాటి ద్వారా చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందిపోయి ఉన్న పరిశ్రమలే సమస్యల వలయంలో చిక్కుకొని దేశ వ్యాప్తంగా మూతపడుతుంటే ముఖ్యంగా గత రెండేళ్లు కరోనా మహమ్మారి విలయతాండవం చేయడం తో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితుల్లో చాలా పరిశ్రమ

## జీవనోపాధి కల్పించలేని చదువులు వ్యర్థం!

యజమానులు చేతులెత్తేసి అయా పరిశ్రమలను షట్ డౌన్ చేసేశారు అనేది ఎవరు కాదనలేని వాస్తవం. మరీ దేశ వ్యాప్తంగా మూతపడిన చిన్న, పెద్ద తరహా పరిశ్రమల పునరుద్ధరణకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం,అయా పరిశ్రమలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడంలో మన కేంద్ర ప్రభుత్వం వారు అత్యంత బాధ్యతారాహిత్యంతో,నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుండటం అటు పరిశ్రమల యాజమాన్యాలు,ఇటు అందులో ఉద్యోగం కోల్పోయిన నిరుద్యోగులు ఈ దారుణ వైఖరి ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు అనేది ఎవరు కాదనలేని పచ్చి నిజం.మరో వైపు ఎలక్షన్ల ముందు దేశ వ్యాప్తంగా అయా పార్టీల నాయకులు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య ను నిర్మూలిస్తాం మీ జీవితాలలో వెలుగులు నింపుతాం అని వాగ్దానం చేసిన ఆ నోటి నుండే తీరా ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ముందు తమ ఇంటిని చక్కబెట్టుకోవాలనే పేరాశ,దురాశతో కొంతమంది నాయకులు ఉన్న పరిశ్రమలలోనే రాజకీయాలు నడిపి కనులు దండుకొని ఆ పరిశ్రమల,ఫ్యాక్టరీల ఉనికినే ప్రశ్నార్థకం చేసే దగుల్బాజీ, మోసపూరిత వ్యక్తిత్వంతో నిరుద్యోగుల ఉసురు తీస్తున్న వైనం కూడా చాలా హాస్యాస్పదమైన,సిగ్గుచేటైన విషయం.ఇలా ఏ విధంగా చూసిన చదువుకున్న పేద, మధ్యతరగతి యువత తమ పొట్టనింపుకోవడం,తమకున్న విద్యతో, డిగ్రీలతో తన కుటుంబ సభ్యులను సైతం పోషించుకోవడం కూడా గగన కుసుమంగా పరిణమించడం అత్యంత బాధాకరం. అయితే కొద్దో గొప్పో ఆస్తులు ఉన్న చదువుకున్న యువతకు నిరుద్యోగం అనేది పెద్ద సమస్యగా పరిణమించదు.అదే ముందు వెనుక ఏమి లేని చదువుకున్న నిరుపేద,మధ్య తరగతి యువత ఎటు పాలుపోలేని స్థితిలో వ్యవసాయ కూలీలుగా,అయా పరిశ్రమలలో కార్మికులుగా మారిపోయే దారుణ పరిస్థితులను కల్పించుకుంటున్నారు అనేది అక్షర సత్యం. ఏది ఏమైనా ఈ నిరుద్యోగ సమస్య మూలాన యువత ఎన్నో వ్యయప్రయాసనోలర్చి తమను చదివించిన తల్లిదండ్రులకు సరియైన న్యాయం చేయలేక సతమతమవుతున్నారు.కాబట్టి ఈ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఏదయినా జీవనోపాధి కల్పించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలి.లేకపోతే దేశవ్యాప్తంగా ఉన్నత చదువులు అభ్యసించిన పేద,మధ్యతరగతి యువత జీవనోపాధి లభించక తీవ్ర నిరాశ నిస్పృహలకు లోను అయ్యి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలవైపు మొగ్గు చూపే ప్రమాద పరిస్థితులు ఉత్పన్నం అవ్వడం తథ్యం.ఇక దేశవ్యాప్తంగా అలాంటి దౌర్భాగ్యస్థితి ఏర్పడకుండా ఉండాలంటే ఈ ఎన్. డి. ఏ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి పరిస్థితుల్లో జీవనభృతి కల్పించి యుద్ధ ప్రాతిపదికన వారిని ఆదుకోవాలి. నిరుద్యోగయువత యొక్క బ్రతుకు చిత్రం మారాలి!వారు తిండి,బట్టకు,గూడుకు ఎలాంటి డోకా లేకుండా జీవించే రోజు ఒకటి రావాలని మనమంతా ఈ భరతమాత సాక్షిగా మనసా, వాచ, కర్మణా కోరుకుందాం! జయ జయహో నిరుద్యోగ యువత!వారంతా ఏదేని ఉపాధి సంపాదించుకొని మరో పది కాలాల పాటు వర్ధిల్లాలి!

# ఈసారి లంకాధిపతి ఎవరో?

- శాబ్దాల తరబడి రాజకీయాలను శాసించిన రాజపక్స
- ఈనెల 21న కొత్త అధ్యక్షుడు ఎన్నుకోనున్నారు
- ప్రథమ ద్వితీయ తృతీయ ప్రాధాన్యత ప్రకారం ఓటు వేస్తారు
- యునైటెడ్ నేషనల్ పార్టీ నేత రనిల్ విక్రమ్ సింఘే ప్రధాన పోటీ
- చైనా ఎత్తుగడలను తిప్పుకొట్టేందుకు అమెరికా ఇండియా లు
- శ్రీలంకలో పెట్టుబడులు ప్రోత్సాహం
- రనిల్ గెలవాలని ఇండియా కోరుకుంటుంది



మహేష్ కనగండ్ల
7674963131

ద్వీపదేశం శ్రీలంకలో అధ్యక్ష ఎన్నికల వేడి రాజుకుంది. దేశాధ్యక్ష పదవి కోసం 39 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఐదేళ్ల క్రితం 2019లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గొటబాయ రాజపక్స గెలవగా, ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఆయన సోదరుడు మహింద రాజపక్స గెలిచి అధికారంలోకి వచ్చారు. అది మొదలు అన్నదమ్ముల హయాంలో లంకేయుల జీవన స్థితిగతులు మరీ క్షీణించాయి. దేశం అప్పుల ఊబిలో కూరుకుపోయి, ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని విలవిల్లాడిపోయింది. అన్నం ముద్దకు, నీటి చుక్కకూ దిక్కులేని పరిస్థితి రావటానికి దశాబ్దాల తరబడి లంక రాజకీయాలను శాసించిన రాజపక్స కుటుంబీకులే కారణమని ఆగ్రహించిన ప్రజానీకం వారిపై తిరుగుబాటు చేశారు. ఈ క్రమంలో మందుగా.. ప్రధానిగా మహీంద రాజపక్స ముందు వైదొలగగా, తర్వాతి పరిణామాల్లో అధ్యక్షుడిగా ఉన్న గొటబాయ కూడా దిగిపోయి, విదేశాలకు పారిపోవాల్సి వచ్చింది. తాజాగా బంగ్లాదేశ్లో జరిగిన దృశ్యాలే ఆనాడు కొలంబో వీధుల్లో కనిపించాయి. కొన్నాళ్ల అనిశ్చితి తర్వాత అన్ని పార్టీల ఆమోదంతో రణిల్ విక్రమసింఘె పాలనను చేపట్టి, వేగంగా పలు సంస్కరణలు అమలు చేశారు. అయినా దేశం ఆర్థిక ఇక్కట్ల నుంచి ఇప్పటికీ బయట పడలేదు. ఈ పరిస్థితిలోనే అధ్యక్ష ఎన్నికలు వచ్చాయి. ఈ నెల 21న శ్రీలంక వాసులు తమ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు.ద్వీప దేశంలోని 22 ఎన్నికల జిల్లాల్లో 17 మిలియన్ల మంది ఈ సారి ఓటు హక్కును వినియోగించుకోనుండగా, గురువారం నామినేషన్లు వేయటానికి గడువు ముగిసే సమయానికి 39 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో మాజీ ఆర్మీ చీఫ్ శరత్ ఫోన్సెకాతో పాటు ఇద్దరు బౌద్ధ సన్యాసులు, ముగ్గురు మైనారిటీ తమిళ నేతలు, పలు పార్టీలకు చెందిన పెద్దనేతలున్నారు. అయితే ప్రధాన పోటీ మాత్రం అధ్యక్షుడు రణిల్, శక్తిమంతమైన రాజపక్స కుటుంబ వారసుడు నమల్, విపక్ష నేత సజిత్ ప్రేమదాస మధ్యే కేంద్రీకృతమైంది. మిగతా వారిలో చాలామంది వీళ్ల డమ్మీలేనని చెబుతున్నారు. ఈ ముగ్గురిలోనూ ప్రస్తుతానికి ఎవరికీ స్పష్టమైన మొగ్గు కన్పించడం లేదు. ఓటర్లు జాబితాలోని అభ్యర్థులలో ఓటరు తనకు నచ్చిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రాధాన్యత ప్రకారం ఓటు వేస్తారు. దశల వారీగా తక్కువ వచ్చిన అభ్యర్థులు ఎలిమినేట్ అవుతూ, చివరికి విజేతను ఎంపిక చేస్తారు. ఈ విధానం మన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికను పోలి ఉంటుంది. అయితే, తొలి అధ్యక్ష ఎన్నిక నాటి నుంచి తొలి ప్రాధాన్యం ఓటుతోనే ప్రజలు తమకు నచ్చిన అధ్యక్షులను ఎన్నుకుంటూ వచ్చారు. ఈసారి ఎన్నికల్లో ఒక్క మహిళా అభ్యర్థి కూడా బరిలో నిలవలేదు. 1982 అక్టోబర్లో జరిగిన తొలి అధ్యక్ష ఎన్నికల్లో ఆరుగురు అభ్యర్థులు మాత్రమే పోటీ చేయగా, 2019లో జరిగిన చివరి అధ్యక్ష ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు పోటీ చేశారు. అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె, ప్రధాని దినేశ్ గుణవర్ధనె దేశాన్ని గాడిన పెట్టేందుకు పడరాని పాట్లు పడుతున్నారన్నది వాస్తవం. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ 290 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం చేసినా అది ఏమూలకూ చాలకపోగా, చైనా సహా అనేక దేశాలనుంచి అప్పులు తెచ్చి దేశాన్ని నెట్టుకొస్తున్నారు. సంస్కరణల అమలునూ పట్టాలెక్కించారు. 2023 నవంబర్లో బడ్జెట్ తర్వాత అక్కడి ఆర్థిక వ్యవస్థను కొంతవరకూ గాడిలో పెట్టగలిగినా, జనం ఇంకా అధిక ధరలు, వస్తువుల కొరతతో అగచాట్లు పడుతూనే ఉన్నారు. 2022లో 70 శాతంగా నమోదైన ద్రవ్యోల్బణానికి ముకుతాడు వేసి, 1.5 శాతానికి తీసుకురావడంలో వీరిద్దరి కృషి ఎంతో ఉంది. ఇక.. వచ్చే మరోమారు అధ్యక్ష పదవిని అందుకునేందుకు యునైటెడ్ నేషనల్ పార్టీ సీనియర్ నేత, ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె ఈసారి వ్యూహాత్మకంగా ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్నారు. ఈయనకు 30కిపైగా రాజకీయ పార్టీలు, సంఘాలూ మద్దతు పలుకుతున్నాయి. ఇక రాజపక్సల కుటుంబం నుంచి మాజీ ప్రధాని మహింద రాజపక్స తనయుడు నమల్ రాజపక్స (శ్రీలంక పొదుజన పెరమున) బరిలోకి దిగారు. వీరితోపాటు విపక్ష నేత సజిత ప్రేమదాస, నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ (ఎన్ పిపి) నేత అరుణ కుమార దిశనాయకే పోటీలో ఉన్నారు. లంక ఎన్నికలను చైనా, భారత్ నిశితంగా పరిశీలిస్తున్నాయి. భారత మిత్ర దేశమైన లంకను తనవైపు తిప్పుకునేందుకు చైనా ఆ దేశానికి భారీ రుణాలు అందించింది. రాజపక్స సోదరులు అధికారంలో ఉన్న సమయంలో హంబన్ టొటా పోర్టును 99 ఏళ్లపాటు చైనాకు లీజుపై కట్టబెట్టారు.అక్కడే చైనా కంపెనీ ఒక ఆయిల్ రిఫైనరీని కూడా ఏర్పాటు చేస్తోంది. మొత్తంగా చైనా ఈ విషయంలో కొంతమేర విజయవంతమైంది. ఈ క్రమంలో ఈ దేశంలో తమకు అనుకూల ప్రభుత్వం ఏర్పాటు కావాలని భారత్ ఆకాంక్షిస్తోంది. అందుకే చైనా ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు అమెరికా, ఇండియా సైతం శ్రీలంకలో పెట్టుబడులకు దేశీయ సంస్థలను ప్రోత్సహిస్తున్నాయి. ఇటీవలే అదానీ గ్రూప్ భారీయెత్తున పవన విద్యుత్ ప్రాజెక్టులు, కొలంబోలో పోర్ట్ టెర్మినల్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకుంది. శ్రీలంకతో ఇండియాను కలుపుతూ భూమార్గం నిర్మించాలనే ప్రతిపాదన ప్రస్తుతం చర్చల దశలో ఉంది. ఇది సాకారం దాల్చితే ఇరు దేశాల మధ్య సంబంధ బాంధవ్యాలు మరింత పటిష్ఠం కావడంతోపాటు వాణిజ్య అవకాశాలు ఊపందుకుంటాయని భారత పాలకులు భావిస్తున్నారు. గతంలో చైనా అప్పులు ఇచ్చి.. మాల్దీవులు, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్ దేశాలను తన బుట్టలో వేసుకుని ఒక్కో పొరుగును తనవైపు తిప్పుకోవటంతో ఈసారి లంకలో చైనా అనుకూల ప్రభుత్వం ఏర్పడకుండా చూసే పనిలో భారత్ ఉంది. కాగా, ఈసారి ఎన్నికల్లో మళ్లీ రణిల్ గెలవాలని మనదేశం కోరుకుంటున్నా.. సర్వే ఫలితాలు మాత్రం కుమార దిశనాయకే వైపు మొగ్గు ఉందని చెబుతున్నాయి. వామపక్షవాదిగా ముద్రపడిన దిశనాయకే గెలిస్తే మాత్రం చైనాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే ఇండో- పసిఫిక్ ప్రాంతంలో ఇండియా ప్రాబల్యానికి ఎదురు దెబ్బ తగిలే ప్రమాదం ఉంది.

# మిషన్ తెలంగాణ ఎడ్యుకేషన్

- శారీరక మానసిక ఆధ్యాత్మిక శక్తులను సమగ్రంగా వెలిగి తీయడమే విద్య
- తెలంగాణలో విద్య మార్పులకు సలహాలు
- సూచనలు ఆహ్వానించడం అభినందనీయం
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానపు ప్రపంచం పర్యావరణ విద్య
- పరిశోధనలు పెరిగేలా రిచెర్స్ స్కాలర్స్ సూచనలు
- రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకునే మార్పులకు శ్రీకారం



ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

"మానవునిలోని,పిల్లలయందలి అత్యున్నతమైన, శారీరక మానసిక ఆధ్యాత్మిక శక్తులను సమగ్రంగా వెలికి తీయడమే విద్య"అంటారు గాంధీజీ.పాలమూరు లోని నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కు చెందిన ఓ సామాన్య వ్యక్తిగా గౌరవ ముఖ్యమంత్రి రేవంతన్న మిమ్మల్ని చూసి గర్విస్తూ,ఆనందంతో మీకు నమస్కరిస్తున్నా.రాజకీయాలతో నాకు సంబంధం లేదు కానీ రెండు దశాబ్దాలుగా మీ జీవన ప్రవాహంలో ఎన్నో ఎత్తు పల్లాలు,అవాంతరాలు, విమర్శలు,రాజకీయ వ్యూహాలు,అవమానాలు,వైఫల్యాలను వంటివి తట్టుకోని ఓ సామాన్యుడి స్థాయి నుంచి తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఎదిగిన మీ ప్రయాణం మా అందరికీ ఆసక్తికరం.స్ఫూర్తిదాయకం. తెలంగాణ మన దేశానికి దిక్సూచిగా,మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా వుండాలని అందరిలా కోరుకునే సామాన్య సగటు పౌరున్ని నేను.నెల్సన్ మండేలా అన్నట్లు ఈ ప్రపంచాన్ని మార్చగల ఒకే ఒక ఆయుధం విద్య మాత్రమే.తెలంగాణలో విద్యలో మార్పులకు సలహాలు,సూచనలను ఆహ్వానించడం మీ ప్రజాపాలన మార్కు(మార్పు)కు నిదర్శనం.ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే ఉన్నత చదువులు చదువుకున్న నేను గత రెండు దశాబ్దాలుగా వివిధ ప్రయివేటు విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడుగా, భౌతికశాస్త్ర అధ్యాపకుడిగా,అప్పుల తాకిడితో విపరీతమైన ఆర్థిక సమస్యలను చూసిన విద్యాసంస్థల నిర్వాహకుల్లో ఒకడిగా అన్నింటికీ మించి విద్యారంగ ప్రేమికుడిగా నాకు విద్యతో విడదీయరాని సంబంధం, విడదీయలేని అనుబంధం వుంది.ఆరవ తరగతి నుంచి డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జీవిత పాఠాలు, ఐఐటీ, నీట్,టెట్,టిటిసి,పాల్ టెక్నిక్,యం.యస్సీ తదితర పోటీ ప్రవేశ పరీక్షలకు పాఠాలు బోధించిన అనుభవంతో నేటి విద్యావ్యవస్థ లోని మార్పులపై నేను కొన్ని నా ఆలోచనలను బాధ్యతతో మీకు విన్నవిస్తున్నాను. ఈ రోజు విద్య కొంతమంది స్వార్థం,కొన్ని రాజకీయ కారణాల వల్ల వ్యాపారంగా తన రూపు మార్చుకోవడం ప్రారంభమైంది.ఐఐటీ,నీట్ వంటివి అసామాన్యమైన ప్రతిభ గల గ్రామీణ,తాలుకా స్థాయి పేద విద్యార్థులకు సైతం అందని ద్రాక్ష అయ్యింది.అందుకే పేద ధనిక సామాజిక సాంస్కృతిక సాంఘిక లింగ కుల మతం వంటి తదితర అంతరాలు లేకుండా అందరికీ సమానంగా "అంతర్జాతీయ స్థాయి విద్య"అందాలి.చదువు "కొనడం" పూర్తిగా మాయమై చదువుకునే అవకాశాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా అందరికీ సమానంగా వుండాలి.అంతరిక్ష ప్రయోగాల కాలంలో మనం రాణించాలంటే మీరన్నట్లు ప్రపంచంతో పోటీపడాల్సిందే. ప్రైమరీ, హైస్కూల్, ఇంటర్ స్థాయి సిలబస్ లు ఒకదానికోకటి సంబంధం వుండాలి.సబ్జెక్ట్ నిపుణుల సాయంతో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రవేశపరీక్షలకనుగుణంగా నూతన సిలబస్, బోధనా పద్ధతులును రూపొందించాలి.మనం అక్కడక్కడ వెలుగులోకి వస్తున్న ఫేక్ సర్టిఫికెట్ లు కొనుకునే స్థాయి కాకుండా వంద ఏళ్ళ చరిత్ర గలిగిన మన విశ్వ విద్యాలయాల్లో పి.హెచ్ డి,యం.యస్సీ,బి.యడ్ వంటి తదితర చదువులు చదివి నెట్ ,సెట్,టెట్ వంటి అర్హత పరీక్షల్లో పాసై,విద్యారంగం మరియు బోధన పై ఆసక్తి వుండి కొన్ని కారణాల వల్ల ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉద్యోగం పొందని వారికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించి విద్యాసంస్థలు నెలకొల్పేలా ప్రోత్సహించాలి.మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధి అంశాలు, సాంకేతికతకు సంబంధించిన అంశాలు,వాటి అనువర్తనాలతో తరగతి గదిలో బోధన జరగాలి. నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానపు ప్రపంచం పర్యావరణ కాలుష్యము కాటుకు బలై మానవ ఉనికినే ప్రశ్నిస్తున్న ఈ తరుణంలో ఆచరణత కూడిన "పర్యావరణ విద్య"కు పాఠశాల, కళాశాలలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.గ్లోబల్ వార్మింగ్, ప్లాస్టిక్ వినియోగం,కర్బన ఉద్గారాల వ్యర్థాలు వంటి ఎన్నో సవాళ్ళకు మనమంతా పరిష్కారాలు వెతికి విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణతో ప్రకృతి పచ్చదనానికి ప్రాణం పోయాలి.సైన్స్ ప్రయోగాలను నామమాత్రంగా కాకుండా ఖచ్చితమైన టైం టేబుల్ తో హైస్కూల్, కళాశాల స్థాయి విద్యార్థులకు నిర్వహించాలి.విద్యార్థుల్లో పరిశోధనాసక్తిని పెంచుతూ,మనమంతా గర్వించే భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహించాలి.విద్యారంగంలో కూడా అందరికీ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించలేదు కాబట్టి బడ్జెట్ ప్రయివేటు విద్యాసంస్థల్లోని సిబ్బందికి, నిర్వాహకులకి ప్రభుత్వ ప్రత్యేక పథకాలు కేటాయించాలి.కొంత మంది బడ్జెట్ విద్యాసంస్థల నిర్వాహకులు సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్, విద్యార్థుల స్కాలర్ షిప్స్ అందక ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య లు చేసుకున్నారు.కొందరు ఇప్పటికీ డిప్రెషన్ లో అనారోగ్యం పాలవుతున్నారు.కరోనా విజృంభణ తర్వాత కూడా ఆత్మాభిమానం చంపుకోలేక,వేరే ఉద్యోగాలు,వ్యాపారాలు చేసే స్థాయి లేక టీచింగ్ లోనే వుంటూ సార్/మేడమ్ నమస్కారం అనే పలుకులకే కడుపులు నింపుకొని దేశ భవిష్యత్తును తరగతి గది నాలుగు గోడల మధ్య నిర్మిస్తూ చాలీ చాలని జీతాలతో జీవన పడవను చిరునవ్వులతో నడుపుతున్న ప్రయివేటు విద్యాసంస్థల సిబ్బందికి సంబంధించి ఉద్యోగ భద్రత, జీతభత్యాలు,హెల్త్ కార్డుల వంటి వాటిపై ఓ చట్టం అమలుచేయాలి.ఎందుకంటే నేటితరం ఉన్నత విద్యావంతులు ప్రయివేటు విద్యారంగంలోకి రావాలంటేనే పెద్దగా ఆసక్తి చూపడం లేదు.ఇది మన రాష్ట్రానికే కాదు మనదేశానికి కూడా చాలా ప్రమాదకరం. శాస్త్రీయతను పెంపొందించేలా నైపుణ్యాలు పెంచేలా విద్యా బోధన జరగాలి.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి.కెజీ నుంచి పిజీ వరకు బోధన, బోధనేతర ఖాళీలను ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ సాయంతో భర్తీ చేయాలి.మనందరికీ తెలిసిందే గురువు లేని విద్య గుడ్డి విద్య.బడ్జెట్ లో విద్యకు 15% నిధులు కేటాయించాలి.ప్రభుత్వ విద్యా సంస్థల్లో కూడా సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేస్తూ ఐఐటీ నీట్ ఫౌండేషన్ విద్యను కూడా ఒత్తిడి లేకుండా అందించగలిగితే విద్యను వ్యాపారం చేస్తున్న వ్యవస్థలను మనం నిర్మూలించవచ్చు.ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయ ,అధ్యాపక పిల్లలు ప్రభుత్వ స్కూల్లో, కళాశాలల్లో చదివిస్తే ఆ తల్లిదండ్రులను గుర్తించి,వారి గురించి ఆదర్శప్రాయంగా మీడియాలో రాస్తున్నారంటే మన ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యావ్యవస్థపై లోతుగా విశ్లేషించాల్సిన అవసరం వుంది.ఆర్థికంగా లేని వాళ్ళే ప్రభుత్వ బడిబాట అనే విధానంలో ఖచ్చితంగా మార్పు రావాలి.విద్య మనందరి ప్రాథమిక హక్కు. శారీరక, మానసిక ధృడత్వం కోసం ఆటలకు ప్రత్యేక సమయం కేటాయించాలి.మీరు తెలంగాణ క్రీడాకారులను ఒలింపిక్స్ పథకాలు తెచ్చేలా ప్రోత్సాహం అందిస్తామన్న తీరును స్వాగతిస్తున్నాం.దానికి పాఠశాలలే పునాది కావాలి.సివిల్స్ ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు మీరు అందించిన ఆర్థికసాయం అభినందించదగినది.దానివల్లభవిష్యత్ లో మన రాష్ట్రం నుంచి సివిల్స్ కు పోటీపడే అభ్యర్థుల సంఖ్య పెరుగుతుంది.విశ్వవిద్యాలయాల స్థాయిలో పరిశోధనలు పెరిగేలా రిసెర్చ్ స్కాలర్స్ కు కూడా స్కాలర్ షిప్ అందించాలి.రసాయనాల కోసం ఆర్థిక సాయం అందించాలి.ఇంజనీరింగ్, మెడికల్ విద్యావ్యవస్థలో నూతనత్వం కోసం నిపుణుల సలహాలు తీసుకోవాలి. సైన్స్, టెక్నాలజీ, సొసైటీ మధ్య అనుసంధానమైన విద్య కావాలి.మన దేశచరిత్ర గురించి,మన శాస్త్రవేత్తల కృషి గురించి, మహనుభావుల ఆశయాల గురించి మానవత, శాస్త్రీయ,నైతిక, జాతీయ, ఆధ్యాత్మిక తదితర విలువల గురించి నేర్పించే వేదికలే మన విద్యానిలయాలు కావాలి.స్వాతంత్ర్యం రాకముందే మన దేశ పౌరసత్వం నుంచి నోబెల్ బహుమతులు పొందిన రవీంద్రనాథ్ ఠాగూర్,సి.వి. రామన్, ఒలింపిక్స్ లోని హాకీ స్వర్ణ యుగం వంటివి మళ్ళీ చూడాలంటే నోబెల్, ఒలింపిక్స్ పథకాల ప్రకాశం మన దేశం నుంచి ప్రభవించాలంటే మన పిల్లలకు నాణ్యతతో కూడిన, ఆందోళన లేని పరిసరాలతో స్నేహం చేసే శాస్త్రీయ విద్యను మనం అందించాలి.నిర్భయ,దిశ వంటి భయంకరమైన ఉదంతాల ఛాయలు మరవకముందే కలకత్తాలోని డాక్టర్ సంఘటన జరగడం నాగరిక సమాజంలో అనాగరిక,అమానుష చర్య.దాన్ని మనమంతా తీవ్రంగా ఖండించాం.ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా వుండేలా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మాయిల విద్యతో పాటు భద్రతకు కూడా ప్రత్యేక దృష్టి, ప్రత్యేక చట్టాలు అవసరం.అమ్మాయిల చదువే ఈ అవనికి వెలుగు.దీనిలో మనమంతా బాధ్యతతో కూడిన జీవన విధానం అనుసరించాలి. తెలంగాణ ఉద్యమ సంస్థ తెలంగాణ లెక్చరర్స్ ఫోరం(టి.యల్.ఎఫ్) ఆధ్వర్యంలో డాక్టర్ కత్తి వెంకటస్వామి నేతృత్వంలో, అధ్యక్షుడు రామకృష్ణయ్య సభాధ్యక్షతన పాలమూరు జిల్లా కేంద్రంలో ఆగష్టు 27న విద్యావేత్తలు, మేధావులు, విద్యాసంస్థల నిర్వాహకులు,ఉపాధ్యాయ,అధ్యాపకులు తదితరులతో నిర్వహించిన తెలంగాణ విద్యా సదస్సులో నేను పేపర్ ప్రెజెంటేషన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్ జానయ్య కు అందిస్తూ ఈ విషయాలపై ఉపన్యసించాను.ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం తెలంగాణ ప్రభుత్వం విద్యారంగం లో తీసుకునే మార్పులను ఆహ్వానిస్తూ తమ ప్రోత్సాహపు మద్దతు ప్రకటించింది.ఇలాంటి ఆలోచనలు వివిధ రంగాల ప్రజల నుంచి, వివిధ రకాల విద్యా సదస్సులు,చర్చల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మీరు విభిన్న ఆలోచనల సారాంశాన్ని సేకరించి ఓ మంచి విద్యావిధానం తో మన పిల్లలకు గొప్ప గొప్ప కలల భవిష్యత్తును నిజంచేయాలి.సావిత్రిబాయ్ పూలే ,జ్యోతిబాపూలే,స్వామి వివేకానంద, మహాత్మా గాంధీజీ, రవీంద్రనాథ్ ఠాగూర్, అంబేద్కర్, అబ్దుల్ కలాం, జయశంకర్ వంటి మహనుభావుల ఆశయాల సౌధాలకు మనమంతా అందరికీ సమాన విద్యావకాశాలతో ప్రత్యేక శోభను అందిద్దాం.వారి వారసత్వాన్ని కొనసాగిద్దాం. రేవంతన్న నమస్తే.

# భిన్న ప్రతిస్పందనలతో పెరుగుతున్న సమస్యల తీవ్రత

మన కళ్ళముందు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ సంస్థల్లోను, లేదా బయట జరుగుతున్న అనేక వికృత, విపరీత సంఘటనలకు వ్యతిరేకంగా సమాజంలో అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేయకుండా భిన్నస్వరాలు, భిన్న వాదనలు వినిపించడం వల్ల ఏ సమస్య పరిష్కరించబడడం లేదు. సమస్య ఎవరిద్కైనా తమదిగా భావించే సంస్కృతి అంతరించి చాలాకాలమయింది. ఇటీవల కలకత్తాలో జూనియర్ డాక్టర్పై జరిగిన హత్యాచారం దేశంలో అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసినా దేశ వ్యాప్తంగా వైద్య రంగంలో ఉన్న సిబ్బంది మాత్రమే ఎక్కువగా స్పందించారు. ఇది మూకుమ్మడి సమాజ సమస్యగా అందరూ భావించకపోవడం దురదృష్టకరం. ఒకే సంఘటనపై వివిధ పార్టీలు ప్రభుత్వంలో ఉంటే ఒకరరంగా, ప్రతిపక్షంలో ఉంటే మరో రకంగా మనరాష్ట్రంలో ఒకరకంగా పక్క రాష్ట్రంలో మరోరకంగా వాస్తవికతకు దూరమ్కైన భిన్న ప్రతిస్పందన వ్యక్తపరచి జరుగుతున్న అన్ని సంఘటనలలో తమ సానుకూల ప్రచార యావతో మీడియాతో సహా అందరూ బాధితులకు రాజకీయ రంగు పులమడం జరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, డ్రగ్స్ సేవించడం, వాటితో వ్యాపారం చేయడం, అవినీతి సొమ్ముతో ఆక్రమణ సౌధాలు కట్టడం, ఇవన్నీ మన భారతీయ సంస్కృతీ సంపదకు పట్టిన చీడ పురుగులు. వాటివల్ల వ్యక్తిగతంగా తమకేమీ నష్టం జరగలేదనే కారణంతో చాలామంది మౌనవ్రతం దాలుస్తున్నారు. వాడు మన పార్టీవాడు, మన కులంవాడు, మన మతం వాడు కాదు కాబట్టి ఈ శాస్తి జరగాల్సిందే అని మానవత్వం చూపకుండా పనికిరాని పైశాచికత్వంతో పైస్థాయి నాయకత్వంలో కూడా పట్టించుకోని తనం కనపడుతోంది. అన్ని రాజకీయ క్రీడల మధ్య ఉద్యోగ బాధ్యతల్లో జరుగుతున్న సంఘటనలను మింగలేక, కక్కలేక ఎటూ చెప్పలేని మానసిక చిత్రవధ ననుభవిస్తున్న రక్షక, పాలనా వ్యవస్థలలో భవిష్యత్తు వెలుగులు నిండాల్సిన కొందరి జీవితాలు చితివెలుగుల చితాభస్మమవుతున్నాయి. దేశంకోసం ప్రాణాలర్పిస్తున్న సైనికుల పార్థివ దేహాలు వారి కుటుంబాలకు చేరేంతవరకు కుటుంబ సభ్యులు పడుతున్న మానసిక వేదనకు ఆత్మీయులు సైతం ఫేస్బుక్, ట్విట్టర్లలోనే స్పందనలు! కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాల పరంగా ఎన్నో పాలనా సమస్యలెదుర్కొన్నా, సమాజంలో వివక్షతనెదుర్కొన్నా, పేదరికంలో పస్తులుంటున్నా, ప్రభుత్వాలు ప్రజల హక్కులను హరిస్తున్నా, ప్రశ్నించేవారు జైళ్ళపాలవుతున్నా, అన్ని సమస్యలపైనా ప్రజలందరు మూకుమ్మడిగా స్పందిస్తే సమస్య తీవ్రత ప్రభుత్వాలకు అర్థమ్కై పరిష్కారించే దిశగా త్వరగా అడుగులు పడతాయి. అలాకాక ఆయా రంగాలకు, వర్గాలకు, వృత్తులకు, కొన్ని పార్టీలకే పరిమితమవుతున్న నిరసనలు నీరుగారిపోతున్నాయి. ప్రభుత్వ పెద్దల చీకటి నీడల్లో మసకగా కనపడుతున్న న్యాయశాస్త్రాలు, చట్టాల నిబంధనలు, విచారణా సంస్థల నిష్పక్షపాతాలపై స్పందించే తీరు కుడా వేరే! ఏ ప్రభుత్వాలున్నా కనీసం వారంతపు సెలవులు కూడా లేని పోలీసు యంత్రాంగం. పై అధికారులతో టెన్షన్,



అత్యున్నత పదవులు సైతం అధికారానికి సెల్యూట్ చేయకపోతే సస్పెన్లకు గురవుతున్న వైనం, ప్రభుత్వాలు మారినప్పుడల్లా బదిలీలకు గురై, అప్రాధాన్యత పోస్టులు లేదా, పోస్టింగ్ లేకుండా జీతాలు పెండింగ్తో పదవి ఉనికే ప్రశ్నార్థకమౌతున్న ఐ.ఎ.స్, ఐ.పి.ఎస్ ఆఫీసర్లు. పెన్షన్లు, ఇంక్రిమెంట్లు పాలకుల కొత్త ఆలోచనలతో సంస్కరణలు, సవరణలకు గురై ఆదాయం అడుగంటిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులు, అసలు తమ ఉనికే ప్రశ్నార్థకమై రోడ్డున పడుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కేంద్రం నుంచి రాష్ట్రం దాకా ఏవ్యవస్థ ఉంటుందో, రద్దవుతుందో, ఏ పథకం ఉంటుందో లేదో లేక రూపు రంగు మార్చుకుంటుందో లేక లబ్ధిదారుల అర్హతే ప్రశ్నర్థకమౌతుందో, ఏ నిబంధనలు కొత్తగా ఆర్థిక ఇబ్బందులు తెస్తాయో తెలియని పరిస్థితులు. మత జాడ్యాలు, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ఉద్యోగాలు చేసేచోట భద్రతేలేని మహిళలు, కనీస సౌకర్యాలు లేని విద్య, వైద్య సంస్థలు, బాధ్యతలేని ప్రభుత్వ యంత్రాంగాలు, కార్మికుల సంక్షేమం పట్టని పరిశ్రమల యాజమాన్యాలు, పర్యావరణ, ప్రజాస్వామ్య విధ్వంసం, అన్ని ప్రాంతాల్లో కార్పోరేషన్లు, పంచాయితీల పరిధిలో నిర్లక్ష్యంగా కనీసం ఫిల్టర్ చేయని కలుషిత నీటి సరఫరా, డ్రైనేజీలలో తొలగించని వ్యర్థాలు, నీటి పొల్యూషన్తో విజృంభిస్తున్న కొత్త వైరస్లు, ప్రభుత్వాలు యుద్ధం చేస్తామంటు మరచిన దోమల స్వైహ విహారాలు, ప్రజల సౌకర్యార్థమంటూ అన్ని రంగాల్లో ఎంతో ఖర్చుతో విస్తారంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాల్లోను, ప్రభుత్వాసుపత్రుల్లోను, ద్కైవదర్శనాల్లోను, వయోవృద్ధులు, బాలింతలు సైతం క్యూలలో కునికిపాట్లు. ఇలాంటి అనర్థాలన్నీ దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యలు. పాలకులపైగాని, ప్రతిపక్షంపై గాని పక్షపాతం చూపకుండా తప్పును నిర్ద్వందంగా ఖండించి, అన్ని సమస్యలపైన ప్రజలందరి స్పందనా ఒకేలా ఉండకపోతే ఆ సమస్య భవిష్యత్తులో మన గుమ్మం దాకా రావచ్చు!

జోస్యుల వేణుగోపాల్, 9440436806

## బాబాలు వరదలను ఆపలేరా !!

పురాణాలు తెరిస్తే ప్రజల సంక్షేమంకోసం య్ఙయాగాలు అంటు తమపొట్టలు నింపుకునేవారు ఈ పురోహితవర్గము. పుత్రులకోసం పుత్రకామేష్టియాగాలు , వర్షంకోసం వరుణయాగాలు , రాజ్యవిస్తరణకోసం అశ్వమేధయాగాలు అంటు పురాణాలనిండా చెత్తరాసుకున్నారుకదా ! ఆమహిమలు మాదగ్గరఉన్నాయి , వాటికి మేము వారసులము , మేముతలచుకుంటే పందిని నందిగాను , నందిని పందిగాను చేస్తాము అంటుప్రజలను బయపెట్టి పొట్టపోసుకునే బాబాలు , స్వాములు , మాతలు , మేముసమాజంకోసమే పుట్టాము అని చెప్పుకునే పీఠాధిపతులు , మేముపిలిస్తే దేవుడు పలుకుతాడు అని పొట్టకుడుకోసం మోసంచేసే పూజారులు , ఫాస్టర్లూ , ముల్లాలు రెండుతెలుగు రాష్ట్రాలలో వరదలు ముంచేస్తుంటే ఏకలుగులో దాక్కున్నారు ?

వాళ్లకున్న మహిమలచేత , మంత్రాలచేత , అతీంద్రీయ శక్తులచేత వరదలను ఎందుకు ఆపలేకపోయారు ? వాళ్ళు నోరుతెరిస్తే మంత్రాలూ , శాపాలేకదా ! నిజంగా ఉంటె ఆపవచ్చుకదా ? మంత్రాలూ , శాపాలు ప్రజలను భయపెట్టటానికేనా !! ప్రజలు గ్రహించాలి . కల్కి , దొంగ రామదూత , స్వరూపానంద , గణపతిసచ్చితానంద ఇలాంటివారు తమవద్ద పెద్దపెద్ద మహిమలు , దివ్యశక్తులు ఉన్నాయని ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమాలపేరుతో మోసంచేస్తున్నారు . ఆధికారులు వారిదగ్గర మంత్రాలు ఉన్నాయని , వారినిప్రశ్నిస్తే శాపాలు పెడతారని వాళ్ళజోలికిపోరు.

అలాగే పూజారులు , ఫాస్టర్లూ , ముల్లాలు .

వీళ్లు దేవుళ్ళకుప్రతినిధులు , వీళ్ళనుపూజిస్తే కోర్కెలుతీరతాయి అని జనం వీళ్ళకు పొర్లు దన్నాలు పెడతారు . మరి రెండుతెలుంగు రాష్ట్రాలు వరదలవలన అల్లకల్లోలమై పోతుంటే వీళ్లందరు ఎక్కడ చచ్చారు ? తమనుపోషిస్తున్నవారిని తమవద్ద ఉన్నాయని చెప్పుకుంటున్న మంత్రాలవలన , మహిమవలన , అతీంద్రీయ శక్తులవలన ప్రజలను రక్షించవచ్చుకదా !! మీజాతకాలూచెప్తాము , మీజీవితాలుమారుస్తాం అనే జ్యోతిష్యంగాళ్ళు , మేముయజ్ఞం చేసేది మీకోసమే అనిచెప్పే పీఠాధిపతులూ , మావద్దమహిమలు శాపాలు ఉన్నయని భయపెట్టే మాయలఫకీర్లు , మేము మంత్రంచదివితే దేవుడు పరుగుపరుగున వచ్చి మీకొర్కెలు తీరుస్తాడు అనిచెప్పే పుజారులు , ఫాస్టర్లూ వరదలసంగతి ముందుగా ఎందుకుచెప్పలేదు ? వాళ్లకు తెలియదుకాబట్టి. వీళ్ళంతా మోసకారులు , దగాకోరులు కాబట్టి వీరిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.కనుక ప్రభుత్వం తక్షణమే పీఠాధిపతులు , బాబాలు ఆక్రమించిన ప్రభుత్వభూములను , ఆశ్రమాలను స్వాధీనము చేసుకుని , వీళ్ళను కటకటాలకుపంపాలి.

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

## టీటీడీ 'ఈ - దర్శన్' కేంద్రాలను పునః ప్రారంభించాలి

తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం , ఆర్జిత సేవ టికెట్ లు , మరియు వసతి గదుల బుకింగ్ లను మూడు నెలల ముందుగానే ఆన్లైన్ కేటాయించడంతో సామాన్య భక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని జిల్లా కేంద్రాల్లో 'ఈ - దర్శన్ ' కేంద్రాల ద్వారా ఆఫ్ లైన్ విధానం లో దర్శనం, సేవ టికెట్ లు మరియు వసతి గదులు భక్తులు సులభంగా పొందేవారు, గత 5 సంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయటం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. టీటీడీ అధికారిక వెబ్సైట్ మరియు యాప్ ద్వారా స్వయంగా టికెట్ లు బుక్ చేసుకోలేని భక్తులు బయట ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి అధిక మొత్తం లో డబ్బులు చెల్లించి దర్శన టికెట్ లు కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కుంటున్నారు. వీటితో పాటు వికలాంగులు,వృద్ధుల దర్శనం టిక్కెట్లు కూడా పూర్తిగా ఆన్లైన్లో జారీ చేయడం వలన కొండపై నేరుగా దర్శనం పొందలేకపోతున్న భక్తులు మరో మార్గం లేక గంటల తరబడి ఉచిత దర్శన క్యూలైన్లో నిరీక్షించాల్సి వస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనార్థమై వచ్చే లక్షలాది సామాన్య భక్తుల సౌకర్యార్థం రెండు తెలుగు రాష్ట్రాల్లోని 'ఈ - దర్శన్' కేంద్రాలను వెంటనే పునః ప్రారంభించి దర్శనం మరియు వసతి గదుల సులభంగా పొందేలా ఏర్పాటు చేయాలి.

అప్పన్న గొనప
9440733620

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# వరుస లాభాల్లో సూచీలు

**సెన్సెక్స్ 194, నిఫ్టీ 42 పాయింట్లు చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కొనసాగినా.. ఫైనాన్షియల్, ఐటీ స్టాక్స్ మద్దతుతో సూచీలు వరుసగా 13వ రోజూ సూచీలు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలోనే మరోసారి సరికొత్త రికార్డు గరిష్ఠాల వద్ద ముగిశాయి. ఇంట్రాడేలో నిఫ్టీ 25,300 పాయింట్లు దాటింది. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా.. యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 82,725.28 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,365.77) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,725.28 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాల వద్ద తాకిన సూచీ.. చివరికి 194.07 పాయింట్ల లాభంతో 82,559.84 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 42.80 పాయింట్ల లాభంతో 25,278.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.92గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఐటీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎన్టీపీసీ, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్టెల్, ఎల్అండ్టీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2532 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## బోల్డ్ కొత్త హ్యుందాయ్ అల్కాజర్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సెప్టెంబర్ 9, 2024న బోల్డ్ కొత్త హ్యుందాయ్ అల్కాజర్ విడుదల చేస్తోంది అధునాతన భద్రతా లక్షణాల స్వరసప్తకంతో అత్యంత ప్రయాణీకుల భద్రత దీని ప్రత్యేకత.హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "బోల్డ్ న్యూ హ్యుందాయ్ అల్కాజర్ మా కస్టమర్ల ఆకాంక్షలను నెరవేర్చడంలో మరియు వారి ఆజ్యం పోసే విషయంలో హెచ్ఎంఐఎల్ నిబద్ధతకు నిదర్శనం. జీవనశైలి లక్ష్యాలు. హెచ్ఎంఐఎల్ వద్ద, మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా వినూత్నమైన, సాంకేతికతతో కూడిన ఉత్పత్తులను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. బోల్డ్ కొత్త హ్యుందాయ్ అల్కాజార్ అనేది గేమ్-ఛేంజింగ్ ఎస్యువి , ఇది అనేక భద్రతా లక్షణాలతో శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. బోల్డ్ కొత్త హ్యుందాయ్ అల్కాజార్తో, మేము మా కస్టమర్లకు అసాధారణమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలనుకుంటున్నాము." అని అన్నారు.

## డిబిఎస్ బ్యాంక్ ఇండియా 'ట్రస్ట్ యువర్ స్పార్క్' ప్రచారం



భారతదేశంలోని తన కస్టమర్లకు 30 సంవత్సరాల విశ్వసనీయ భాగస్వామి. ఈ ప్రచారం ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేకమైన స్పార్క్, వారి కలలు మరియు ఆకాంక్షలను ధైర్యంగా కొనసాగించడానికి వారికి శక్తినిచ్చే చోదక శక్తి అని నమ్మకం జరుపుకుంటుంది. డిబిఎస్ బ్యాంక్ ఇండియా గ్రూప్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ %ఁ% కమ్యూనికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు హెడ్ అజ్మత్ హబీబుల్లా మాట్లాడుతూ, "మా 'ట్రస్ట్ యువర్ స్పార్క్' క్యాంపెయిన్ ప్రజలను తమలో తాము విశ్వసించేలా మరియు వారి కలలను సాకారం చేసుకునేలా ప్రేరేపించడమే లక్ష్యంగా పెట్టుకుంది. వారి మూలలో డిబిఎస్వంటి విశ్వసనీయ భాగస్వామి. , దేశవ్యాప్తంగా మా కస్టమర్ల వృద్ధికి మద్దతు ఇస్తున్నందుకు మేము గర్విస్తున్నాము. వేరే రకమైన బ్యాంక్గా, డిబిఎస్ సరిహద్దులను విచ్ఛిన్నం చేస్తూనే ఉంది. దీని ప్రచారాలు పరిశ్రమలో వర్గాన్ని ధిక్కరించేలా చూడబడ్డాయి. భారతదేశంలో తన 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, బ్యాంక్ సిఎన్బిసి- టివి18తో కలిసి "ఇండియా-సింగపూర్ కనెక్ట్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ చొరవ వాణిజ్యం, పెట్టుబడి, ఆవిష్కరణ, సాంకేతికత, స్థిరమైన అభివృద్ధి మరియు సాంస్కృతిక-సాంస్కృతిక ప్రయోజనాల గురించి చర్చలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, వ్యాపారం మరియు విద్యాసంస్థలతో సహా వివిధ రంగాలకు చెందిన నాయకులను ఒకచోట చేర్చుతుంది. డిబిఎస్ బ్యాంక్ ఇండియా "నేతాజీ సుభాస్ చంద్రబోస్ ఎ సింగపూర్ సాగా" అనే డాక్యుమెంటరీని స్పాన్సర్ చేసింది, ఇది నేతాజీ సుభాస్ చంద్రబోస్ వారసత్వాన్ని జరుపుకుంటుంది మరియు సింగపూర్ నుండి ఆజాద్ హింద్ ఉద్యమానికి నాయకత్వం వహించడంలో అతని పాత్రను హైలైట్ చేస్తుంది. 'ట్రస్ట్ యువర్ స్పార్క్' అనే సందేశాన్ని పొందుపరిచిన దృష్టి లోపం ఉన్న భారతీయ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ బొల్లా యొక్క స్ఫూర్తిదాయకమైన ప్రయాణం గురించి రూపొందించిన 'శ్రీకాంత్' బయోపిక్కిడిబిఎస్ బ్యాంక్ ఇండియా ప్రత్యేక బ్యాంకింగ్ భాగస్వామి. అదనంగా, రేపటి స్టార్లుగా ఎదగగల యువ బ్యాడ్మింటన్ స్టార్లు లక్ష్య సేన్, సాత్విక్సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, ట్రీసా జాలీ మరియు గాయత్రి గోపీచంద్లకు బ్యాంక్ మద్దతు ఇస్తుంది. డిబిఎస్ నిజమైన కథల నుండి ప్రేరణ పొందిన " డిబిఎస్ స్పార్క్స్" అనే పరిశ్రమ-మొదటి ఆన్లైన్ మినీ-సిరీస్ను పరిచయం చేసింది. ఈ ధారావాహిక యువ బ్యాంకర్ల సమూహాన్ని అనుసరిస్తుంది, వారు తమ పని మరియు వ్యక్తిగత జీవితాలను నావిగేట్ చేస్తారు, వారు యథాతథ స్థితిని ఎలా సవాలు చేస్తారో, వారి క్లయింట్ల సవాళ్లను పరిష్కరించడానికి మరియు వాస్తవికంగా ఎలా ప్రభావితం చేస్తారో ప్రదర్శిస్తారు. మెరుగైన ప్రపంచానికి అత్యుత్తమ బ్యాంక్గా ఉండాలనే తపనతో వారు డిబిఎస్కి ఎలా మద్దతిస్తారో ఇది హైలైట్ చేస్తుంది.

## హెచ్డీఎఫ్సీ బ్యాంక్ -జెఎల్ఆర్ నడుమ ఒప్పందం



ఆటో ఫైనాన్సింగ్ కోసం భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్డీఎఫ్సీ బ్యాంక్, జేఎల్ఆర్ ఇండియా కోసం అవగాహన ఒప్పంద పత్రంపై సంతకాలు చేసుకున్నాయి. బ్యాంక్ ఇప్పుడు జేఎల్ఆర్ ప్రాధాన్య వాహన ఫైనాన్షియర్ కానుంది. ఇది వినియోగదారులకు ప్రత్యేక ఫైనాన్సింగ్ పథకాలు, ప్రత్యేక ఆఫర్లు/ కార్యక్రమాలు మరియు ప్రాధాన్యతా సేవలు/ఎంగేజ్మెంట్ వంటి అనేక ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకువస్తుంది. రెండు బ్రాండ్ల మిశ్రమ బలాన్ని ఉపయోగించడం ద్వారా, వినియోగదారులకు అంతరాయం లేని ఫైనాన్సింగ్ ఎంపికలు, ఆధునిక లగ్జరీ కార్ల కొనుగోలు అనుభవాన్ని అందించడమే దీని లక్ష్యం. జేఎల్ఆర్ మోడల్స్ మొత్తం శ్రేణికి సంబంధించిన ఆఫరింగ్లను కలిగి ఉన్న ఒప్పంద పత్రంపై జేఎల్ఆర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్- రాజన్ అంబ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ రిటెయిల్ అసెట్స్ గ్రూప్ హెడ్ అరవింద్ వోహ్రా సంతకాలు చేశారు. దీని గురించి హెచ్డీఎఫ్సీ బ్యాంక్ రిటైల్ అసెట్స్ గ్రూప్ హెడ్ అరవింద్ వోహ్రా మాట్లాడుతూ, "జేఎల్ఆర్ వంటి దిగ్గజ, ఆకాంక్షాత్మక ఆటోమోటివ్ బ్రాండ్తో ఈ భాగస్వామ్యం పట్ల మేము సంతోషిస్తున్నాము. అంతరాయం లేని అనుభవాన్ని వినియోగదారునికి అందించేందుకు బ్యాంక్ తన దృఢమైన అనుభవ సామర్థ్యాలను ఉపయోగించుకుంటుంది" అని తెలిపారు. జేఎల్ఆర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజన్ అంబ మాట్లాడుతూ, "మా డీలర్ భాగస్వాములు మా వ్యాపారంలో అంతర్భాగంగా ఉన్నారు. వ్యాపారాన్ని సరళంగా మార్చడంలో వారికి సహాయపడే పరిష్కారాలను అభివృద్ధి చేయగలిగినందుకు మేము సంతోషిస్తున్నాము" అని తెలిపారు.

## ఇనార్బిట్ మాల్ లో సజీవ పెయింటింగ్ లు




హైదరాబాద్ : ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ పసుపు మరియు నారింజ రంగుల కాన్వాస్గా రూపాంతరం చెందడంతో శరదృతువు రంగులను స్వీకరించండి. సజీవ పెయింటింగ్లోకి అడుగు పెట్టండి, ఇక్కడ ప్రతి మూలలో మిరుమిట్లు గొలిపే రంగులతో సీజన్ను జరుపుకుంటారు, ఇది మీ ప్రియమైన వారితో అన్ని ఉత్తమమైన మరియు సౌందర్య చిత్రాలు మరియు వీడియోల కోసం ఇది సంపూర్ణ ఇన్స్టాగ్రామ్ హబ్గా మారుతుంది. మీరు ఫోటో బూత్లో మీ సోషల్ మీడియా ఫీడ్ కోసం ఫోటోలను కూడా క్యాప్చర్ చేయవచ్చు. జాక్ &జోన్స్ నుండి తాజా సేకరణలు మరియు వెరో మోడా, ఫరెవర్ న్యూ, షాపర్స్ స్టాప్ మరియు లైఫ్స్టైల్ వంటి ఇతర బ్రాండ్లను అన్వేషించండి, మీరు అనేక రకాల స్టైల్స్తో ప్రేమలో పడతారని మేము ఖచ్చితంగా అనుకుంటున్నాము.

## ఎస్ఐయు టైమ్ లైన్ లో మార్పు చేసి స్లాట్ 2025 నిర్వహణ

అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు కలిగినటువంటి సంస్థ సింబియాసిస్ ఇంటర్నేషన్ (డీమ్డ్ యూనివర్శిటీ) (ఎస్ఐయు). అలాంటి సింబియాసిస్ ఇంటర్నేషనల్.. సింబియాసిస్ లా అడ్మిషన్ టెస్ట్ (స్లాట్) 2025ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోంది. విశ్వవిద్యాలయంలో న్యాయవృత్తి కోర్సుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అప్లికేషన్ విండో అధికారికంగా ఆగస్ట్ 14, 2024న ఓపెన్ అయ్యింది. అప్లికేషన్ ప్రక్రియ మొత్తం పూర్తైన తర్వాత డిసెంబరులో పరీక్షను అంటే డిసెంబర్ 13 (శుక్రవారం) మరియు డిసెంబర్ 15 (ఆదివారం) నిర్వహించబోతున్నారు. మామూలుగా అయితే ఈ పరీక్షను మేలో నిర్వహిస్తారు. కానీ తొలిసారి టైమ్ లైన్ లో మార్పులు చేసి డిసెంబరులో నిర్వహిస్తున్నారు. దీంతో ప్రవేశ పరీక్షకు హాజరు కావాలనుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ, అర్హత ప్రమాణాలు మరియు ఇతర ముఖ్యమైన సమాచారంపై సమగ్ర వివరాల కోసం అధికారిక స్లాట్ వెబ్సైట్ https://www.slat-test.orgని చూడగలరు. స్లాట్ 2025 కోసం ముఖ్యమైన తేదీలు ? రిజిస్ట్రేషన్ చివరి తేది: నవంబరు 22, 2024 (శుక్రవారం) ? అడ్మిట్ కార్డ్ లైవ్: డిసెంబర్ 03, 2024 (మంగళవారం) ? ఫలితాలు ప్రకటించే రోజు: డిసెంబర్ 26, 2024 (గురువారం) గతంలో బీఏ వంటి అండర్ గ్రాడ్యుయేట్ లా ప్రోగ్రామ్లలో చేరాలని లక్ష్యంగా పెట్టుకున్న అభ్యర్థులు సింబియాసిస్ ఎంట్రన్స్ టెస్ట్ (సెట్) రాసేవారు. దీనిద్వారా పూణే, హైదరాబాద్, నోయిడా మరియు నాగ్పూర్లోని నాలుగు ప్రతిష్టాత్మకమైన సింబయాసిస్ లా స్కూల్స్ (ఎస్ఎల్ఎస్)లో ప్రవేశానికి ఇది గేట్వేగా ఉపయోగపడేది. ఎల్ఎల్.బి(హానర్స్),




బీబీఏ ఎల్ఎల్ బి (హానర్స్), బీఏ ఎల్ఎల్ బి లేదా బీబీఏ మార్గదర్శకాల ప్రకారం ఎల్ఎల్బి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఈ పరీక్ష భారతదేశంలోని 77 నగరాల్లో నిర్వహించబడుతుంది. స్లాట్ 2025కు సంబంధించిన మరిన్ని వివరాలకు, అలాగే రిజిస్ట్రేషన్ నమోదు చేసేందుకు సందర్శించండి http://slat-test.org

## 50 బిలియన్లకు పైగా యూనిట్ల సామర్థ్యంతో అరబిందో ఫార్మా

హైదరాబాద్ : అరబిందో ఫార్మా లిమిటెడ్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో గ్లోబల్ లీడర్, దాని విస్తృతమైన అధిక-నాణ్యత, తక్కువ ఖర్చుతో కూడిన జనరిక్ ఔషధాలకు ప్రసిద్ధి. 150o దేశాలలో ఉనికి మరియు చికిత్సా ఉత్పత్తుల యొక్క సమగ్ర పోర్ట్ఫోలియోతో, అరబిందో ఫార్మా తన పరిధిని విస్తరిస్తూనే ఉంది, నిరంతర అభివృద్ధి ద్వారా ప్రపంచవ్యాప్తంగా రోగులకు ఆరోగ్య సంరక్షణ ఫలితాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తోంది. ఐక్యూవిఐఏ యేట్ జూన్ 2024 డేటా ప్రకారం, ప్రిస్క్రిప్షన్ల ద్వారా US లో అరబిందో ఫార్మా అతిపెద్ద జెనరిక్స్ ప్లేయర్. కంపెనీ ఇప్పుడు 50 బిలియన్o ఫార్ములేషన్ యూనిట్ల తయారీ సామర్థ్యాన్ని కలిగి



ఉంది మరియు కార్యకలాపాలలో 29 తయారీ సౌకర్యాలతో 19,000 మెట్రిక్ టన్ ఏపిఐ లను కలిగి ఉంది. స్పెషాలిటీ వ్యాపారాన్ని విస్తరించడం, బయోసిమిలర్ ఉత్పత్తి అభివృద్ధిని వేగవంతం చేయడం, సరఫరా గొలుసును బలోపేతం చేయడం మరియు వ్యాపారాన్ని పెంచడానికి వృద్ధి మార్కెట్లలో స్కేలింగ్ కార్యకలాపాలతో సహా వివిధ వ్యూహాత్మక కార్యక్రమాల ద్వారా మార్కెట్ అవకాశాలను ఉపయోగించుకోవడానికి కంపెనీ తన వృద్ధి పథాన్ని వేగవంతం చేస్తోంది. భారత ప్రభుత్వం ఇచ్చిన "ఆత్మనిర్భర్ భారత్" పిలుపుతో కంపెనీ సుమారు రూ. 2,500 కోట్లు పెన్సిలిన్-జి తయారీ కర్మాగారాన్ని వ్యవస్థాపించడానికి. మూడు దశాబ్దాల విరామం తర్వాత భారతదేశంలో పెన్సిలిన్-జిని తిరిగి ప్రవేశపెట్టడం జాతీయ ఆరోగ్య సంరక్షణ పట్ల కంపెనీకి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.

## మహీంద్రా సిబిజీ-ఆధారిత ట్రాక్టర్ టెక్నాలజీ

న్యూఢిల్లీ, : ప్రముఖ ట్రాక్టర్ బ్రాండ్ మహీంద్రా ట్రాక్టర్స్ మొదటి కంప్రెస్డ్ బయో-గ్యాస్ పవర్డ్ యువో టెక్ ట్రాక్టర్ను రోడ్డు రవాణా-రహదారుల శాఖ మంత్రి, నితిన్ గడ్కరీ న్యూఢిల్లీలో ప్రారంభించారు. మహీంద్రా సిబిజీ పవర్డ్ ట్రాక్టర్, కాలుష్య కారకాలు మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం ద్వారా ట్రాక్టర్ సాంకేతికతలో గణనీయమైన అభివృద్ధిని సూచిస్తుంది. శిలాజ ఇంధనాలపై ఆధారపడిన సిఎన్జి తో పోలిస్తే, కంప్రెస్డ్ బయో-గ్యాస్ అనేది ఆకుపచ్చ, పునరుత్పాదక ఇంధనం, ఇది స్థిరమైనది మరియు శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. వ్యవసాయ ఆహారం మరియు ఇతర వ్యర్థాల వంటి బయోడిగ్రేడబుల్ పదార్థాలు విచ్ఛిన్నం అయినప్పుడు ఇది ఉత్పత్తి అవుతుంది. మహీంద్రా యువో టెకం సిబిజీ ట్రాక్టర్, పటిష్టమైన శక్తి మరియు పనితీరును అందజేస్తూ వ్యవసాయం మరియు రవాణా పనులను నిర్వహించగల సామర్థ్యంతో సంప్రదాయ డీజిల్ ట్రాక్టర్ సాంకేతికతతో పోల్చదగిన కార్యాచరణ శక్తి మరియు పనితీరును కూడా నిర్ధారిస్తుంది. మహీంద్రా కొత్త సిబిజీట్రాక్టర్ అన్ని భారతీయ ప్రమాణాలను నెరవేర్చే కఠినమైన నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. పర్యావరణ అనుకూలమైన స్థిరమైన సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించే దిశగా కంపెనీ దృష్టి



ఆధారంగా, సిబిజీ ట్రాక్టర్ టెక్నాలజీ వ్యవసాయ సమాజం మరియు పర్యావరణం రెండింటికీ ప్రయోజనం చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. మహీంద్రా గత కొన్ని సంవత్సరాలుగా సిఎన్జిట్రాక్టర్, ఎల్పిజి ట్రాక్టర్ మరియు డ్యూయల్ ఫ్యూయల్ ట్రాక్టర్ టెక్నాలజీ వంటి ప్రత్యామ్నాయ ఇంధన ట్రాక్టర్ సాంకేతికతలను కూడా ప్రదర్శించడం ద్వారా వినూత్న మరియు స్థిరమైన ఉత్పత్తులను ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ రంగంలో సానుకూల మార్పును తీసుకురావడంలో ముందుంది.

## హైదరాబాద్‌లో ఎస్ ఇన్ఫ్రా హైట్స్



హైదరాబాద్ : తెలంగాణ యూత్ ఐకాన్ 2021 డాక్టర్ స్రవంతి ఎల్లసిరి స్థాపించిన ఎస్ ఇన్ఫ్రా హైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణ రియల్ ఎస్టేట్ ల్యాండ్స్కేప్లో కొత్త శకానికి గుర్తుగా హైదరాబాద్లోని సన్ సిటీలో అధికారికంగా తన ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించింది. ఎస్ ఇన్ఫ్రా హైట్స్ వ్యవస్థాపకురాలు - సిఈఓ డాక్టర్ స్రవంతి ఎల్లసిరి, విజయవంతమైన డెంటల్ కెరీర్ నుండి ప్రముఖ పారిశ్రామికవేత్తగా మారారు. దీనికి ముందు, ఆమె బాక్స్ విష్ కంప్లీట్ బిజినెస్ డెవలపింగ్ కన్సల్టెన్సీకి అధినేతగా తెలంగాణలో తనదైన ముద్ర వేసారు. "ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ మార్కెటింగ్ వ్యూహాలలో నైపుణ్యంతో, రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త వెంచర్లను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని డాక్టర్ స్రవంతి ఎల్లసిరి అన్నారు. "ఎస్ ఇన్ఫ్రా ఒకే హబ్లో ప్లాట్లు, ఫ్లాట్లు, విల్లాలు మరియు వాణిజ్య ఆస్తులతో సహా సమగ్రమైన రియల్ ఎస్టేట్ ఎంపికలను అందించడానికి కట్టుబడి ఉంది. వ్యక్తులు వారి రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు సంబంధించిన సమాచారంతో నిర్ణయాలు తీసుకునే దిశగా మార్గనిర్దేశం చేయడమే మా లక్ష్యం. అని ఆమె అన్నారు". ఎస్ ఇన్ఫ్రా హైట్స్ ఇప్పుడుడిటిసిపి రేరా ఆమోదించిన ప్రాజెక్ట్, హిల్ కౌంటీ, బాలానగర్, బెంగళూరు హైవే వద్ద అందిస్తోంది. కార్యాలయ ప్రారంభోత్సవంలో కంపెనీ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, డాక్టర్ స్రవంతి ఎల్లసిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బస్ ఆపరేటర్ల కోసం ప్రవాస్ 4.0 వద్ద అభిబస్ ఎడ్జ్ యాప్

ఇప్పుడు గూగుల్ ప్లే స్టోర్లో అందుబాటులో ఉంది, మెరుగైన సామర్థ్యం కోసం మార్కెటింగ్ మరియు కార్యాచరణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ఎడ్జ్ యాప్ రూపొందించబడింది. భారతదేశంలోని ప్రముఖ బస్ బుకింగ్ ప్లాట్ఫారమ్లలో ఒకటైన అభిబస్, బస్ ఆపరేటర్లు తమ ప్రచారాలను మెరుగ్గా నిర్వహించుకో వటం, కార్యకలాపాలను ంరింత అనుకూలంగా , వేగంగా మరియు స్మార్ట్ గా మార్చటంను విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో తన కొత్త ఎడ్జ్ యాప్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రతిష్ఠాత్మకమైన ప్రవాస్ 4.0 వద్ద ఆవిష్కరించబడిన ఎడ్జ్ యాప్, ఎడ్జ్ వెబ్ ప్లాట్ఫారమ్ యొక్క విజయంపై రూపొందించబడింది. ఇది ఏఐ యొక్క శక్తిని ఉపయోగిస్తుంది, ఈ ప్రారంభంపై అభిబస్ సీఓఓ రోహిత్ శర్మ మాట్లాడుతూ, "తమ వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేసే సాంకేతికతతో బస్ ఆపరేటర్లకు సాధికారత కల్పించాలనే మా మిషన్లో ఒక ముఖ్యమైన ముందడుగును ఎడ్జ్ యాప్ సూచిస్తుంది. మొబైల్లో అధునాతన ప్రచార నిర్వహణ సాధనాలను అందుబాటులో ఉంచడం ద్వారా, మా భాగస్వాములు వారి కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి, సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు వృద్ధిని పెంచడానికి మేము అనుమతించాలనుకుంటున్నాము.." అని అన్నారు. ఎడ్జ్ యాప్తో, ఆపరేటర్లు ముందుగా రూపొందించిన వివిధ టెంప్లేట్ల నుండి ఎంచుకోవచ్చు మరియు కేవలం ఒక క్లిక్తో ప్రత్యక్ష ప్రసారం చేయవచ్చు, ప్రచారాలను సెటప్ చేయడానికి అవసరమైన సమయాన్ని గణనీయంగా ఇది తగ్గిస్తుంది. ప్రచారాలు మరియు విక్రయాలను పెంచడంలో సహాయపడే రియల్ టైమ్ అనలిటిక్స్తో ఇది తాజా పనితీరు డేటాకు తక్షణ ప్రాప్యతను అందిస్తుంది. ఇది సౌకర్యవంతమైన రీతిలో స్వీయ-పునరుద్ధరణ మరియు ప్రచార పొడిగింపు లక్షణాలతో కూడా వస్తుంది, ఇది ఎలాంటి అంతరాయం లేకుండా అమ్మకాలు సాఫీగా సాగేలా చేస్తుంది. నిర్దిష్ట మార్గాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఆపరేటర్లకు తగిన సౌకర్యవంతమైన ఫిల్టర్లను అందించడం ద్వారా యాప్ తమ ప్రచార పరిధిని మరింత మెరుగుపరుస్తుంది, తద్వారా వారి వ్యాపారానికి అత్యంత కీలకమైన మార్గాలపై వ్యూహాత్మకంగా దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది.

## ఉత్తర అమెరికాలో విద్యాపరమైన ఎంపిక స్టడీ గ్రూప్

న్యూఢిల్లీ - స్టడీ గ్రూప్, అంతర్జాతీయ విద్యలో గ్లోబల్ లీడర్, ప్రతిష్టాత్మక ఉత్తర అమెరికా విశ్వవిద్యాలయాలతో తన విస్తృతమైన భాగస్వామ్య పోర్ట్ఫోలియోను హైలైట్ చేయడం గర్వంగా ఉంది. ఈ విభిన్న విద్యా అవకాశాల శ్రేణి భారతీయ విద్యార్థులను వారి విద్యా లక్ష్యాలు మరియు వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించడానికి ఒక చక్కని అవకాశాన్ని కల్పిస్తుంది.

కాలిఫోర్నియా స్టేట్ యూనివర్శిటీ శాన్ మార్కోస్, ఒమాహాలోని నెబ్రాస్కా విశ్వవిద్యాలయం, లాంగ్ ఐలాండ్ విశ్వవిద్యాలయం, ఫ్లోరిడా అట్లాంటిక్ విశ్వవిద్యాలయం, హార్ట్ఫోర్డ్ విశ్వవిద్యాలయం మరియు టౌసన్ విశ్వవిద్యాలయంతో సహా యునైటెడ్ స్టేట్స్ అంతటా విస్తరించిన భాగస్వామ్యాలతో, స్టడీ గ్రూప్ భౌగోళికంగా, విద్యా కార్యక్రమాలు మరియు సాంస్కృతిక అనుభవాల పరంగా అద్భుతమైన ఎంపికల శ్రేణిని అందిస్తుంది.

మిస్టర్ కరణ్ లలిత్, దక్షిణాసియా ప్రాంతీయ డైరెక్టర్, స్టడీ గ్రూప్ ఇలా అన్నారు, "ఈ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలతో మా అనుబంధాల కారణంగా భారతీయ విద్యార్థులు యునైటెడ్ స్టేట్స్లో చదువుకోవడానికి అనేక అవకాశాలను కలిగి ఉన్నారు. మా పోర్ట్ఫోలియోలోని ప్రతి విశ్వవిద్యాలయం ప్రత్యేక ప్రయోజనాలు మరియు దృష్టి కేంద్రీకరించిన పాఠ్యాంశాలను కలిగి ఉంది, విద్యార్థులు వారి లక్ష్యాలకు సరిగ్గా సరిపోయే అద్భుతమైన విద్యను పొందుతారని హామీ ఇస్తుంది. విద్యార్థులు నిర్దిష్ట కోర్సులు మరియు వృత్తిపరమైన అవకాశాలను కొనసాగించడాన్ని ఎంచుకోండి లేదా నిర్దిష్ట సాంస్కృతిక సందర్భాలలో తమను తాము లీనం చేసుకోండి, మా నిబద్ధత వారికి ఆదర్శవంతమైన సరిపోతుందని కనుగొనడంలో సహాయం చేస్తుంది."

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థులలో 17% మంది యునైటెడ్ స్టేట్స్లో తమ ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎంచుకున్నారు, ఇది అంతర్జాతీయ విద్యార్థుల కోసం ఎక్కువగా కోరుకునే గమ్యస్థానంగా మారింది. యునైటెడ్ స్టేట్స్ 2022%-%2023లో 300,000 కొత్త అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించింది, ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా దాని మంచి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు మరియు నేపథ్యంతో సంబంధం లేకుండా సాధించిన విజయాలు మరియు కృషిని జరుపుకునే సంస్కృతి. భావి విద్యార్థుల కోసం, స్టడీ గ్రూప్ యొక్క సహకారాలు అనేక ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఇంకా, విద్యార్థులు తమ అభిరుచులు మరియు కెరీర్ ఆశయాలకు సరిపోయేలా ఆదర్శవంతమైన పాఠ్యాంశాలను కనుగొంటారని హామీ ఇవ్వబడింది ఎందుకంటే విద్యాపరమైన ఎంపికల యొక్క విస్తృతమైన ఎంపిక. స్టడీ గ్రూప్ యొక్క పాత్వే ప్రోగ్రామ్లు మరియు భాగస్వామ్య కళాశాలల ద్వారా లోతైన సహాయం అందించబడుతుంది, ఇది యునైటెడ్ స్టేట్స్లో చదువుకోవడంలో మేధోపరమైన మరియు సాంస్కృతిక కోణాల కోసం విద్యార్థులను సిద్ధంగా ఉంచుతుంది-కొత్త సెట్టింగ్కు సర్దుబాటు చేయడానికి ఇది అవసరం. అనేక భాగస్వామ్య విశ్వవిద్యాలయాలు ముఖ్యమైన పరిశ్రమ కేంద్రాలకు దగ్గరగా ఉన్నాయి మరియు గ్రాడ్యుయేట్లకు అద్భుతమైన ఉపాధి అవకాశాలను అందిస్తాయి, కెరీర్ ఎంపికల పరిధిని విస్తరించాయి.

ఈ గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్లో ఇప్పుడు టెక్నికల్ వర్క్ఫోర్స్లో భారతీయులు 25% ఉన్నారు అనే వాస్తవంయుఎస్.లోని అంతర్జాతీయ విద్యార్థుల విజయానికి ఉదాహరణ.

## స్కోడా ఆటో ఇండియా సరికొత్త స్లావియా మోంటే కార్లు



ముంబై : స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో సరికొత్త స్లావియా మోంటే కార్లో ఎడిషన్ను విడుదల చేసింది. స్పోర్ట్ థీమ్ను మరింత ముందుకు తీసుకువెళ్లి, కంపెనీ కుషాక్ మరియు స్లావియా లైనప్లో సరికొత్త స్పోర్ట్లైన్ శ్రేణిని కూడా పరిచయం చేసింది మరియు ఈ కార్ల కోసం పాత్ బ్రేకింగ్ ఆఫర్ను ప్రకటించింది మరియు భారతీయ కస్టమర్ల కోసం విలువ మరియు ఎంపికను పెంచింది. కొత్త పరిచయాలపై స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్, పీట్రజన్బాబా మాట్లాడుతూ, "మోంటె కార్లో బ్యాడ్జ్ కస్టమర్లతో బలమైన అనుబంధాన్ని కలిగి ఉంది, ఇది క్రీడా స్ఫూర్తిని మరియు విజయాన్ని ప్రతిబింబిస్తుంది. మేము ఈ రోజు స్లావియా మోంటే కార్లోను ప్రారంభించినందుకు నేను సంతోషంగా ఉన్నాను. ఇది భారతదేశంలో స్కోడా బ్రాండ్ను వృద్ధి చేయడానికి మా వ్యూహంలో భాగం, ఇది యూరప్ వెలుపల మాకు అతిపెద్ద మార్కెట్లలో ఒకటి. ఈ ప్రత్యేక కారు ప్రత్యేకమైన, సూక్ష్మమైన మరియు స్పోర్టీ సౌందర్యం కోసం వెతుకుతున్న కస్టమర్లకు బలమైన ఆకర్షణను కలిగి ఉంటుంది అని అన్నారు. కొత్త మోంటే కార్లో మరియు స్పోర్ట్లైన్ ఆఫర్లతో కలిసి, భారతదేశంలో స్కోడా కుటుంబాన్ని గణనీయంగా పెంచడానికి మేము ఎదురుచూస్తున్నాము.

## ఏఐపై ఆన్‌లైన్‌లో శిక్షణ అందించేందుకు టాస్క్ తో ఒప్పందం



తెలంగాణలోని యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఆన్లైన్ లో ఉచిత శిక్షణ అందించేందుకు టాస్క్ సంస్థతో మాటా ఒప్పందం కుదరచుకోవడం అభినందనీయమని ఐటీశాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ టాస్క్ కార్యాలయంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, మాట ఫౌండర్ శ్రీనివాస్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకున్నారు. మాట ఫౌండర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వారానికి 4క్లాస్లు రోజుకు రెండు గంటలు పెద్దా విద్యార్థులకు ఉచిత శిక్షణ ఈ విదంగా ఇది కంటిన్యూ ప్రోసెస్ అన్ని అయినా తెలిపారు మొదటగా ఈ కార్యక్రమం తెలంగాణ లోని కామారెడ్డి జిల్లాలో ప్రారంభించిన ట్లు తెలిపారు 200 పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని రెస్పాన్స్ బాగా ఉందని అయన సంతోషాన్ని వ్యక్తం చేసారు హైదరాబాద్ హెచ్ఐసిసి లో ఈనెల 4 5 తేదీల్లో ఏఐ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు ఐటీశాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. తెలంగాణలో అతిపెద్ద ఏఐ సిటిని 100 ఎకరాల్లో నిర్మించేందుకు ప్రభుత్వం అన్నారు. నిరుద్యోగ యువతకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించేందుకు ఎన్ఆర్ఐ సంఘాలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మొదటి విడత కామారెడ్డి పరిధిలోని 200 యువతకు ఆన్లైన్ లో శిక్షణ అందిస్తున్నామని మాట ఫౌండర్ శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్తులో మాట ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

## వినియోగదారు మనస్తత్వాన్ని అర్థంచేసుకునేలా ఎఐ

స్మార్ట్ఫోన్ల విస్తరణ మన దైనందిన జీవితాలను ప్రాథమికంగా మార్చేసింది. నేడు, కార్యాలయానికి రోజువారీ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు, ట్రాఫిక్ అంచనాలను అంచనా వేయడానికి మరియు గమ్యాన్ని చేరుకోవడానికి వేగవంతమైన మార్గాన్ని చేపట్టడానికి డిజిటల్ మ్యాప్లపై ఆధారపడతారు. ఇది మాత్రమే కాకుండా స్ట్రీమింగ్ ప్లాట్ఫారమ్లపై సిఫార్సు చేయడానికి వ్యక్తిగత సహాయకులపై ఆధారపడటం, మనకు సులభంగా తెలిసిన దానికంటే ఎక్కువ మార్గాలలో ఎఐ ఆధునిక-రోజువారి జీవితంలోని వివిధ అంశాలలోకి ప్రవేశించింది. సంక్షిప్తంగా, ఇది మన దైనందిన జీవితంలో ఒక అనివార్యమైన భాగంగా మారింది, ఇది పనులను సులభతరం చేయడానికి, ఉత్పాదకతను పెంపొందించడానికి మరియు మన చుట్టూ ఉన్న ప్రపంచంతో మనం ఎలా పరస్పరం వ్యవహరిస్తుందో మార్చడానికి మాకు అధికారం ఇస్తుంది. కానీ అది మనల్ని ప్రభావితం చేస్తుంది! నోటిఫికేషన్ యొక్క ప్రతి పింగ్ శ్రద్ధ కోసం పోటీపడుతోంది, ఇక్కడ మేము ఇప్పటికే అనంతంగా ప్రవహించే సమాచారాల బారి నుండి కొట్టుమిట్టాడుతున్నాము, మనస్సు చిందరవందరగా ఉంటుంది మరియు విశ్రాంతి క్షణాల కోసం ఆరాటపడుతుంది. ఈ గందరగోళం మధ్య, విక్రయదారులు వినియోగదారుల దృష్టిని ఆకర్షించే గంభీరమైన పనిని కలిగి ఉన్నారు. తక్షణ తృప్తి కోసం శ్రద్ధ మరియు డిమాండ్ క్షీణించడంతో, విక్రయదారులు అయోమయాన్ని అధిగమించడానికి వినూత్న మార్గాలను కనుగొనాలి. వినియోగదారుల ల్యాండ్స్కేప్ విభిన్న ప్రాధాన్యతలు, భాషలు మరియు మీడియా అలవాట్ల కెలిడియోస్కోప్ అయినందున ఇది ప్రత్యేకంగా సవాలుగా ఉంది, ముఖ్యంగా భారతీయ సందర్భంలో. సాంప్రదాయ మార్కెటింగ్ పద్ధతులు, ఇప్పటికీ సంబంధితంగా ఉన్నప్పటికీ, ఈ డైనమిక్ మార్కెట్తో వేగాన్ని కొనసాగించడానికి కష్టపడతాయి. ఇక్కడే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఒక ముఖ్యమైన మార్పు, వ్యక్తిగత వినియోగదారులతో లోతైన, మరింత అర్థవంతమైన కనెక్షన్లను ఏర్పరచుకోవడానికి బ్రాండ్లకు అధికారం ఇస్తుంది. ఎఐ విస్తరణతో, వినియోగదారుల ముఖ కవళికలు, స్వరం యొక్క స్వరాలు మరియు బ్రౌజింగ్ ప్రవర్తన మొదలైన వాటి నుండి విశ్లేషణను పొందగలుగుతారు. దీనర్థం బ్రాండ్లు ప్రాథమిక విధులను అలాగే గుర్తించిన అంతర్దృష్టులకు సంబంధించిన మార్కెటింగ్ సందేశాన్ని రూపొందించడానికి వినియోగదారుల కోరికలను లక్ష్యంగా చేసుకోగలవు.


AU SMALL FINANCE BANK

**Registered Office :** 19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
**www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **09 Sep 2024 between 11:00 AM - 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://gold.samil.in)**

**AMALAPURAM** - 23660002085013 23660002112934 23660002128824 | **ANANTHAPUR** - 23660002088838 23660002172330 | **BOBBILI** - 23660002062617 | **KAVALI** - 23660002167210 | **KOVUR** - 23660002095034 23660002176853 23660002185525 | **KURNOOL** - 23660002074704 23660002183219 24660000189301 24660000257024 | **MADANAPALLI - CTM ROAD** - 23660002103722 | **NANDIGAMA** - 23660002141709 23660002146960 23660002153216 | **NANDYALA** - 23660002110928 | **ONGOLE** - 23660000926517 23660001171839 23660002177891 | **PALAKOLLU** - 23660002142977 | **RAJAMPET** - 23660002079755 | **TANUKU** - 23660002160733 | **TIRUPATI - RC ROAD** - 23660002140411 23660002164825 | **VIJAYAWADA BRANCH** - 23660001092697 23660002136559 24660000239108 | **VISAKHAPATNAM** - 23660002074214 23660002142597 | **VIZIANAGARAM** - 23660002090493 23660002133714 23660002137007 23660002145452 24660000170076 24660000251944 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited

# సుంజ్వాన్ సైనిక స్థావరంపై ఉగ్ర దాడి

## జమ్మూలోని అతిపెద్ద ఆర్మీ బేస్ సీజ్

జమ్మూ: కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉగ్రదాడి తీవ్ర కలకలం రేపింది. జమ్మూలోని అతిపెద్ద ఆర్మీ స్థావరం వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది సుంజ్వాన్ ఆర్మీ బేస్ కు సీల్ వేసి.. యాంటీ- టెర్రర్ ఆపరేషన్ ప్రారంభించారు.సైనిక స్థావరం వద్ద హైఅలర్ట్ ప్రకటించారు. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ బృందాలు కూడా రంగంలోకి దిగి ఈ ఉగ్ర వ్యతిరేక ఆపరేషన్కు సహకరిస్తున్నాయి. ప్రస్తుతం అక్కడ కాల్పులు కొనసాగుతున్నట్లు రక్షణ రంగ వర్గాలు వెల్లడించాయి. ముష్కరుల కాల్పుల్లో సెంట్రీ డ్యూటీలో ఉన్న ఓ జవాను గాయపడినట్లు తెలిపాయి. ఉగ్రవాదుల కోసం భద్రతా సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ కొనసాగుతోంది.2018 ఫిబ్రవరిలో సుంజ్వాన్ మిలిటరీ క్యాంప్పై భారీ ఉగ్రదాడి జరిగింది. ఆ ఘటనలో ఆరుగురు జవాన్లు, ఓ పౌరుడు ప్రాణాలు కోల్పోయారు. దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులు భద్రతా దళాలు మట్టుబెట్టాయి.ఇదిలా ఉండగా.. మరో రెండు వారాల్లో జమ్మూకశ్మీర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబరు 18న తొలి విడత పోలింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికల వేళ ఉగ్రదాడులు జరిగే అవకాశముందని ఇప్పటికే నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. గతవారం కుప్వారా జిల్లాలోని నియంత్రణ రేఖ వెంబడి జరిపిన రెండు వేర్వేరు ఎన్కౌంటర్లలో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా సిబ్బంది మట్టుబెట్టారు.



# కులగణనతో జనానికి మేలు



● ఎన్నికల కోసం దుర్వినియోగం కారాదు ● జాతీయ స్థాయి సమన్వయ సమావేశాలలో ఆర్ఎస్ఎస్
● సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత అన్ని పక్షాలది

న్యూఢిల్లీ : దేశంలోని కులగణనకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతు తెలిపింది. అదే సమయంలో.. దీనిని ఎన్నికల అంశంగా వాడకూడదని హితవు పలికింది. ఆ సంస్థ మూడ్రోజులపాటు కేరళలోని పాలక్కడ్లో నిర్వహించిన జాతీయ స్థాయి సమన్వయ సమావేశాలు సోమవారం ముగిశాయి.
సంస్థ జాతీయ స్థాయి ప్రతినిధి సునీల్ అంబేకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు డేటా అవసరాల కోసం దీనిని చేపట్టవచ్చు. మన సమాజాంలో కులాల ప్రతిస్పందనలు చాలా సున్నితమైన అంశాలు. జాతీయ సమగ్రతకు అవి చాలా ముఖ్యం. అయినాకానీ.. కుల గణనలను ఎన్నికల ప్రచారాల కోసం వినియోగించకూడదు.
ఇటీవల కాలంలో కులగణన అంశం మరోసారి వార్తల్లోకి వచ్చింది. దీనిని పూర్తిగా సమాజహితానికే వాడతారని భావిస్తున్నాం. వీటిని నిర్వహించే క్రమంలో అన్నిపక్షాలు సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. ఇటీవల ఆరెస్సెస్ నేత శ్రీధర్ గడ్గ్ మాట్లాడుతూ కులగణన పనికిరాని కసరత్తు అని.. ఇది కేవలం సమాజ హితానికి ఏమాత్రం పనికిరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ వివరణ రావడం గమనార్హం. గతేడాది డిసెంబర్లో కూడా కులగణనపై సంస్థ తన వైఖరిని వెల్లడించింది.
ఇక కోల్కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాలలో రెసిడెంట్ డాక్టర్పై జరిగిన హత్యాచారం ఘటనపై కూడా ఆరెస్సెస్ స్పందించింది. అది పూర్తిగా దురదృష్టకర ఘటన. ప్రతి ఒక్కరూ దానిపై ఆందోళన చెందుతున్నారు. ఈ పరిణామాలను చూస్తే.. చట్టాలను పునః సమీక్షించి వాటిల్లో మార్పులు చేసి.. దర్యాప్తు, విచారణ వేగవంతం చేయాలి. అప్పుడే బాధితురాలికి న్యాయం జరుగుతుంది అని వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో దేశంలో మహిళపై నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. తాజాగా జరిగిన సమావేశంలో ప్రభుత్వాలు, చట్టాలు, ప్యానల్ యాక్షన్పై చర్చించినట్లు పేర్కొన్నారు.

## అందరికీ నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తాం

### మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహించటంతో ప్రకాష్ నగర్ లో పెద్ద ఎత్తున వరద వచ్చిందన్నారు. దీంతో రక్షణ చర్యలు చేపట్టాడానికి అటంకం ఏర్పడిందని, వాతావరణం అనుకూలించక రక్షణ చర్యలు లేట్ అవ్వటంతో బాధితులు అసహనం వ్యక్తం చేశారని అన్నారు. వాతావరణం అనుకూలించక తెలంగాణ హెలిప్యాడ్ రావటానికి ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన తెలిపారు. ఆంధ్ర హెలిప్యాడ్లో ప్యూయిల్ నింపుకొని వచ్చే వరకు ఆలస్యం అయిందని తెలిపారు. మున్నేరు బ్రిడ్జి వద్ద చిక్కుకున్న పది మంది సురక్షితంగా బయటపడ్డారు. డ్రోన్ల ద్వారా కావాల్సిన సామాగ్రిని బాధితులకు పంపించాం. ఖమ్మంలో పది ప్రాంతాల వరకు నీట మునిగాయి. ఎవ్వరికి ప్రాణ నష్టం జరగకుండా చూశాం.పాలేరు లోని వరద దాటికి ఒకరు మృతి చెందారు. ఇళ్ళు అన్ని రహదారులు అన్ని బురద మయం అయి తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కుంటున్నారు.సహయక చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న మునిసిపల్ సిబ్బంది ని అందరిని పిలిపించి మరమ్మతులు చేపిస్తామన్నారు. విద్యుత్ పునరద్దిస్తామని, ఎంత మంది ఉన్నా అందరికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.. సాయంత్రం ముఖ్యమంత్రి పొగ్రాం లోపే అందరికి సహయం అందిస్తామని, అని ప్రాంతాల్లో ప్రజలు కుదటపడే వరకు అన్ని స్వచ్ఛంద సేవలు ముందుకు రావాలని తుమ్మల పిలువు నిచ్చారు. ఎంత ఖర్చు అయిన సహయ సహకారలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వరద ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చిన మీడియా కు ప్రభుత్వం పరంగా కృాఎతజ్ఞతలు తెలిపారు. అధికారులతో సంప్రదించి కొన్ని ప్రాంతాలు సీఎం పర్యటించనున్నారు. ప్రస్తుత పరిష్కర దిశ ఆలోచనలు చేస్తున్నం.బాధితులకు ఎలాంటి ఉపశమనం ఇవ్వాలో ముఖ్యమంత్రి పర్యటన అనంతరం తెలువుతాం..జిల్లాలో అన్ని శాఖలను ఖమ్మం పిలుపిస్తున్నాం.ఆరోగ్య సమస్యలు రాకుండా హెల్త్ క్యాంపులు పెట్టిస్తాంఖమ్మం లో ఎన్ని ఇళ్ళు మునిగాయి ఎంటి అనేది సమాచారం తీసుకొని బాధితులకు సహయ సహకారాలు అందిస్తాం ముందుగా శానిటేజ్ వర్క్ చేపించి తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి అయిన తరువాత నష్టం పరిహారం చెప్తాం అని తెలియజేశారు.

# నిందితుడని.. ఇంటిని కూల్చేస్తారా?

## బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

డిల్లీ: ఈ మధ్య నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఇళ్లపైకి బుల్డోజర్లను పంపిస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. అక్రమ కట్టడాల అభియోగాల కింద వాటిని అధికారులు కూల్చేస్తున్నారు. దీంతో ఈ అంశం వివాదాస్పదంగా మారుతోంది. ఇలాంటి బుల్డోజర్ న్యాయాన్ని అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టు లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సోమవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వాల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. నిందితుల ఇళ్లను ఎలా కూల్చివేస్తారంటూ ప్రశ్నించింది.ఒక వ్యక్తి ఏదైనా కేసులో నిందితుడిగా ఉన్నంత మాత్రాన ఆ కారణంతో కూల్చివేతలను ఎలా చేపడతారు? ఒకవేళ ఆ వ్యక్తి దోషిగా తేలినా సరే.. చట్టం సూచించిన విధానాన్ని అనుసరించకుండా అతడి ఆస్తిని కూల్చివేయకూడదు అని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిస్తూ.. కేవలం నిందితుడిగా ఉన్నాడని ఏ వ్యక్తి స్థిరాస్తిని కూల్చివేయట్లేదు. అది అక్రమకట్టడం అయితేనే చర్యలు తీసుకుంటున్నాం అని కోర్టుకు విన్నవించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజా రవాణా, రహదారులకు అడ్డంకిగా మారే అక్రమ కట్టడాలను మేం రక్షించడం లేదు. అయితే, ఈ కూల్చివేతలకు సంబంధించి పాన్-ఇండియా బేసిస్లో మార్గదర్శకాలను రూపొందించాల్సి ఉంది.



దీనిపై ఇరు పక్షాలు తమ సూచనలు తెలియజేయొచ్చు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం అని న్యాయస్థానం స్పష్టం చేసింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను సెప్టెంబరు 17వ తేదీకి వాయిదా వేసింది.

## ఆసుపత్రుల్లో భద్రత కట్టుదిట్టం

● ప్రతి ఆసుపత్రిలో సెక్యూరిటీ హౌజ్ను ఏర్పాటు చేయాలి
● ఆసుపత్రులు.. కాలేజీల్లో సెక్యూరిటీ బలోపేతంపై
మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో, మెడికల్ కాలేజ్లలో సెక్యూరిటీ బలోపేతంపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2008 సంవత్సరంలో రూపొందించిన యాక్ట్ 11పై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసి ఆస్పత్రి సిబ్బందికి ముఖ్యంగా మహిళా డాక్టర్లు, మహిళ నర్సింగ్ ఆఫీసర్లు , సిబ్బందికి రక్షణగా షీ టీంలతో రాత్రి సమయాలలో పెట్రోలింగ్ చేసేలా నిబంధనలు రూపొందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని టీచింగ్ ఆస్పత్రులలో అవుట్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించడానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రులలో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలన్నారు. రాష్ట్రంలో 10 టీచింగ్ ఆస్పత్రుల్లో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించామన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ రెగ్యులేషన్స్ యాక్ట్ 2015 ప్రకారం గుర్తింపు పొంది ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని స్థాయిల స్థాయి నుండి అన్ని ఏరియా హాస్పిటల్ల వరకు ఆస్పత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయాలన్నారు. భద్రతపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలన్నారు. ఆస్పత్రి వైద్య శాఖ అధికారులు, స్థానిక పోలీసులు సమన్వయం చేసుకొని భద్రతను బలోపేతం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రులలో మహిళ డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది భద్రతపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలపై హాస్పిటల్ సేఫ్టీ కమిటీని నియమించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనల మేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో హాస్పిటల్స్ సేఫ్టీ కమిటీ భద్రతాపరమైన నియమాలను రూపొందించాలని మంత్రి సూచించారు. ఈ నెల సెప్టెంబర్ 14వ తేదీ లోపు రిపోర్టు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే, ఆస్పత్రి వైద్యులు నర్సులు భద్రతలో భాగంగా నమోదైన కేసులను యాక్ట్ 11 ఆఫ్ 2008 ప్రకారం రిజిస్టర్ చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.ఉమ్మడి 10 జిల్లాల ప్రతిపాదికన ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి కేసుల విచారణ వేగవంతం అయ్యేలా కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. హోం శాఖ, వైద్య ఆరోగ్యశాఖ విడివిడిగా సంయుక్తంగా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి ఆసుపత్రిలో సెక్యూరిటీ హౌజ్ను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అదనపు డైరెక్టర్ జనరల్ అనిల్ కుమార్, రాష్ట్ర ప్రజారోగ్యం , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, ఎస్పీఎఫ్ అధికారి త్రినాథ్ పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజలను

# పూర్తిగా ఆదుకుంటాం

● చనిపోయిన కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ● పశువులు చనిపోతే యజమానికి 50 వేల రూపాయలు ● ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో కూలిన ఇళ్ల నిర్మాణం ● వరదలలో తక్షణ సహాయక చర్యలకు జిల్లాకు 5 కోట్లు ఇచ్చాం ● వరదల కారణంగా తెలంగాణకు 50 వేల కోట్లు నష్టం ● సూర్యాపేట సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో : భారీ వర్షాలు, వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం,అనంతర పరిస్థితులపై సోమవారం అయన సూర్యాపేట జిల్లా, కోదాడ నియోజకవర్గం పరిధిలోని మోతె మండలం నామవరం వద్ద మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగంతో సమీక్షించారు.
గత నెల 30, 31 ,ఈ నెల 1న అకాల వర్షాల కారణంగా సూర్యాపేట జిల్లాలో 30 సెంటీమీటర్ల పైగా వర్షం కురిసి పెద్ద ఎత్తున పంట, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగాయని, ఇది బాధాకరమని అన్నారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే పశువులు చనిపోతే యజమానికి 50 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించామని, మేకలు, గొర్రెలు చనిపోతే 5000 రూపాయలను ఆ యజమానులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు 10000 చొప్పున ఇవ్వాలని నిర్ణయించామని, ఇండ్లు కూలిన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పూర్తి నష్ట పరిహారం ఇస్తామని, అలాగే అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు సైతం నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల లో తక్షణ సహాయక చర్యలకు గాను సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు 5 కోట్ల రూపాయలు ముందే మంజూరు చేసి సిద్ధంగా ఉంచడం జరిగిందని, జిల్లా కలెక్టర్ నిర్ణయం మేరకు ఆ నిధులను సహాయక చర్యలకు వినియోగించవచ్చని తెలిపారు. స్థానిక విపత్కర పరిస్థితులను బట్టి పాఠశాలలకు సెలవులు ప్రకటించే అధికారం జిల్లా కలెక్టర్లకే ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. అధికారులు సమర్పించిన నివేదికల ఆధారంగా సూర్యాపేట జిల్లాలో 21 చెరువులు తెగిపోయాయని, 15 గ్రామాలనుండి 420 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, 20,000 ఎకరాలలో పంట నీట మునిగిందని, 7 పశువులు చనిపోగా, 7 పక్కా ఇండ్లు, 33 కచ్చా ఇండ్లు కూలిపోయాయని, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి సైతం వర్షాలకు దెబ్బతినగా దానిని పునరుద్ధరించే చర్యలు చేపడతామని, తుంగతుర్తిలో సైతం పశువులు చనిపోయాయని ,చెక్ డ్యాములు తెగిపోయాయని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రజలను సంపూర్ణంగా ఆదుకొని వారికి విశ్వాసం కల్పించాలన్న ఉద్దేశంతో జిల్లాలలో సమీక్షకు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయడమే కాకుండా, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజలకు సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయిలో చీఫ్ సెక్రటరీ, డిజి పి ,ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఏ విధంగా సహాయం చేయాలో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ అంతరాయం కలిగినట్లయితే తక్షణమే పునరుద్దిస్తున్నామని ,అలాగే వరదల వల్ల, వర్షాల వల్ల దెబ్బతిన్న జిల్లాలలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పునరావాస కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆదుకుంటున్నామని తెలిపారు. భారీ వర్షాలు ,వరదలలో ప్రజలకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందచేస్తున్న జిల్లా యంత్రంగాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల దృష్ట్యా రాష్ట్రానికి ప్రత్యేకించి సూర్యాపేట హుజూర్నగర్ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని సహకారం అందించాలని ప్రధానమంత్రిని, హోంశాఖ మంత్రిని ,అలాగే రాహుల్ గాంధీని సైతం కోరామని, వారు సంపూర్ణ సహకారం అందించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. విపత్కర పరిస్థితులలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు ప్రజలకు అండగా నిలబడాలని ఆయన పిలువునిచ్చారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వరదల వల్ల నష్టపోయిన ప్రజల సహాయార్థం సీఎం సహాయ నిధికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు రావడం పట్ల ఆయన అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు, ఇతరులు ఎవరైనా సీఎం సహాయనిధికి విరాళాలు అందిస్తే ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతిపక్షాలు సైతం రాజకీయాలకతీతంగా ప్రస్తుత తరుణంలో ప్రజలకు అండగా నిలబడి ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు తాను గడచిన మూడు రోజులుగా కమాండ్ కంట్రోల్ రూమ్ లోనే ఉండి ప్రజలను ఆదుకునేందుకు కృాఎషి చేస్తున్నామని తెలిపారు. వరదలు, విపత్తులు సంభవించిన సమయంలో ఎన్డీఆర్ఎఫ్ కోసం కేంద్రం వైపు చూడాల్సి వస్తుందని, దీనిని అధిగమించేందుకుగాను, రాష్ట్రంలోనే స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సును ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ లో ఎనిమిది బృందాలు ఉంటాయని, ఒక్కో బృందంలో వందమంది చొప్పున స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి అలాంటి వ్యవస్థ ను ఏర్పాటు చేయనున్నామని, ఈ బృందాలను స్పెషల్ బెటాలియన్లు ఉన్నచోట ఉంచి ఎక్కడైనా విపత్తులు సంభవిస్తే అక్కడ ఆదుకునేందుకు వీటిని పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో తలెత్తిన వరదలు, భారీ వర్షాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రిని కోరినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే భారీ వర్షాలు వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమికంగా 5000 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు అంచనాకు రావడం జరిగిందని ,అందువల్ల వెంటనే 5000 కోట్ల రూపాయలు నష్టపరిహారం మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని ,పూర్తిస్థాయి నివేదిక అందిన తర్వాత కేంద్ర ప్రభుత్వనికి నివేదిక పంపిస్తామని తెలిపారు.తక్షణమే కనీసం రెండువేల కోట్ల అయినా విడుదల చేయించే విధంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజీయ్‌లు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ,అంతేకాక అధికారులను సైతం పూర్తిస్థాయిలో అండగా ఉంటారని ముఖ్యమంత్రి తెలిపారు. భారీ వర్షాలు ,వరదల నుండి ప్రజలు కోలుకునేందుకు అధికారులు ఇంకా బాగా బాధ్యతగా పనిచేయాలని, ప్రజలలోనే ఉండాలని, ప్రజలను ఆదుకోవాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ప్రజాప్రతినిధులతో పాటు, యావత్తు యంత్రాంగం ప్రజలకు వరద సహాయక చర్యలను చేపట్టి రుజువు చేసిందని తెలిపారు. అధికారులు అద్భుతంగా పనిచేస్తూ ముందుకెళుతున్నారని చెప్పారు. సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల జరిగిన నష్టాన్ని ఆయన ముఖ్యమంత్రి కి వివరించారు. అంతేకాక చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, నీట మునిగిన పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని, గృహాలు కోల్పోయిన వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు ,వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులతోపాటు, ఇండ్లు కోల్పోయిన వారు ,ఇతరులకు అండగా ఉంటామని, ప్రజలు ధైర్యంగా ఉండాలని కోరారు.అధికారుల నివేదిక ప్రకారం సూర్యాపేట జిల్లాలో 11 రోడ్లు తెగిపోయాయని వాటన్నిటికి మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించాలని ఆదేశించడం జరిగిందని, ప్రాథమిక నివేదిక ప్రకారం ఆర్ అండ్ బి రహదారుల మరమ్మతుకు 23 కోట్ల రూపాయలు అవసరమవుతాయని, వర్షాలు తగ్గిన వెంటనే రహదారుల రిపేర్లను చేపడతామని చెప్పారు. తమ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేయడం జరిగిందని, వరదలు వలన పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇస్తామని తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులతో పాటు ,పంచాయతీ రోడ్లను పునరుద్ధరిస్తామని ,అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పేదలకు, రైతులకు అండగా నిలబడాలని ,ఇందుకు ఎవరు సెలవు పై వెళ్లకుండా 24 గంటలు పని చేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాలలో గడచిన మూడు రోజుల కురిసిన భారీ వర్షాల వర్షపాతం వివరాలను, నష్టాన్ని తెలియజేశారు. ప్రాణ నష్టం తగ్గించేందుకుగాను, ప్రతి గ్రామంలో ముందే బృందాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని, అందువల్ల ఎక్కువగా ప్రాణ నష్టం జరగలేదని, ఇంకా 5 పునరావాస క్యాంపులను నిర్వహిస్తున్నామని, రహదారులు తెగిపోయి రవాణాకు ఇబ్బంది ఏర్పడిన చోట, విద్యుత్తు, తాగునీరు వంటి ఇబ్బందులు కలిగిన చోట పునరుద్ధరణ చర్యలను చేపట్టడం జరిగిందని ,ఆయా శాఖల వారిగా పూర్తి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడించారు . కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి మాట్లాడుతూ జిల్లాలో కురిసిన వర్షాల వల్ల కోదాడ, ఇతర ప్రాంతాలలో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి దుకాణాలు, ఇండ్లు మునిగిపోయాయని, వర్షాల కారణంగా పడిపోయిన ఇండ్లు కోల్పోయిన వారికి సహకారం అందించాలని, అదేవిధంగా చిన్న చిన్న వ్యాపారులకు వ్యాపారం చేసుకునేందుకు సహాయం అందించాలని, వారికి ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని, కోదాడ మున్సిపాలిటీలో ఎలాంటి నిధులు లేనందున దెబ్బతిన్న రోడ్లు ఇతర మరమ్మతులు చేపట్టేందుకు మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 670 చెరువులు తెగిపోయాయని, తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలని, అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ తదితరులు ఉన్నారు.

## వర్షాలతో నష్టపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి

# అండగా ఉంటాం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం జరిగిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కమాండ్ కంట్రోల్ సెంటర్లో మీడియాతో మాట్లాడుతూ.. వర్షాలకు నష్టపోయిన రైతులు జిల్లాలపై అధికారులతో రివ్యూ చేశామని ఆయన తెలిపారు. తెలంగాణలో 8 జిల్లాలకు తీవ్రమైన ప్రభావం పడిందని, ఇరిగేషన్ అధికారులతో పోలీస్ శాఖతో జిహెచ్ఎంసి సిబ్బందితో సమావేశం నిర్వహించామన్నారు. వర్షాలతో ప్రాణాలు కోల్పోయిన వారికి సహాయం చేయాలని నిర్ణయించామని, నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు శ్రీధర్ బాబు. అత్యవసర పరిధిలో తప్ప బయటకి ఎవరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులందరూ కూడా ఫీల్డ్ లో ఉండి పరిస్థితులను సమీక్షించాలన్నారు శ్రీధర్ బాబు. విద్యుత్తు, రహదారులు, రోడ్డు నిర్మాణాలను వెంటనే పునర్ధించాలని కోరామని, రాష్ట్రస్థాయిలో డిజాస్టర్ బృందాన్ని ఏర్పాటు చేయాలనీ నిర్ణయించామని ఆయన తెలిపారు.అంతేకాకుండా..పది బృందాలను అత్యవసర పరిస్థితుల్లో వాడుకోవాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నాడు.. వర్షాలతో నష్టపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటాం.. ప్రతి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మాట్లాడారు.. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు.. విపత్కర పరిస్థితులను రాజకీయం చేయడం సరైనది కాదు. ఖమ్మంలో తీవ్ర ప్రభావం ఉండడం వలన మంత్రి తుమ్మల డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అక్కడే ఉన్నారు.. ఇలాంటి సమయంలో టిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేయడం సరికాదు. హరీష్ రావు, కేటీఆర్ బుద్ధి ఇప్పటికైనా మార్చుకోవాలి.
ప్రభుత్వ యంత్రాంగం తో పాటు ప్రతిపక్ష నేతలు కూడా పాల్గొనాలి.. హరీష్ రావు కేటీఆర్ ముందుకు రండి ప్రజలపై అభిమానం ప్రేమ ఉంటే అధికారులతో కలిసి సహాయం అందించండి. ప్రధాని నరేంద్ర మోడీని కూడా రాష్ట్రంలో పర్యటించాలని ముఖ్యమంత్రి కోరాడు. వర్షాలతో నష్టపోయిన రైతులను ఇల్లు కోల్పోయిన వారికి కలెక్టర్లు అంచనా వేసి రివ్యూ ఇవ్వాలి కోరాం.. వర్షాలతో ఇప్పటివరకు 16 మంది చనిపోయినట్టు రిపోర్టు వచ్చింది. అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# మిస్ యూ డాడ్

● వైఎస్ఆర్‌కు మాజీ సిఎం జగన్ నివాళులు ● విజయమ్మ షర్మిలలు, సైతం నివాళి ● వైఎస్ఆర్ ఘాట్ వద్ద భారీగా వైసిపి నేతలు కార్యకర్తలు

పులివెందుల : మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పులివెందులలోని ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాటు వద్ద నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో వైఎస్ఆర్ వైఫ్ విజయమ్మ, తనయుడు, మాజీ సీఎం జగన్, వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్దకు వచ్చి నివాళులు అర్పించారు. ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని మహానేతను స్మరించుకున్నారు. రాయలసీమకు చెందిన వైఎస్ఆర్ బంధువులు, వైసీపీ ముఖ్యనేతలు హాజరయ్యారు. అలాగే కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పాలనను గుర్తు చేసుకున్నారు. ఘాట్ వద్ద జగన్.. తన తండ్రికి నివాళులు అర్పిస్తున్న ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. మిస్ యు డాడ్ అంటూ చిన్న క్యాప్షన్ ఇచ్చేశారు. అనంతరం పులివెందులలో తన నివాసం వద్ద ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. మధ్యాహ్నం పులివెందుల నుంచి రోడ్ మార్గంలో తాడేపల్లికి చేరుకోనున్నారు మాజీ సీఎం జగన్. మంగళవారం ఆయన విదేశాలకు వెళ్లనున్నారు.

మరోవైపు ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కూడా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచే నేతగా వైఎస్సార్ లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదన్నారు. భౌతికంగా వైఎస్ఆర్ మన మధ్య లేకపోయినా, ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉన్నారని, నాన్న ఆశయాలే తనను చేయి పట్టి నడిపిస్తున్నాయని వెల్లడించారామె.



## ప్రకాశం బ్యారేజీని సందర్శించిన
# మంత్రి నిమ్మల రామానాయుడు, కన్నయ్యనాయుడు



అమరావతి : ఆంధ్రప్రదేశ్లో కురుస్తోన్న భారీవర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల వాగులు వంకలు పొంగిపొర్లటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాగులు, వంకలు ఏకమై రహదారులను ముంచేయడంతో విజయవాడలో రవాణా వ్యవస్థ స్తంభించింది. ఎటూ వెళ్లలేని దుస్థితిలో ప్రయాణికులు బస్టాండ్, రైల్వేస్టేషన్లో పడిగావులు కాశారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో భారీగా రైళ్లను రద్దు చేశారు. రాయనపాడు స్టేషన్ను వరద ముంచెత్తింది. పలు రైళ్లను నిలిపేసి బస్సులు, ట్రాక్టర్లతో ప్రయాణికుల తరలిస్తున్నారు. ప్రయాణికులతో బెజవాడ బస్టాండ్ కిక్కిరిసిపోయింది. విజయవాడ నుంచి పిడుగురాళ్ల మీదుగా హైదరాబాద్కు సర్వీసుల ఏర్పాటు చేశారు.

బెజవాడకు వచ్చిన జల ప్రళయంతో దూరప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను ముంపు నుంచి తప్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. విజయవాడలో వరదలో చిక్కుకున్న బాధితులను అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా బోటులో వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా కల్పించారు. సింగ్నగర్, కృష్ణలంకలో పర్యటించి వరద బాధితుల కష్టాలను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ అధైర్య పడొద్దని వారికి సూచించారు. వరద ఉద్ధృతి నేపథ్యంలో ప్రకాశం బ్యారేజ్పై పోలీసులు వాహనాల రాకపోకలను నిలిపేశారు. మరోవైపు బ్యారేజ్ గేట్లకు బోట్లు అడ్డుపడ్డాయి. ప్రజలు, వాహనాలతో అక్కడ రద్దీ వాతావరణం ఏర్పడింది. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతికి కొట్టుకొని వచ్చిన నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డుపడ్డాయి. గేట్ల నుంచి విడుదల చేస్తున్న నీటికి అడ్డుగా మారడంతో నీరంతా నిలిచిపోయింది. ఈ నాలుగు బోట్లు తగలడంతో బ్యారేజీలో ఓ పిల్లర్ పాక్షికంగా దెబ్బతింది. నదిలో ఉన్న బోట్లను తీసే సాధ్యాసాధ్యాలపై, అలాగే బ్యారేజీ పటిష్టత గురించి తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జలవనరులశాఖ సలహాదారు కన్నయనాయుడుని ప్రకాశం బ్యారేజీ దగ్గరకు తీసుకువస్తున్నారు.

ఆయన ఇరుక్కుపోయిన బోట్లు, బ్యారేజి పటిష్టతను పరిశీలిస్తారు. కన్నయనాయుడు సలహా మేరకు బోట్లు తీసే విషయంలో ప్రభుత్వం ముందుకు వెళ్లే అవకాశం ఉంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి విడుదలతో పలు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. యనమలకుదురు సమీపంలో రక్షణగోడకు సమాంతరంగా వరద ప్రవహిస్తోంది. రక్షణగోడకు పైబడి నీరు ప్రవహిస్తే పలు కాలనీలు నీట మునిగే ప్రమాదం ఉంది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. పెనమలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పర్యటించి వరద పరిస్థితిని పరిశీలించారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతికి కొట్టుకొని వచ్చిన నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డుపడ్డాయి. గేట్ల నుంచి విడుదల చేస్తున్న నీటికి అడ్డుగా మారడంతో నీరంతా నిలిచిపోయింది. ఈ నాలుగు బోట్లు తగలడంతో బ్యారేజీలో ఓ పిల్లర్ పాక్షికంగా దెబ్బతింది. నదిలో ఉన్న బోట్లను తీసే సాధ్యాసాధ్యాలపై, అలాగే బ్యారేజీ పటిష్టత గురించి తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జలవనరులశాఖ సలహాదారు కన్నయనాయుడుని ప్రకాశం బ్యారేజీ దగ్గరకు తీసుకువస్తున్నారు. సుమారు 8 గంటల సమయంలో ఇరుక్కుపోయిన బోట్లు, బ్యారేజి పటిష్టతను పరిశీలిస్తారు. కన్నయనాయుడు సలహా మేరకు బోట్లు తీసే విషయంలో ప్రభుత్వం ముందుకు వెళ్లే అవకాశం ఉంది.

# మోకాళ్లలోతు బురద నీళ్లలో జగన్

● వరద ప్రాంతాలలో వైసిపి నేతలతో పర్యటన ● రిటైనింగ్ వాల్, ముంపు ప్రాంతాల్లో పర్యటన ● బాధితులకు మాజీ సిఎం పరామర్శలు



విజయవాడ : విజయవాడలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ వరద బాధితులను పరామర్శించారు. జగన్తో స్థానికులు తమ బాధల్ని చెప్పుకున్నారు. మూడు రోజుల నుంచి ఇదే పరిస్థితి ఉందని.. వరద నీరు తగ్గడం లేదని బాధితులు జగన్ తో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సాయం గురించి కూడా జగన్ మోహన్ రెడ్డి ఆరా తీశారు. బాధితులకు అందుతున్న సహాయక చర్యలు, తక్షణ సాయం కింద ఆహారం, నీరు గురించి ఆరా తీశారు. విజయవాడలో సింగ్ నగర్లో వైఎస్ జగన్ పర్యటించగా.. తమ బాధని జగన్ తో బాధితులు చెప్పుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్ని పరిశీలిస్తూ జగన్ ముందుకు సాగారు. అంతకుముందు విజయవాడ కృష్ణలంక ఏరియాలో రిటైనింగ్ వాల్ దగ్గర కృష్ణా నది ప్రవాహాన్ని జగన్ పరిశీలించారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే ఈ రిటైనింగ్ వాల్ కట్టించారు. పులివెందుల పర్యటనలో ఉన్న జగన్.. ఉదయమే ఆ పర్యటన ముగించుకుని విజయవాడ చేరుకున్నారు. వెంటనే వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లారు.



# విజయవాడలో 14 మెడికల్ రిలీఫ్ క్యాంపులు

● అత్యవసర మందుల కిట్లు పంపిణీ ● వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు

విజయవాడ బ్యూరో ప్రతినిధి : భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపునకు గురైన విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో దాదాపు 75వేల అత్యవసర మందుల కిట్ల పంపిణీకి వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు తెలిపారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఫుడ్ ప్యాకెట్లతో పాటు కొన్ని అత్యవసర మెడికల్ కిట్లను హెలికాప్టర్ ద్వారా అధికారులు పంపించారన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన 14 మెడికల్ రిలీఫ్ క్యాంపులకు అత్యవసర మందుల కిట్లను అధికారులు చేరవేశారన్నారు. మరికొన్ని కిట్లను 10 మొబైల్ మెడికల్ వాహనాల ద్వారా చేరవేశారన్నారు. ఏపీఎంఎస్, ఐడీసీ నుంచి 50వేల కిట్లు, డ్రగ్ కంట్రోల్ విభాగం నుంచి 25 వేల కిట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఆరు రకాల మందులతో పాటు ఎలా వాడాలన్న వివరాలతో కరపత్రాల పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కృష్ణబాబు తెలిపారు. 24 గంటల వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, సిబ్బందిని నియమించినట్లు వివరించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, వికలాంగుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. 10 వేల అత్యవసర మెడికల్ కిట్లను హెలికాప్టర్ ద్వారా బాధితులకు అందించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. బోట్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లతో పాటు బాధితులకు అత్యవసర మందుల కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆరోగ్య సమస్యల విషయంలో బాధితులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని, రేయింబవళ్లూ సేవలందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలిచ్చామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, సలహాల్ని బాధితులు పాటించాలని కృష్ణబాబు కోరారు. సమస్యాత్మక పరిస్థితులు ఎదురైన ప్రతీ ఒక్కరు హెల్ప్లైన్ను సంప్రదించాలని తెలిపారు.

మరోవైపు డ్రోన్లతో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకున్న వారికి వీటి ద్వారా ఆహారం, ఔషధాలు, తాగునీరు వంటివి అందించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. బోట్లు, హెలికాప్టర్లు సైతం వెళ్లలేని ఇరుకు ప్రాంతాల్లో ఆహార సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాల్లో భాగంగా ఈ డ్రోన్ల వినియోగంపై దృష్టి పెట్టింది. ఇందుకోసం ఇప్పటికే అందుబాటులో ఉన్న మూడు డ్రోన్లతో విజయవాడ కలెక్టరేట్ వేదికగా ట్రయల్ రన్ నిర్వహించింది. ఓ మినీ హెలికాప్టర్లా ఉండే ఈ డ్రోన్లు ఎంత బరువును మోయగలవు? ఏయే ప్రదేశాల వరకు వెళ్లగలవు? మార్గంలో ఎక్కడైనా చెట్లు, స్తంభాలు వంటివి వస్తే ఎలా తప్పించుకొని వెళ్లి రాగలవు? తదితర అంశాలను పరిశీలించారు.

# తెలుగు రాష్ట్రాలకు వెంకయ్య విరాళం

● ఏపీ, తెలంగాణలో వరద పరిస్థితులు కలచివేశాయన్న మాజీ ఉపరాష్ట్రపతి



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులు తనను తీవ్రంగా కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులను వివరించినట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో ఇప్పటికే మాట్లాడినట్లు ప్రధాని తనతో అన్నారని, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు తెలిపారు. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి చెరో రూ.5లక్షల చొప్పున విరాళాన్ని ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె విడివిడిగా చెరో రూ.2.5లక్షల చొప్పున అందజేశారని ఆయన వెల్లడించారు.

# అమరావతిపై ఫేక్ న్యూస్ నమ్మొద్దు

● అంతా పేటీఎం బృందాలు, పెయిడ్ ఛానళ్ల దుష్ప్రచారం ● 11.5లక్షల క్యూసెక్కుల నీరు పోటెత్తినా అమరావతి చెక్కు చెదరలేదు ● అమరావతిపై విషం చిమ్మడం వైఎస్సార్సీపీకి మొదట్నుంచీ అలవాటే ● విపక్షంపై మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం



అమరావతి : అమరావతి ముంపు ప్రాంతమనే జగన్ కలను సాకారం చేసేందుకు కొందరు కృషి చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. రాజధాని అమరావతికి ఎలాంటి ప్రమాదమూ లేదని స్పష్టం చేశారు. కొన్ని పేటీఎం బృందాలు, పెయిడ్ ఛానళ్లు తీవ్ర దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 11.5 లక్షల క్యూసెక్కులు పోటెత్తినా అమరావతి చెక్కుచెదరలేదని మంత్రి వివరించారు. అమరావతిపై విషం చిమ్మడం వైఎస్సార్సీపీకి మొదట్నుంచీ అలవాటేనని ఇలాంటి ఫేక్ న్యూస్ ఎవరూ నమ్మవద్దని మంత్రి నిమ్మల సూచించారు. కృష్ణా కరకట్టపై మంతెన ఆశ్రమం వద్ద షట్టర్కు ఐదేళ్లుగా గ్రీజ్ పెట్టలేదన్నారు. ప్రకాశం బ్యారేజ్కు 4 బోట్లు కొట్టుకురావటం వెనుక వైఎస్సార్సీపీ కుట్ర ఉండొచ్చని మంత్రి చెప్పారు. వైఎస్సార్సీపీ నేతలు అంత దుర్మార్గం చేయగల ఘనులేనని విమర్శించారు. బ్యారేజ్ వద్దకు గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు వస్తున్నారని తెలిపారు. రాత్రికి ప్రకాశం బ్యారేజ్ వద్ద మరమ్మతు పనులు చేస్తారన్నారు. బుడమేరుకు పడిన 3 గండ్లను ఈ రాత్రికి పూడ్చే ప్రయత్నం చేస్తామన్నారు. విజయవాడ నగరంలోకి భారీ వరద వచ్చేందుకు గత ప్రభుత్వ తప్పులు, పాపాల ఫలితమేనని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. నీటి ప్రాజెక్టులపై గత ప్రభుత్వం చేసిన తీవ్ర నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ఎప్పుడూ లేని విధంగా వరద వచ్చిందన్నారు. బుడమేరు వరదను కృష్ణాకు మళ్లించే పథకాన్ని గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించి మెజారిటీ పనులు పూర్తి చేశామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం బుడమేరు మళ్లింపు పథకాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. పనులు పూర్తికాకపోవడం వల్లే 35 వేల క్యూసెక్కుల వరద వెళ్లేందుకు వీలులేక గండ్లు పడి బెజవాడను ముంచేసిందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో బుడమేరు కాలువకు పడిన గండ్లను తాత్కాలికంగా పూడ్చేందుకు పనులు చేపట్టామన్నారు. భవిష్యత్తులో గండ్లు పడకుండా కట్ట పటిష్టంగా ఉండేలా పనులు చేస్తామన్నారు. బ్యారేజీ దిగువన రిటైనింగ్ వాల్ పొడిగించి నిర్మించే అంశాన్ని సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కృష్ణా నదికి ఎంత వరద వచ్చినా తట్టుకునేలా కరకట్టను పటిష్టం చేస్తున్నామన్నారు. కరకట్టపై 4 లైన్ల రహదారి నిర్మించి పటిష్టం చేసే పనులు ముమ్మరం చేస్తామన్నారు.

# వరద బాధితులకు దివీస్ చేయూత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో విజయవాడలో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కాలనీలు వరద ముంపునకు గురయ్యాయి. ఈ పరిస్థితులలో అనేక కాలనీలలో ప్రజలు, పిల్లలు, వృద్ధులు భోజన సౌకర్యం లేక అల్లాడిపోతున్నారు.. ఈ తరుణంలో దివీస్ యాజమాన్యం వెంటనే స్పందించి ప్రతి రోజూ 1,70,000 మందికి పైగా ప్రజలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సాయంత్రం భోజనాలను హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్, ఏ.పీ, అక్షయ పాత్ర అనుబంధ సంస్థతో కలిసి అందించే ఏర్పాట్లు చేసింది. సోమవారం నుండి ప్రభుత్వం సూచించిన ప్రాంతాలలో అవసరమైన ప్రజలకు స్వయంగా అందజేస్తున్నామని దివీస్ సంస్థ ఎం.డి. తెలియజేసారు.

# ఏపీ వరదలకు అశ్వినీ దత్ ఆర్థిక సాయం

● సీఎం రిలీఫ్ ఫండ్‌కు భారీ విరాళం ఇచ్చిన వైజయంతీ మూవీస్




అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ పరిస్థితి ఏమాత్రం బాలేదు. ఒకపక్క భారీ వర్షాలతో జనజీవనం స్తంభిచిపోయింది. మరోపక్క భారీ వరదలు ఏపీలోని చాలా ప్రాంతాలు నీట మునిగిపో యాయి. ఈ క్రమంలో వైజయంతి మూవీస్ సంస్థ కీలక ప్రకటన చేసింది. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి 25,00,000/- విరాళంగా అందజేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము అంటూ ప్రకటించింది. ఈ రాష్ట్రం మాకు చాలా ఇచ్చింది, ఈ చాలెంజింగ్ టైంలో తిరిగి ఇవ్వడం మా బాధ్యత అని మేము భావిస్తున్నాము. ఈ పని చేస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాలు పట్ల ప్రేమ, గౌరవం ఉందని మేము చెప్పాలనుకుంటున్నాము. ఒకరికొకరు మద్దతుగా ఐక్యంగా నిలబడతామని ఈ సందర్భంగా పేర్కొంది. కల్కి సినిమాలోని రేపటి కోసం అంటూ వాడే డైలాగ్ ఇక్కడ కూడా వాడడం గమనార్హం. ఇక ఏపీలో వరదలకు ఇప్పటి వరకు 15 మంది మృతి చెందారు. ముగ్గురు గల్లంతు కాగా 20 జిల్లాల్లో భారీగా పంట నష్టం ఏర్పడింది. 3,79,115 ఎకరాల్లో వ్యవసాయ పంట నష్టం జరగ్గా 34 వేల ఎకరాల్లో ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. ఇక 1067.57 కిలో మీటర్లు మేర రోడ్లు దెబ్బతిన్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. భారీ వర్షాలు, వరదలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర నష్టాన్నే మిగిల్చాయి.. ఇంకా వర్షం ముప్పు పొంచిఉండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతూనే ఉంది.. అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన ప్రాణ నష్టం.. పంట నష్టం.. ఇతర విషయాలపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఓ ప్రకటన విడుదల చేసింది.. రాష్ట్రంలో ఇంతవరకు వర్షాలు, వరదల కారణంగా 19 మంది మృతిచెందారు.. ఇద్దరు గల్లంతు అయినట్టు పేర్కొంది.. ఇక, 136 పశువులు, 59,700 కోళ్లు మరణించాయని.. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6 వేల పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగిందని వెల్లడించింది.

## ఈ వారంలోనే
# మరో అల్పపీడనం

● పలు జిల్లాలకు భారీ వర్షసూచన



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో గడిచిన నాలుగు రోజుల్లో కురిసిన భారీ వర్షాలు ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. తెలంగాణలో గోదావరి, ఆంధ్రాలో కృష్ణానదులు వరదనీటితో ఉరకలు వేస్తున్నాయి. భారీ వర్షాలకు ఇరు రాష్ట్రాల మధ్యనున్న హైవేలు, రోడ్లు దెబ్బతినడంతో వందల సంఖ్యలో బస్సు రద్దయ్యాయి. రైల్వే ట్రాక్ లు ధ్వంసం అవ్వగా.. 400 కుపైగా రైళ్లను రద్దుచేసింది దక్షిణమధ్య రైల్వే. హైదరాబాద్ తో పాటు ఖమ్మం, నిజామాబాద్, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలు ముంపుకు గురయ్యాయి. ఇటు ఏపీలో ఎన్టీఆర్ జిల్లా వరదకు గురైంది. ఇప్పటికీ కృష్ణానదికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో.. ప్రకాశం బ్యారేజీ వద్ద అధికారులు 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నీటి ప్రవాహానికి లంగర్ వేసిన బోట్లు బ్యారేజీ లోని 69వ పిల్లర్ వద్దకు కొట్టుకురావడంతో అది పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. 70 గేట్లను ఎత్తి 11 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని సముద్రంలోకి విడుదల చేశారు.

నాలుగు రోజులుగా భారీ వర్షాలకు కారణమైన వాయుగుండం బలహీన పడి.. ప్రస్తుతం తెలంగాణ మీదుగా మహారాష్ట్ర వైపు పయనిస్తోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో మరో 24 గంటల్లో మోస్తరు వర్షాలు, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, తీరం వెంబడి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులు ఎట్టిపరిస్థితుల్లోనూ వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. వచ్చే రెండు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం పొడిగానే ఉంటుందని తెలిపారు వాతావరణ శాఖ అధికారులు. రానున్న 72 గంటల్లో పశ్చిమ వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, దీని ప్రభావంతో సెప్టెంబర్ నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల్లో, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. అయితే పశ్చిమ పసిఫిక్ లో ఏర్పడిన తుపాను ప్రభావం దీనిపై ఉండొచ్చని చెబుతున్నారు. అదే జరిగితే అల్పపీడనం వాయుగుండంగా మారవచ్చని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# ఏపీలో 19 మంది మృతి.. ఇద్దరు గల్లంతు

అమరావతి : భారీ వర్షాలు, వరదలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర నష్టాన్నే మిగిల్చాయి.. ఇంకా వర్షం ముప్పు పొంచిఉండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతూనే ఉంది.. అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన ప్రాణ నష్టం.. పంట నష్టం.. ఇతర విషయాలపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఓ ప్రకటన విడుదల చేసింది.. రాష్ట్రంలో ఇంతవరకు వర్షాలు, వరదల కారణంగా 19 మంది మృతిచెందారు.. ఇద్దరు గల్లంతు అయినట్టు పేర్కొంది.. ఇక, 136 పశువులు, 59,700 కోళ్లు మరణించాయని.. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6 వేల పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగిందని వెల్లడించింది.మరోవైపు.. అధిక వర్షాల కారణంగా రాష్ట్రంలో 1,808 కిలో మీటర్ల పొడువున ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నట్టు పేర్కొంది కమాండ్ కంట్రోల్ రూమ్.. ఇక, 1,72,542 హెక్టార్లలో వరి పంట, 14,959 హెక్టార్లలో ఉద్యాన వన పంటలు నీట మునిగిపోయాయని తెలిపింది.. ప్రకాశం బ్యారేజీ వద్ద 11,25,876 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నట్టు వెల్లడించింది.. 41,927 మందికి 176 పునరావాస కేంద్రాల ద్వారా పునరావాసం కల్పించాం.. 171 వైద్యశిబిరాలను ఏర్పాటు చేశామని.. సహాయక చర్యల్లో 36 ఎన్డిఆర్ఎఫ్ , ఎస్డిఆర్ఎఫ్ బృందాలు నిరంతర సేవలు అందిస్తున్నారని పేర్కొంది.

బాధితులకు ఈ రోజు 3 లక్షల ఆహార ప్యాకేట్లు, త్రాగునీరు ఎప్పటికప్పుడు అందించేందుకు 5 హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నాం.. 188 బోట్లును, 283 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాం.. ఎటువంటి సహాయనికైన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించవచ్చని పేర్కొన్నారు.. ఇక, ముంపు భాదిత ప్రాంతాల్లో ప్రభుత్వం సహాయ, పునరావాస కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టింది.. విజయవాడ ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుడిగాలి పర్యటనలు చేశారు.. సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం నిమగ్నం ఉందని వెల్లడించింది ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ.

## విజయవాడకు
# అమావాస్య గండం

అమరావతి : పోటుమీదున్న కృష్ణమ్మ.. దిగువకు లక్షల క్యూసెక్కుల నీరు విడుదల.. లోతట్టు ప్రాంతాలు జలమయం.. కట్ట తెంచుకున్న బుడమేరు.. మళ్లీ భారీ వర్షాల హెచ్చరిక.. ఇవన్నీ బెజవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సింగ్ నగర్లోని 16 డివిజన్లు పూర్తిగా నీటమునిగాయి. 160 కి పైగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి.. లక్షమందికి పైగా వరదబాధుతులకు ఆశ్రయం కల్పించారు అధికారులు. చుట్టుపక్కల కాలేజీలు, హోటళ్లలో ఆహారం వండించి.. సప్లై చేస్తున్నారు. దుర్గగుడి వంటశాలలోనూ ఆహారం తయారు చేసి పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మరోవైపు చిన్నపిల్లలు ఉన్నవారు పాలు దొరకక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర పాలకొరత ఉండగా.. మాకు ఒక్క పాల ప్యాకెట్ అయినా ఇవ్వండి అంటూ.. ఆహారం పంపిణీ చేసే సిబ్బందిని అడుగుతున్న దృశ్యాలు దయనీయంగా ఉన్నాయి. విజయవాడ డెయిరీ వరదలో మునగడంతో పాలప్యాకెట్లు, పెరుగు ప్యాకెట్ల కొరత ఏర్పడింది. ఇప్పుడు మరో విషయం బెజవాడ వాసుల్ని భయాందోళనకు గురిచేస్తోంది. అదే అమావాస్య గండం. ఈరోజు పూర్తి అమావాస్య, రేపు మిగులు అమావాస్య ఉంది. సాధారణంగా అమావాస్య, పౌర్ణమి రోజుల్లో సముద్రం, నదులు ఆటు పోటులకు గురవుతాయంటారు. ఇప్పుడదే బెజవాడ వాసుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. అమావాస్య కారణంగా సముద్రం పోటు మీద ఉంది. సముద్రం పోటుమీద ఉంటే.. వరద నీటిని తనలోకి తీసుకోదంటున్నారు. ఈ క్రమంలో ఎగువ నుంచి పెరిగే వరద వచ్చింది వచ్చినట్లు సముద్రంలోకి వెళ్లే సూచనలు లేవన్న విషయం అందరినీ కలవరపెడుతోంది. అర్ధరాత్రి 12 గంటలకు అమావాస్య గడియలు ముగుస్తాయని, అప్పుడు సముద్రం పోటు తగ్గి.. వరదను తీసుకుంటుందని అంటున్నారు అధికారులు. అప్పటి వరకూ వరద పెరిగి.. 11.40 క్యూసెక్కులకు చేరితే విజయవాడ మునిగిపోతుందన్న హెచ్చరికలు భయపెడుతున్నాయి. ఇప్పటికీ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారు.

## బాధితులకు సహాయ, పునరావాస కార్యక్రమాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ముంపు భాదిత ప్రాంతాల్లో ప్రభుత్వం సహాయ, పునరావాస కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టినట్లు కమాండ్ కంట్రోల్ టీమ్ తెలిపింది. విజయవాడ ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు వర్షాలు,వరదల కారణంగా 19 మంది మరణించారు. ఇద్దరు గల్లంతు కాగా ..136 పశువులు, 59,700 కోళ్ళు మరణించాయని 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6 వేల పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగిందని పేర్కొంది. అధిక వర్షాల కారణంగా 1808 కిమీ పొడవున ఆర్ బి రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. 1,72,542 హెక్టార్లలో వరి పంట, 14,959 హెక్టార్లలో ఉద్యాన వన పంటలు నీట మునిగామని ప్రకాశం బ్యారేజి వద్ద 11,25,876 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేశారన్నారు. 41927 మందికి 176 పునరావాస కేంద్రాల ద్వారా పునరావాసం కల్పించాం 171 వైద్యశిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. సహాయక చర్యల్లో 36 ఎన్డిఆర్ఎఫ్ బృందాలు నిరంతర సేవలు అందిస్తున్నామన్నారు..భాదితులకు ఈరోజు 3లక్షల ఆహార ప్యాకేట్లు, త్రాగునీరు ఎప్పటికప్పుడు అందించేందుకు 5 హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నామన్నారు.188 బోట్లును, 283 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు..ఎటువంటి సహాయనికైన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 కి ఫోన్ చేయాలన్నారు.

## దేవుడికి సేవ చేసినట్టే ప్రజలకు సేవ చేయాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: దేవ దేవుడికి ఎలాగైతే మనం సేవ చేస్తామో ప్రజలు కష్టాల్లో వున్నప్పుడు అలాంటి సేవ తమ శాఖా ద్వారా చేయాలని దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శాఖాధికారులకు, సిబ్బందికి సూచించారు . ప్రభుత్వం మన శాఖకు ఏ బాధ్యతలు అప్పగించిందో వాటిని సాధ్యమైనంతవరకు ఉచేయాలన్నారు. దుర్గ గుడి ఘాట్ రోడ్ పరిస్థితి గమనించి నిన్నటి నుంచి మూసేశామని గుర్తు చేశారు అలాగే దసరా ఉత్సవాల నాటికి భక్తులకు ఏ ఆటంకం కలుగకుండా తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు. అదే సమయంలో శాశ్వత ప్రాతిపదికన సమస్య పరిష్కారం చేయడానికి నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాలి అని దేవాదాయ శాఖా అధికారులకు ఆ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు.

# పవన్ కళ్యాణ్ జన్మదినం - పేదలకు అన్నదానం



అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆసి యాలో అతిపెద్ద కాలనీగా పేరొందిన నాకు కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో వేలాది మందికి అన్న దానం చేశారు. పవన్ కళ్యాణ్ అభి మాన సంఘం, కావు నాయకుల నేతృత్వంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని జనసేన రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన షిరిడి సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ ఎల్ రాజా, స్వామి నాయుడు, బి.కె నాయుడులను ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ సమాజ హితం కోసం సేవలందిస్తున్నారని కొనియాడారు. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా వేలాది మందికి అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి, పర్యావరణ - అటవీ - సైన్స్ టెక్నాలజీ శాఖా మంత్రి, జనసేన పార్టీ అధినేత, ప్రకృతి ప్రేమికుడు - పర్యావరణ పరిరక్షకుడు, మన అందరి జనహృదయ నేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శంకర్ పాల్గొన్నారు.



## మరోమారు కనిపించిన

# బాబు మార్క్

### ఓ పక్క పర్యవేక్షణ... మరోవైపు అధికారులను అప్రమత్తం చేస్తూ

### వరద నీటిలోనూ కాలనీలను కలియదిరిగి బాధితుల పరామర్శ

### సర్వత్రా ప్రశంసనీయంగా ఏపీ సీఎం చంద్రబాబు పనితీరు

రాజధాని నగరంగా ఉన్న విజయవాడలో వరద పరిస్థితులు తెలుసుకున్న సీఎం చంద్రబాబు పగలంతా కలెక్టర్ కార్యాలయం నుండి పర్యవేక్షిస్తూ.. రాతంత్రా మేలుకుని తెల్లవారు జాము మూడు గంటల వరకు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ఎక్కడెక్కడ నుండి ఆహారం తయారు చేయించవచ్చో. అన్ని చోట్ల నుండి చేయించి, ఉదయం ఆరు గంటలకంతా ఇలా ఆహారం సిద్ధం చేయించారు. సింగ్ నగర్, కృాఎష్ణలంక, ఫెర్రీ, ఇబ్రహీంపట్నం, జూపూడి, మూలపాడు ప్రాంతాల్లో వరద ఉధ్ధృాఎతిని పరిశీలించారు. అక్కడి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో సీఎం చంద్రబాబుపై పార్టీ శ్రేణులు, అభిమానులతో పాటు పలువురు సామాన్య ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలను తలపిస్తున్నాయి. వాగులు, వంకలు ఉధ్ధృాఎతంగా ప్రవహిస్తున్నాయి. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద కృాఎష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. వరద ఉధ్ధృాఎతి క్రమంలో పోలీసులు వంతెనపై రాకపోకలు నిలిపేశారు. దీంతో ప్రజలు, వాహనాలతో అక్కడ రద్దీ ఏర్పడింది. ఇప్పటికీ రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బ్యారేజీ నుంచి 11.40 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తుండగా.. కాల్వలకు 500 క్యూసెక్కులు వదులుతున్నారు. అధికారులు మొత్తం 70 గేట్లు తెరిచి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజీ వద్ద 24.4 అడుగుల మేర నీటిమట్టం కొనసాగుతోంది. కాగా, వందేళ్లలో ఇది రెండో అతిపెద్ద వరద ప్రవాహంగా తెలుస్తోంది. 2009 అక్టోబర్ 5న 10,94,422 క్యూసెక్కుల వరద వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయిలో ఇప్పుడే కృాఎష్ణమ్మకు వరద పోటెత్తినట్లు పేర్కొంటున్నారు. అటు, ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రధాన రహదారిపై వరద పొంగుతుండగా.. రాకపోకలు నిలిచిపోయాయి.

## బాబు మార్కు తనిఖీలు

వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సీఎం చందబాబు ఇప్పటికే అధికారులను ఆదేశించారు. బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నారా, లేదా అని తెలుసుకునేందుకు చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. పలు ప్రాంతాల్లో వరద బాధితులకు అందుబాటులో ఉండేలా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. తాను చెప్పిన ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యలో పాల్గొనాలని.. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశిస్తున్నారు. చంద్రబాబు వరుస తనిఖీల నేపథ్యంలో అధికారయంత్రాంగం వరద బాధితుల వద్దకు పరుగులు పెడుతోంది. అధికారులు ఎవరూ తన వెంట రాకుండా సహాయక చర్యల్లో భాగం కావాలని ఆదేశించారు. ప్రజలకు ఈ కష్టకాలంలో తోడుగా ఉండాలని సూచించారు. వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో అక్కడి పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలన్న చంద్రబాబు..ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయం చేసేందుకైనా సర్కార్ సిద్దంగా ఉందని స్పష్టం చేస్తున్నారు.

## జెసీబీ ఎక్కి మరీ



కృాఎష్ణలంక, పటమట, యనమలకుదురు, భవానీపురం, రామలింగేశ్వరనగర్, జక్కంపూడిలో ఇతర వాహనాలు వెళ్లలేని పరిస్థితిలో చంద్రబాబు జేసీబీ సాయంతో పర్యటించి బాధితులను పరామర్శించారు. నేరుగా బాధితుల వద్దకు వెళ్లి వారి కష్టనష్టాలు తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, కొన్ని గంటల్లో పరిస్థితిని చక్కదిద్దుతానని హామీ ఇచ్చారు. ఓ వైపు పరామర్శలు, మరోవైపు సహాయక చర్యలను చంద్రబాబు సమాంతరంగా పర్యవేక్షిస్తూ ముందుకు సాగారు. అక్కడిక్కడే అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.

## రివ్యూ మీటింగ్

వివిధ ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం అధికారులతో సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో వరద ప్రవాహం గురించి అడిగి తెలుసుకున్నారు సీఎం చంద్రబాబు. అక్కడ జరుగుతున్నపనులేంటి? ఆ ప్రాంతాల్లో ఎవరెవరు చూస్తున్నారు? బాధితులకు అందించిన సాయం గురించి ఆరా తీశారు. అధికారులు చెప్పినదంతా విన్న సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత, సోమవారం ఉదయం మరోసారి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు విజయవాడలో సహాయక చర్యలు వేగవంతమ య్యాయి. కేంద్రంతో మాట్లాడిన తర్వాత పవర్ బోట్స్ విజయవాడకు చేరుకున్నాయి. ఒకవైపు ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ పెద్ద ఎత్తున జరుగుతోంది. బాధితులను బోట్లపై ఇళ్ల నుంచి బాధితులను బయటకు తీసుకొస్తున్నారు.

## బాధితులకు అండగా..

అవసరమైతే వృాద్ధులు, రోగులు ఇబ్బందిపడకుండా హోటళ్లలో ఉంచాలని ఆదేశించారు ముఖ్యమంత్రి. బాధితుల కోసం కల్యాణ మండపాలు, ఇతర కేంద్రాలు సిద్ధం చేయాలన్నారు. మొత్తం 47 కేంద్రాలు గుర్తించామని అధికారులు వివరించారు.బృాందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో సహాయచర్యలను పరిశీలిస్తున్నారు.

## పునరావాస కేంద్రాలలో

వునరావాస కేంద్రాలకు వెళ్లేవారికి దుస్తులు కూడా ఇవ్వాలని ఆదేశించారు సీఎం. పాల ప్యాకెట్లు, ఆహారం, నీళ్ళ బాటిళ్లను బాధితులకు అందజేస్తోంది ప్రభుత్వం. ప్రైవేటు హోటల్స్, దుర్గగుడి, అక్షయ పాత్రల ద్వారా రెడీ చేసిన ఆహారాన్ని అందజేస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ముంపు ప్రాంతాల్లో రాతంత్రా తిరగడంతో సహాయక చర్యలు వేగవంతం అయ్యాయి.

## ప్రకాశం బ్యారేజీ సందర్శన

ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధ్ధృాఎతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. బ్యారేజ్ గేట్లను పడవలు ఢీకొట్టిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. గేట్ల మరమ్మతులకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మాట్లాడారు. చంద్రబాబును చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు అక్కడికి తరలివచ్చారు.

**హెల్ప్లైన్ నంబర్లు ఇవే :** విజయవాడలో వరద బాధితులకు సాయం అందించేందుకు ప్రత్యేక హెల్ప్లైన్ నంబర్లను ఏర్పాటు చేశారు. బాధితులు ఈ నంబర్లకు 8181960909, 0866-2424172, 0866-2575833, 18004256029 కాల్ చేసి తమ ఇబ్బందులను తెలపవచ్చు.

## డ్రోన్‌లతో ఆహారం పంపిణీ.. 81 పునరావాస శిబిరాలు

సింగ్ నగర్ ప్రాంతంలో వరద బాధితులకు డ్రోన్లతో ఆహార పంపిణీ సత్ఫలితాలనిస్తోంది. వరద సహాయ చర్యలపై విభాగాల వారీగా అధికారులకు మంత్రి నారా లోకేష్ బాధ్యతలు అప్పగించారు. అధికారులకు అప్పగించిన బాధ్యతను ఏమేరకు పూర్తి చేశారన్న విషయమై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. వరద బాధితుల కోసం ఉమ్మడి కృాఎష్ణా జిల్లా వ్యాప్తంగా 81 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా మెడికల్ టీమ్లు ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి కృాష్ణబాబుకు సూచించారు.



























## ఆ కుర్రాడి లైఫ్‌ను నాశనం చేయొద్దు..: యోగ్‌రాజ్‌పై క్రికెట్ ఫ్యాన్స్ ఫైర్!

క్రికెట్ దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీని ఉద్దేశించి తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన యోగ్రాజ్పై క్రికెట్ అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆయన్నుంచి సచిన్ తెందూల్కర్ కుమారుడు అర్జున్ను దూరంగా ఉంచాలని ఫ్యాన్స్ విజ్ఞప్తి చేశారు. లేకపోతే యువకుడి భవిష్యత్తు నాశనమైపోతుందని కామెంట్లు చేస్తున్నారు. గతేడాది ఐపీఎల్లో ఆడిన తొలి తండ్రీకుమారులుగా సచిన్-అర్జున్ ఘనత సాధించిన సంగతి తెలిసిందే. అర్జున్ను ఉన్నత క్రికెటర్గా మార్చేందుకు అత్యుత్తమ శిక్షణ కోసం సచిన్ తన తండ్రిని కలిసినట్లు యువరాజ్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఇదే విషయాన్ని యోగ్రాజ్ కూడా తాజాగా ధ్రువీకరించారు. బొగ్గుగనుల్లో డైమండ్ను చూస్తామా? విలువైన వజ్రంగా మారాలంటే సరైన వ్యక్తి చేతుల్లో పడాలి. అప్పుడే అమూల్యమైందిగా మారుతుంది. అలా కాకుండా దాని విలువ తెలియనివారి చేతికి వెళితే రెండు ముక్కలుగా చేసేస్తారు అని యోగ్రాజ్ వ్యాఖ్యానించారు. దీంతో అభిమానులు తీవ్ర స్థాయిలో స్పందించారు. దిగ్గజ క్రికెటర్లకు విలువ ఇవ్వని ఇలాంటి వ్యక్తి.. కుర్రాళ్లను ఎలా తీర్చిదిద్దుతారని విమర్శించారు. అర్జున్ కెరీర్ విషయంలో యోగ్రాజ్ను సచిన్ కలిసినట్లు నేను కూడా వార్తలు విన్నా. అదే నిజమైతే ఇంతకంటే ఆశ్చర్యకరం మరొకటి ఉండదుయోగ్రాజ్ వంటి వ్యక్తుల నుంచి అర్జున్ ఏం నేర్చుకోగలడు? భారత క్రికెట్ను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఇద్దరు అత్యుత్తమ ప్లేయర్లను బ్యాడ్ చేయడమే ఆయన లక్ష్యందయ చేసి.. ఎవరైనా యోగ్రాజ్ నుంచి అర్జున్ తెందూల్కర్ను పక్కకు తీసుకెళ్లండి. లేకపోతే ఇలాంటి ప్రవర్తనతో ఆ కుర్రాడి జీవితాన్ని నాశనం చేస్తారుధోనీ, కపిల్ను యోగ్రాజ్ ఏమన్నారంటే? ధోనీ తన కుమారుడు యువరాజ్ సింగ్ కెరీర్ను నాశనం చేశాడని.. అతడిని ఎప్పటికీ క్షమించనని యోగ్రాజ్ వ్యాఖ్యానించారు. వరల్డ్ కప్ టోర్నీల్లో యువీ రాణించినా.. అతడికి తగినంత గుర్తింపు రాకపోవడానికి కారణం ధోనీనేనని విమర్శించారు. ఇక కపిల్ దేవ్పైనా విమర్శలు గుప్పించారు. కేవలం ఒకే ఒక్క కప్ (వన్డే ప్రపంచ కప్ 1983) మాత్రమే సాధించాడని.. యువీ మాత్రం 13 మేజర్ టైటిళ్లను అందుకొన్నాడని యోగ్రాజ్ వ్యాఖ్యానించారు.

## కాలితోనే విల్లు ఎత్తి...

# శీతల్ దేవి షాట్‌కు ప్రపంచం ఫిదా





పారాలింపిక్స్లో 17 ఏళ్ల శీతల్ దేవి కొద్దిలో పతకం చేజార్చుకుంది. కానీ, ఆమె చూపిన తెగువ మాత్రం క్రీడా ప్రపంచాన్నే ఆకర్షించింది. మహిళల వ్యక్తిగత విభాగంలో పోటీ పడిన శీతల్ తన తొలి షాట్లో 10 పాయింట్లను గురి పెట్టి కొట్టింది. దీంతో ఆమె షాట్ వీడియో నెట్టింట వైరల్గా మారింది. భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్, బార్సిలోనా ఫుట్బాల్ స్టార్ జౌలెస్ కుందె స్పందించారు. అబ్బురపరిచే ప్రదర్శన చేశారంటూ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోనే అతికొద్ది మంది మాత్రమే ఉన్న ఆర్మ్లెస్ ఆర్చర్లలో శీతల్ ఒకరు. కాలితోనే విల్లు ఎత్తి పది పాయింట్లకు గురి పెట్టి కొట్టడం సంభ్రమాశ్చర్యానికి గురి చేసింది. వ్యక్తిగత విభాగంలో శీతల్ తన కాళ్లతో పోటీపడగా.. ప్రత్యర్థి వీల్ ఛైయిర్లో చేతులతోనే బాణం విసిరింది. శీతల్ వీడియోను కేంద్ర రక్షణ శాఖ మాజీ కార్యదర్శి శేఖర్ దత్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. దానికి శీతల్ ధన్యవాదాలు చెబుతూ రీపోస్టు చేసింది. కోట్లాది మందికి నువ్వు స్ఫూర్తి ప్రదాతవు. మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా - శేఖర్ దత్ ఇది సాధ్యం కానిది. కవితల్లోనే నమ్మశక్యం కాని ఫీట్ను సాధించడం అభినందనీయం. ఆర్మ్ లేకుండా జన్మించిన శీతల్ ఈ స్థాయికి చేరుకోవడం నిజమైన హీరో లక్షణం -ఎరిక్ సోల్హైమ్ పారాలింపిక్స్లో పోటీపడే ప్రతిఒక్కరూ అద్భుతమే. టాలెంట్కు వైకల్యం అడ్డు కాదని నిరూపించారు.

## శీతల్.. నా ప్రామిస్‌ను నెరవేర్చుకోవడం కోసం ఎదురుచూస్తున్నా

విలువిద్యలో విల్లుని ఒక చేత్తో పట్టుకుని.. మరో చేత్తో బాణాలు సంధిస్తారు. అలాంటిది రెండు చేతులు లేకుండా బాణాలు వేయడమంటే..! ఊహించుకోవడమే కష్టంగా ఉంది కదా..! కానీ, అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది 17 ఏళ్ల భారత పారా ఆర్చర్ శీతల్ దేవి. తాజాగా జరుగుతున్న పారాలింపిక్స్లో కొద్దిలో పతకం చేజార్చుకున్నప్పటికీ.. కాలితో విల్లు ఎత్తి, నోటితో నారిని లాగి ఆమె కొట్టిన షాట్కు సెంటర్ షాట్కు క్రీడాలోకం ఫిదా అయ్యింది. అందుకే ఆమె తన మండే మోటివేషన్ అంటున్నారు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా . గతేడాది ప్రామిస్ చేసినట్లుగా ఆమెకు బహుమతి ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.అసాధారణ ధైర్యం, నిబద్ధత, ఎన్నటికీ చలించని స్థైర్యానికి.. పతకాలతో సంబంధం ఉండదు. శీతల్ దేవి.. నువ్వు ఈ దేశానికి, యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం. నీ అలుపెరగని స్ఫూర్తికి అభినందనగా.. మా కంపెనీ నుంచి కారు బహుమతిగా తీసుకోవాలని ఏడాది కిందట కోరా. నీకు నచ్చిన కారును సౌకర్యవంతంగా ఉండేలా కస్టమైజ్ చేసిస్తానని మాటిచ్చా. 18ఏళ్లు వస్తేనేగానీ ఆ ఆఫర్ తీసుకోలేనని అప్పుడు నువ్వు చెప్పావు. వచ్చే ఏడాదికి నువ్వు 18వ ఏటకు చేరుతావు. నీకిచ్చిన మాటను నెరవేర్చుకోవడం కోసం ఎదురుచూస్తున్నా.. అని మహీంద్రా ఎక్స్లో రాసుకొచ్చారు. ఈ సోమవారానికి ఆమె కంటే గొప్ప స్ఫూర్తినిచ్చేవారు ఎవరూ ఉండరని కొనియాడారు. ఈ సందర్భంగా పారాలింపిక్స్ పోటీలో ఆమె కొట్టిన సెంటర్ షాట్ వీడియోను పోస్ట్ చేశారు.

కాలితోనే విల్లు ఎత్తి.. పారా ఆర్చర్ శీతల్ దేవి షాట్కు ప్రపంచం ఫిదా



జమ్మూకశ్మీర్కు చెందిన శీతల్కు ఫోకోమేలియా అనే రుగ్మత కారణంగా చేతులు ఎదగలేదు. అయినా కాళ్లతోనే పనులు చేసుకోవడం నేర్చుకుంది. భారత సైన్యం పెట్టిన ఓ క్రీడా శిబిరంలో పాల్గొనడం ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. ఆటలపై ఆసక్తి పెంచుకున్న శీతల్.. ఆర్చరీని ఇష్టపడింది. కాళ్లతోనే బాణాలు వేయడం సాధన చేసింది. అలా నిరంతర సాధనతో పారాలింపిక్స్ వరకు చేరుకుంది.
గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణాలతో సహా మూడు పతకాలు నెగ్గి సత్తా చాటింది. అప్పట్లోనే ఆమె ప్రతిభను కొనియాడుతూ ఆనంద్ మహీంద్రా పోస్ట్ పెట్టారు. ఆమె ప్రతిఒక్కరికీ ఒక టీచర్ అని ప్రశంసించారు. తమ కంపెనీ అందిస్తున్న కార్లలో దేన్నైనా ఆమె ఎంచుకోవచ్చని.. దాన్ని ఆమె ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది అందజేస్తామని హామీ ఇచ్చారు.



## మాకంటే.. రోహిత్ టీమ్‌లోనే మ్యాచ్ విన్నర్లు ఎక్కువ

రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమ్ఇండియా టీ20 ప్రపంచకప్ 2024 (20 2024) ట్రోఫీని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఎప్పుడో 2007లో ధోనీ సారథ్యంలో భారత్కు మొదటి కప్ దక్కింది. ఆ తర్వాత ఇప్పుడే రెండోసారి మెగా టోర్నీ విజేతగా టీమ్ఇండియా నిలిచింది. అయితే, రోహిత్ సేనలో ఎక్కువమంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారని.. తమ జట్టు ఆ ఫార్మాట్కు చాలా కొత్త అని 2007 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన టీమ్ఇండియాలో సభ్యుడు హర్భజన్ సింగ్ వ్యాఖ్యానించాడు.
భారత్ 2024 వరల్డ్ కప్ విజేతగా నిలవడం ఆనందంగా ఉంది. ఈ జట్టులో మ్యాచ్ విన్నర్లు చాలామంది ఉన్నారు. మా జట్టులో అప్పుడు (2007లో) పెద్దగా పరిచయం లేని ఆటగాళ్లే ఎక్కువ. మాకు ఆ ఫార్మాట్ కొత్త. చాలామంది తొలిసారి ఆడిన ప్లేయర్లూ ఉన్నారు. టీ20లపై పెద్దగా ఫోకస్ కూడా పెట్టలేదు. కానీ, విజయం సాధించాలనే లక్ష్యంతో మేం బరిలోకి దిగాం. కప్ సాధించాం. 2007 జట్టులో యువీ, వీరు, నాతోపాటు అజిత్ అగార్కర్ కాస్త ఎక్కువ క్రికెట్ అనుభవం కలిగినవారం. మిగతావారంతా కొత్తవారే. ఎంఎస్ ధోనీ కూడా కెప్టెన్సీ తొలిసారి నిర్వర్తించాడు. అయితే, చిన్న చిన్న భాగస్వామ్యాలే మా విజయానికి ప్రధాన కారణం. దినేశ్ కార్తిక్ (డీకే) గ్రేమ్ స్మిత్ క్యాచ్ను అద్భుతంగా పట్టడం నాకిప్పటికీ గుర్తుంది. ఇలా ప్రతిఒక్కరూ కప్ సాధించడంలో కీలక పాత్ర పోషించారు.
ఇప్పుడున్న జట్టును చూస్తే ప్రతిఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. రోహిత్, విరాట్, సూర్య, రిషభ్ పంత్, హార్దిక్.. ప్రతిఒక్కరూ పొట్టి ఫార్మాట్లో చాలా మ్యాచ్లు ఆడారు. ఈ టోర్నీలో అక్షర్ పటేల్ వంటి యువ క్రికెటర్ కీలక పాత్ర పోషించాడు. ఫైనల్లో అతడి ప్రదర్శన అద్భుతం. బుమ్రాతో కలిసి అర్షదీప్ బౌలింగ్ అద్భుతంగా సాగింది. ఐపీఎల్ వంటి లీగుల్లో అర్షదీప్ అనుభవం గడించాడు అని హర్భజన్ వెల్లడించాడు.

## దులీప్ ట్రోఫీ 2024.. పెర్త్ తరహాలోనే అనంతపురం క్రికెట్ పిచ్!

మరో మూడు రోజుల్లో దులీప్ ట్రోఫీ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 5 నుంచి మొదలయ్యే ఈ దేశవాళీ ట్రోఫీకి ఈసారి స్టార్ల కళ రానుంది. కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లి, బుమ్రా మినహా.. మిగతా టాప్ క్రికెటర్లంతా ఈ టోర్నీలో పాల్గొనున్నారు. ఇప్పటికే నాలుగు జట్లను బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. అనంతపురం, బెంగళూరు మైదానాలను ఎంపిక చేసింది. అయితే, మౌలిక వసతుల పరంగా అనంతపురం క్రికెట్ స్టేడియం ఏమాత్రం తక్కువ కాదు. బ్యాటర్లతోపాటు బౌలర్లకు అనుకూలంగా ఉండే పిచ్లను తయారుచేయడంలోను నిర్వాహకులు ముందుంటారు. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ క్రీడా మైదానం నిర్వహణ కొనసాగుతోంది. ఆంధ్రా క్రికెట్ సంఘం మద్దతుగా నిలుస్తూ పర్యవేక్షిస్తూ ఉంటుంది. అయితే, అనంతపురం పిచ్ కూడా ఆసీస్లోని పెర్త్ను పోలి ఉంటుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నమాట. ఆ మైదానం గణాంకాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి.
అనంతపురం వేదికగా 2004 నుంచి 2013 వరకు జరిగిన 15 మ్యాచుల్లో (నాలుగు రోజుల మ్యాచ్లు) పేసర్లు 345 వికెట్లు తీయగా.. స్పిన్నర్లు 96 వికెట్లతోనే సరిపెట్టుకొన్నారు. మరో రెండు నెలల్లో ఆస్ట్రేలియా పర్యటనకు టీమ్ఇండియా వెళ్లనుంది. ఇప్పుడీ అనంతపురం పిచ్పై మంచి ప్రదర్శన చేస్తే.. ఫాస్ట్కు నెలవైన ఆసీస్లో బ్యాటర్లు రాణించే అవకాశాలు ఎక్కువనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా. ఆస్ట్రేలియాలోని పెర్త్, అడిలైడ్, సిడ్నీలో ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామంగా నిలుస్తాయి. క్రీజ్లో కుదురుకుంటే పరుగులు చేయడమూ ఇలాంటి మైదానాల్లో కష్టమేం కాదు. అనంతపురం స్టేడియంలోనూ ఇదే పరిస్థితి. ఇప్పటివరకు ఇక్కడ ఒక్కసారి మాత్రమే 100 పరుగుల్లోపు ఓ జట్టు ఆలౌటైంది. అదేవిధంగా 400కిపైగా పరుగులను నాలుగుసార్లు మాత్రమే బ్యాటర్లు సాధించారు. బ్యాటింగ్, బౌలింగ్కు సమానంగా సహకరించే పిచ్పై దులీప్ ట్రోఫీ తొలి మ్యాచ్ జరగనుండటంతో రసవత్తరంగా మారడం ఖాయమని క్రీడా విశ్లేషకుల అంచనా.
ఇరవై ఏళ్ల కిందట అనంతపురంలో క్రికెట్ మైదానం ఏర్పాటుచేశాం. రాష్ట్రంలోని మిగతా జిల్లాలు దీన్ని స్ఫూర్తిగా తీసుకొని క్రీడా మైదానాలను సిద్ధం చేసుకున్నాయి. క్రీడలను అభివృద్ధి సెక్టార్లోకి చేర్చేందుకు దేశంలో మేమే తొలిసారి ప్రయత్నించాం. క్రీడలు చాలా విషయాలకు సాధనమని తెలుసు. ఇక్కడ ఎప్పుడూ క్రికెట్ మ్యాచ్లు జరుగుతూనే ఉంటాయి. ఇప్పుడు జరగబోయే స్థాయి క్రికెట్ కాకపోయినా..ఇంటర్-డిస్ట్రిక్ట్, ఇంటర్ స్టేట్ మ్యాచులతోపాటు ప్రైవేట్ వ్యక్తులూ ఆడుతుంటారు. ఇలా ప్రతిరోజూ మైదానాలు నిండిపోయే ఉంటాయి అని ఆర్డీటీ డైరెక్టర్ మాంచోఫెర్రర్ వెల్లడించారు. సెప్టెంబర్ 5న రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలోని టీమ్ తో శ్రేయస్ సారథ్యంలోని టీమ్ తలపడనుంది.




## ఐసీసీ చైర్మన్‌గా జైషా
## మరి ఏసీసీ చీఫ్ ఎవరు..?



బీసీసీఐ కార్యదర్శి జైషా అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్గా నియమితులైన విషయం తెలిసిందే. దీంతో ఇప్పుడు బీసీసీఐ కార్యదర్శిగా ఎవరిని నియమించాలనే చర్చ జరుగుతోంది. మరోవైపు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న షా స్థానంలో కొత్తగా ఎవరు వస్తారన్నది కూడా ఆసక్తికరంగా మారింది. ఐసీసీ ఛైర్మన్గా నియమితులైన జైషా ఈ రెండు బాధ్యతల నుంచి వైదొలగాల్సి ఉంటుంది.ఏసీసీ ఛైర్మన్ రేసులో పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ ముందున్నారు. ఆయనే ఈ పదవిలో నియమితులయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెల్లడికానున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఏసీసీ ఈ ఏడాది చివర్లో భేటీ కానుంది. ఆ సమయంలో నఖ్వీని తదుపరి అధ్యక్షుడిగా ఎన్నుకునే అవకాశాలు ఉన్నాయి. అతడు ఆ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నారు అని పీటీఐ వార్తా సంస్థ తన నివేదికలో పేర్కొంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్గా జైషా పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. జైషా హయాంలోనే పాకిస్థాన్లో జరగాల్సిన ఆసియా కప్ను హైబ్రిడ్ మోడల్లో నిర్వహించారు. భారత ఆటగాళ్లు పాక్కు రారని తేల్చి చెప్పి.. టీమ్ ఇండియా ఆడాల్సిన మ్యాచ్లను శ్రీలంకకు తరలించిన విషయం తెలిసిందే.ఇక ఐసీసీ కొత్త ఛైర్మన్గా జై షా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. బీసీసీఐ కార్యదర్శిగా ఉన్న ఆయన.. డిసెంబర్ 1 నుంచి ఛైర్మన్గా కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఐసీసీ ఛైర్మన్గా ఎన్నికైన అతిపిన్న వయస్కుడిగా జై షా(35) గుర్తింపు దక్కించుకున్నారు. చివరగా భారత్ నుంచి శశాంక్ మనోహర్ 2015-20 మధ్య ఈ పదవిలో ఉన్నారు. మరోవైపు జైషా స్థానంలో.. కార్యదర్శిగా కొత్తవారిని నియమించేందుకు బీసీసీఐ అన్వేషణ ప్రారంభించింది.

## బ్యాడ్మింటన్‌లో భారత్‌కు స్వర్ణం



పారాలింపిక్స్లో భారత్ మరో స్వర్ణ పతకం సాధించింది. బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3లో నితేశ్ కుమార్ పసిడి గెలిచాడు. తొలిసారి పారాలింపిక్స్లో ఆడుతున్న నితేశ్ ఫైనల్లో 21-14, 18-21, 23-21తో డానియల్ బెతెల్ (బ్రిటన్)ను ఓడించాడు. టోక్యో పారాలింపిక్స్లో రజతం సాధించిన బెతెల్ ఈ సారి కూడా ఫైనల్లో చివరి వరకు గట్టిపోటీ ఇచ్చాడు. తొలి గేమ్లో భారత షట్లర్ ఆధిపత్యం ప్రదర్శించగా.. రెండో గేమ్ హోరాహోరీగా సాగింది. ఒక దశలో 11-8తో ఆధిక్యంలో నిలిచిన నితేశ్.. తర్వాత కాస్త పట్టు తప్పాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న బ్రిటన్ షట్లర్ వరుసగా పాయింట్లు సాధించి గేమ్ను సొంతం చేసుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్ కూడా నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరకు నితేశ్ పైచేయి సాధించాడు. మరోవైపు ఎస్ఎల్4లో సుహాస్ యతిరాజ్ వరుసగా రెండోసారి ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. టోక్యోలో రజతం గెలిచిన సుహాస్.. ఈ సారి పసిడి కోసం లుకాస్ (ఫ్రాన్స్)తో తలపడబోతున్నాడు. ఫైనల్ ఇవాళ రాత్రి 9.40 గంటలకు ప్రారంభంకానుంది.

## ఆ ఇద్దరు సీనియర్లకు ఈ కుర్రాళ్లే రీప్లేస్మెంట్



ఆస్ట్రేలియా గడ్డపై ఆడాలంటే నైపుణ్యంతోపాటు ఓపిక అత్యంత అవసరం. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ ( 2024) గత సిరీస్లో సీనియర్ క్రికెటర్లు ఛెతేశ్వర్ పుజారా, అజింక్య రహానె కీలక పాత్ర పోషించారు. ఈసారి వారిద్దరిని ఎంపిక చేయడం దాదావు అసాధ్యమే. 1992 తర్వాత ఇరుదేశాల మధ్య ఐదు టెస్టుల సిరీస్ జరగనుండటం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు చేరుకొనేందుకు భారత్-ఆసీస్కు కీలక సిరీస్ ఇదే. ఈక్రమంలో టీమ్ఇండియా సీనియర్ల పాత్రను పోషించేందుకు యువ క్రికెటర్లు సిద్ధంగానే ఉన్నారు. అయితే, పుజారా-రహానె జోడీకి బదులు ఎవరైతే బాగుంటారో వెటరన్ క్రికెటర్ దినేశ్ కార్తిక్ వెల్లడించాడు.
నా దృష్టిలో సీనియర్ల స్థానాలను భర్తీ చేయడం అత్యంత కష్టమే. కానీ, కుర్రాళ్లకు అవకాశాలు ఇస్తేనే భవిష్యత్తులో మెరుగైన ప్రదర్శన చేసే అవకాశం ఉంటుంది. పుజారా-రహానెకు బదులు శుభ్మన్ గిల్-సర్ఫరాజ్ ఖాన్ అయితే బాగుంటుందనేది నా అభిప్రాయం. వీరిద్దరూ ఇంగ్లండ్పై మంచి ఆటతీరు ప్రదర్శించారు. ఆస్ట్రేలియాతో సిరీస్కు వీరిద్దరినీ ఎంపిక చేస్తారని భావిస్తున్నా అని కార్తిక్ తెలిపాడు. నాలుగేళ్ల కిందట టెస్టుల్లోకి అరంగేట్రం చేసిన గిల్ ఇప్పటివరకు 25 టెస్టుల్లో 1,492 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. ఇక అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టేందుకు చాన్నాళ్లు ఎదురుచూసిన సర్ఫరాజ్ తనకొచ్చిన ఛాన్స్ను ఏమాత్రం వదిలిపెట్టలేదు. మూడు టెస్టుల్లో 200 పరుగులు చేసిన సర్ఫరాజ్.. మూడు హాఫ్ సెంచరీలు బాదడం గమనార్హం.

రహానె దూకుడు..

భారత జట్టులోకి వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్న సీనియర్ క్రికెటర్ అజింక్య రహానె కౌంటీ క్రికెట్లో మాత్రం దూకుడు ప్రదర్శిస్తున్నాడు. కౌంటీ ఛాంపియన్షిప్ డివిజన్ -2లో గ్లామోర్గాన్తో జరిగిన మ్యాచ్లో లీసెస్టర్షైర్ తరఫున బరిలోకి దిగాడు. జట్టు 74/3 స్కోరుతో ఉన్నప్పుడు క్రీజ్లోకి వచ్చిన రహానె సెంచరీతో ఆ జట్టును ఆదుకొన్నాడు. దీంతో భారత సెలెక్టర్ల దృష్టి తన వైపు తిరిగేలా చేశాడు.

# ఘనంగా బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుకలు

## - జై బాలయ్య అంటూ నినాదాలు!



నటుడిగా నందమూరి బాలకృష్ణ ప్రయాణానికి 50 ఏళ్లు. ఈ సందర్భంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లో ఆదివారం భారీ స్థాయి స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించింది. టాలీవుడ్‌తోపాటు ఇతర సినీ పరిశ్రమల ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు తరలివచ్చారు. బాలకృష్ణతో సినిమాలు చేసిన దర్శకులతో పాటు సినీ ప్రముఖులు చిరంజీవి, వెంకటేశ్, శ్రీకాంత్, రానా, నాని, గోపీచంద్, శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర, రాఘవేంద్ర రావు, బీ.గోపాల్, పరుచూరి బ్రదర్స్, సిద్దు జొన్నలగడ్డ, విజయ్ దేవరకొండ, అల్లరి నరేష్, నిర్మాతలు డి సురేష్ బాబు, జెమినీ కిరణ్, సుహాసిని, ఇంద్రజ, మాలశ్రీ, సుమలత తదితరులు ఈవెంట్‌లో పాల్గొన్నారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ " రోజు ఇంతమంది అభిమానులు, నా తోటి నటీనటులు, నాతో పని చేసిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నాకు జన్మను ఇచ్చిన తల్లి తండ్రులకు, నాకు ఇంతటి అభిమానాన్ని ఇచ్చిన మీ అందరినీ నా గుండెల్లో పెట్టుకుంటాను. అలాగే నా కుటుంబం అయిన నిర్మాతలు, దర్శకులు, నటులు, కళాకారులు, సాంకేతిక బృందం, నా హాస్పిటల్ బృందం, హిందూపూర్ ప్రజలు, నా అభిమానులు అంత కలిసి ఈ వేడుకను ఇంత గొప్ప విజయం పొందేలా చేసినందుకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. దీనికి వెనుక ఉండి నడిపించిన మా అసోసియేషన్, నిర్మాతల మండలి, ఛాంబర్ దితరులకు ప్రత్యేక ధన్యవాదాలు. నేను నా తండ్రి నుండి నేర్చుకున్నది నటన మాత్రమే కాదు. క్రమశిక్షణ, సమయానుకూలంగా, సంస్కారం. అలాగే అక్కినేని నాగేశ్వరరావు గారు దగ్గర నుండి అదే నేర్చుకున్నాను. అలాగే నేను చేసే ప్రతి పనిలో అండగా ఉంటున్న నా భార్య వసుంధరకు ధన్యవాదాలు" అని అన్నారు.

# 'కన్నప్ప' నుంచి 'కాలాముఖ'గా అర్పిత్ రంకా ఫస్ట్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్డేట్ వదులుతున్నారు. సినిమాలోని ప్రతీ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి బజ్ పెంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేయగా.. అవన్నీ మంచి హైప్ క్రియేట్ చేశాయి. తాజాగా మరో పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను టీం విడుదల చేసింది. కన్నప్ప నుంచి కాలాముఖ పాత్రకు సంబంధించి అర్పిత్ రంకా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. గాంధార దేశం.. వాయు లింగం సొంతం చేసుకునే ధ్యేయం.. వేలాది మంది రక్తపాతాన్ని చూసే దాహం.. అడివిని,అడవి వీరుల్ని సైతం అంతం చేసే క్రూరత్వం అంటూ కాలాముఖ పాత్రకు ఇచ్చిన ఎలివేషన్, పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇప్పటికే కన్నప్ప టీజర్‌తో సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయన్న సంగతి తెలిసిందే. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది.



# "35-చిన్న కథ కాదు' యూనివర్సల్ గా కనెక్ట్ అవుతుంది: నిర్మాత సృజన్ యరబోలు

నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది."35-చిన్న కథ కాదు"సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ యరబోలు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**మీరు మూవీస్ లోకి ఎలా వచ్చారు ?**

ఫస్ట్ డిస్ట్రిబ్యూటర్‌ని. ఓవర్సీస్‌లో దాదాపు 70 సినిమాలని డిస్ట్రిబ్యూషన్ చేశాను. 2015లో స్టార్ట్ చేశాను. మొదటి సినిమా కంచె. అక్కడ నుంచి డిస్ట్రిబ్యూషన్ చేసుకుంటూ వచ్చాను. 'మను' సినిమాతో నిర్మాతగా మారాను. ఆ సినిమా సెప్టెంబర్ 6నే విడుదలైయింది. నా టెన్త్ ఫిలిం '35-చిన్న కథ కాదు' కూడా సెప్టెంబర్ 6నే విడుదల కావడం ఆనందంగా వుంది. ఇప్పటివరకూ నేను చేసినవన్నీ కంటెంట్ బేస్డ్ ఫిలిమ్స్. కాన్సెప్ట్‌తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ వుండే కథలు చేస్తూ ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాను. ఓ నాలుగు వందల కథలు విని అందులో ఓ ఐదు కథలు సెలెక్ట్ చేసుకున్నాను. ఆ ఐదు కూడా పూర్తి సంతృప్తిని ఇవ్వలేదు. ఏదైనా చేస్తే జనాలకు గుర్తుండిపోవాలి. క్లాసిక్‌గా నిలిచిపోవాలి. మహానటి, జర్నీ, సీతారామం లాంటి కథ కోసం వెదుకుతున్న సమయంలో నాకు వచ్చిన కథ '35-చిన్న కథ కాదు'.

**'35-చిన్న కథ కాదు'లో కమర్షియల్ ఎలిమెంట్ ఏమిటి ?**

మదర్ సెంటిమెంట్ కి మించిన కమర్షియల్ ఎలిమెంట్ ఏది లేదు. ఇందులో అది అద్భుతంగా కుదిరింది. కథ, స్క్రీన్ ప్లే పెర్ఫెక్ట్ గా వుంటాయి. ఓ పెద్ద హీరో ఈ సినిమా చూసి వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ థియేటర్ కి పంపించే కథ అని కాంప్లిమెంట్ ఇచ్చారు. అది నేను నమ్ముతున్నాను. సినిమా విడుదల తర్వాత టాక్ స్ప్రెడ్ అవుతుంది. వైల్డ్ ఫైర్ లా సినిమా అంతాట వ్యాపిస్తుంది. సినిమాని అందరూ వోన్ చేసుకుంటారు. ఇది థియేటర్ కోసం చేసిన సినిమా. తిరుపతి, అక్కడ ఓ ఇల్లు, స్కూల్ ఇలా ఓ బ్యూటీఫుల్ వరల్డ్ వుంటుంది. సినిమా చూస్తున్నపుడు ఆడియన్స్ కి ఆ వరల్డ్ లో వున్న ఫీలింగ్ కలుగుతుంది. దర్శకుడు నందు ఈ కథని చెప్పినపుడే నేను వెదుకుతున్న కథ దొరికేసిందనే ఫీలింగ్ కలిగింది. కథ విన్నప్పుడు ఎంత ఆనందంతో వున్నాను.. ఈ రోజుకి అదే ఆనందంతో వున్నాను.

**నాగార్జున గారు ట్రైలర్ లాంచ్ చేశారు కదా.. ఆయన రియాక్షన్ ఏమిటి ?**

నాగార్జునగారు ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయనకి టీజర్, ట్రైలర్ చాలా నచ్చాయి. బిగ్ బాస్ వలన సినిమా మరింత రీచ్ వెళ్ళింది. నాగార్జున గారి వీలుని బట్టి ఫిల్మ్ చూపిస్తాం.

# 'బిల్లా రంగ బాషా'

## స్పెక్టక్యులర్ కాన్సెప్ట్ వీడియో



సూపర్ స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్, దర్శకుడు అనూప్ భండారి బ్లాక్ బస్టర్ 'విక్రాంత్ రోణ' తర్వాత మరోసారి చేతులు కలిపారు. హనుమాన్ తో పాన్ ఇండియన్ బ్లాక్ బస్టర్ అందుకున్న నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై హై బడ్జెట్, భారీ కాన్వాస్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా ఫ్యూచర్ లో జరగబోయే కథను పరిచయం చేసే కాన్సెప్ట్ వీడియోతో పాటు 'బిల్లా రంగ బాషా' అఫీషియల్ లోగో ని మేకర్స్ రివిల్ చేశారు. యూనిక్ అప్రోచ్ సినిమాలు చేయడంలో అనూప్ భండారి దిట్ట. ఈ వీడియో ప్రేక్షకులని మెస్మరైజ్ చేసింది. కాన్సెప్ట్ వీడియో క్రీ.శ. 2209లో జరిగిన భవిష్యత్తు గురించి గ్లింప్స్ ని అందిస్తోంది. ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ, ఈఫిల్ టవర్, తాజ్ మహల్ స్మాస్ అయినట్లుగా చూపిస్తూ, ఒక వ్యక్తి అన్నింటినీ జయించినట్లు ప్రజెంట్ చేయడం ఆసక్తికరంగా వుంది. దీనికి మూడు వేర్వేరు ప్రాంతాలు, క్లైమాట్స్ యాడ్ చేశారు. అనూప్ భండారి ఎక్సయిటింగ్ డీటెయిల్స్ తో విజువల్ ప్యాడ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చారు. 'కిచ్చా సుదీప్‌తో అనూప్ భండారి సినిమా చేస్తున్నారని మొదట విన్నప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాం. విక్రాంత్ రోనా తెలుగులో విజయవంతమైంది. ఈ కొలాబరేషన్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. బిల్లా రంగ బాషా కథ విన్నప్పుడు, ఇది మేమే నిర్మించాలి అనే నమ్మకం కలిగింది. సూపర్‌స్టార్ కిచ్చా సుదీప్‌తో సినిమా చేయడం గొప్ప అవకాశం. షూటింగ్ ప్రారంభం కావాలని, ప్రేక్షకులు బిల్లా రంగ బాషా ప్రపంచాన్ని చూడాలని ఎదురుచూస్తున్నాం' అని నిర్మాతలు తెలిపారు. బిల్లా రంగ బాషా అన్ని ప్రధాన భారతీయ భాషలలో నిర్మాణమౌతుంది. అతి త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.



# 'మిస్టర్ సెలెబ్రిటీ' ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్

## - పరుచూరి వెంకటేశ్వరరావు

సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమాను ఎన్. పాండురంగారావు, చిన్నరెడ్డయ్య సంయుక్తంగా ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద నిర్మిస్తున్నారు. ఈ మూవీకి చెందిన రవి కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. సోమవారం నాడు టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. 'రామాయణం కాలంలో చాకలి వాడు అన్న పుకార్ల మాటలకు సీతాదేవి అరణ్య వాసం, అగ్ని ప్రవేశం చేయాల్సి వచ్చింది.. కాలం మారింది కానీ ఈ పుకారు మాటల వల్ల పోయే ప్రాణాలు ఇంకా పోతూనే ఉన్నాయి' అంటూ ప్రారంభమైన ఈ టీజర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలన్నీ కూడా ఇందులో ఉన్నాయని అర్థం అవుతోంది. సుదర్శన్ యాక్టింగ్, యాక్షన్ కూడా ఈ టీజర్‌లో హైలెట్ అవుతోంది. రూమర్లు, పుకార్లను బేస్ చేసుకుని ఈ కథను ప్రజెంట్ ట్రెండ్‌కు తగ్గట్టుగా దర్శకుడు రవి కిషోర్ తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. టీజర్ లాంచ్ అనంతరం ఈ కార్యక్రమంలో.. పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. 'నేను, మా తమ్ముడు కలిసి ఈ సినిమాను చూశాం. మా తమ్ముడు చాలా మంచి విమర్శకుడు. సుదర్శన్ బాగున్నాడని, సినిమా బాగుందని మెచ్చుకున్నారు. హీరోల కొడుకులు హీరోలు అవుతుంటారు.. కానీ మా మనవడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. పగ తీర్చుకోవడానికి ఈ జన్మ ఎత్తాను.. ప్రేమ కోసం ఇంకో జన్మ ఎత్తుతాను అని ఖైదీ కథను సింగిల్ లైన్‌లో చెప్పాం అని అన్నారు.



# ప్రగ్యా సర్‌ప్రైజింగ్ షో

తమిళ చిత్రం 'విరాటు' తో 2014లో సినీ రంగ ప్రవేశం చేసిన ప్రగ్యా జైస్వాల్ తెలుగులో కూడా అదే టైమ్‌లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు లో మొదటి సినిమా మిర్చి లాంటి కుర్రాడు సినిమా నిరాశ పరిచింది. మొదటి సినిమా నిరాశ పరచినా కూడా 'కంచె' సినిమాలో నటించే అవకాశం ప్రగ్యాకు వచ్చింది. క్రిష్ దర్శకత్వంలో కంచె సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్ కి జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించింది. ఆ సినిమా తో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఫేమస్ అయ్యింది. కంచె సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలో ప్రగ్యా అందానికి, నటనకు మంచి మార్కులు పడ్డాయి. కంచె సినిమా తర్వాత టాలీవుడ్ లో ప్రగ్యా వరుసగా ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ ఆమె ఎత్తు టాలీవుడ్ లో ఉన్న చాలా మంది యంగ్ హీరోల కంటే కాస్త ఎక్కువగానే ఉంది. దాంతో ప్రగ్యా తో నటించేందుకు చాలా మంది ఆసక్తి చూపించలేదు. కంచె తర్వాత ఆమె చేసిన సినిమాలు కొన్ని పర్వాలేదు అనిపించుకోగా, ఎక్కువ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. అయినా కూడా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. బాలయ్యకు జోడీగా నటించిన అఖండ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయినా కూడా ఆశించిన స్థాయిలో ఈమెకు ఆఫర్లు రాలేదు. సినిమాల్లో ఆఫర్లతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈమె అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అన్ని భాషల నెటిజన్స్ ప్రగ్యా జైస్వాల్ యొక్క అందమైన ఫోటోలకు ఫిదా అవుతూ ఉంటారు. నెట్టింట ఆమె షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా మరోసారి ప్రగ్యా జైస్వాల్ అందమైన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈసారి లేత గోధుమ రంగు లో ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.ˊకుముందు టీవీ హోస్ట్ కం నటుడు అలీ గోనీతో ప్రేమలో ఉంది. అతడితో సీరియస్ గా డేట్ చేసింది. కానీ ఈ బంధంలో కూడా పగుళు ఏర్పడ్డాయి. దానికి కారణం అలీ గోని జీవితంలో జాస్మిన్ భాసిన్ ఉండటం ప్రధాన కారణం అని కూడా ప్రచారం సాగుతోంది. వారు %-%నాచ్ బలియే%-% 9వ సీజన్‌లో కూడా కలిసి కనిపించారు. కానీ ప్రదర్శన ముగిసిన వెంటనే విడిపోయారు. అయితే వారు సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోలో నాచ్ బలియేలో భాగమైనప్పుడు జాస్మిన్ భాసిన్ తో అలీ గోని రిలేషన్ చర్చనీయాంశమైంది. ఒక వీడియోలో జాస్మిన్ భాసిన్ తాను అలీ గోనీని ప్రేమిస్తున్నానని ఒప్పుకుంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**